www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం
22- 7 - 2024
సంపుటి : 20 సంచిక : 312
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఇస్రో 'చంద్రయాన్-3'కి ఇంటర్నేషనల్ స్పేస్ అవార్డు

ప్రకటించిన అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ ఫెడరేషన్




**న్యూఢిల్లీ:** భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ విజయవంతంగా నిర్వహించిన చంద్రయాన్-3 ప్రాజెక్టుకు అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ ఫెడరేషన్ చంద్రయాన్-3కి ఇంటర్నేషనల్ స్పేస్ అవార్డును ప్రకటించింది. 2

# పచ్చని పొలాల్లో కంకర రాళ్లు






## ప్రశ్నిస్తే బెదిరింపులు

- పత్తి చేను ధ్వంసం చేసిన గూండాలు
- అన్నదాతలపై అక్రమ కేసులు
- భూములు వదిలి పొమ్మంటూ బెదిరింపులు
- క్వారీ కిరణ్ దౌర్జన్య కాండ
- చావే శరణ్యమంటున్న రైతన్నలు
- మోతే రాఘవాపురంలో అక్రమ మైనింగ్

**మామూలుగానే బడా కాంట్రాక్టర్లకు అధికారులు సలాం చేస్తూనే ఉంటారు. ఇక క్వారీ కాంట్రాక్టర్లకైతే కింది స్థాయి నుంచి పై స్థాయి దాకా అధికారులంతా జీ హుజూర్ అంటూ ఉంటారని అందరూ భావిస్తుంటారు. ఎందుకంటే ఎన్ని ఎకరాలు ఉందో సామాన్య ప్రజలకు తెలియని గుట్టలను క్వారీల కింద భూ బకాసురులకు కట్టబెట్టే అధికారులు.., వారి చెప్పుచేతల్లో ఉండి వారి అక్రమాలకు మడుగులొత్తుతూ కోట్లకు పడగలెత్తుతున్నారు. ఆ క్రమంలో సన్నా చిన్న కారు రైతులు తల్లడిల్లినా పట్టించుకోరని తెలుస్తున్నది. వారు పొలాలను వదిలేసి పారిపోయినా కూడా ఇదేమని సదరు కాంట్రాక్టర్ ను అధికారులు అడగకపోవచ్చు. ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోకపోవచ్చు. ఎందుకంటే మామూళ్ల మత్తు అలాంటిది. కరిగిపోయే గుట్టల సాక్షిగా సూర్యాపేట జిల్లా మోతే రాఘవపూర్ గ్రామంలో ఓ క్వారీ ఇలాగే నడుస్తున్నది. ఇదేమని ప్రశ్నిస్తే క్వారీలో పనిచేసే కూలీలతో అట్రాసిటీ కేసులు పెట్టించి మరీ రైతులను కాల్చుకు తింటున్న ఓ ప్రభుద్ధుడి భాగోతం ఇది.**



**(నినాదం ప్రత్యేక ప్రతినిధి సూర్యాపేట నుండి):** సూర్యాపేట జిల్లా మోతే మండలం రాఘవాపురం తక్ష కంకర మిల్లు వ్యవహారం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సంచలనగా మారింది. 2019-2020 మధ్య ప్రభుత్వ గుట్టను రాఘవాపురం రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 159, 161లలో లీజుకు పొందిన వంగాల కిరణ్ గౌడ్ అరాచకాలకు, దౌర్జన్యాలకు అంతు పంతులు లేకుండా కొనసాగుతున్నదని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. నిత్యం శక్తివంతమైన బాంబులు పేలుస్తూ నేషనల్ హైవేకు కూత వేటు దూరంలో ఈ తతంగం దర్జాగా నిర్వహిస్తున్నా గాని సంబంధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కంకర మిల్లు పరిసర ప్రాంతాలలో భయం గుప్పెట్లో గడుపుతూ వ్యవసాయ పనులు చేసుకుంటున్నట్లు రైతులు అంటున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి  గంటల వరకు బ్లాస్టింగ్లు జరుగుతుందని దర్జాగా బోర్డు ఏర్పాటు చేయ టం చర్చనీయాంశంగా మారింది. ఈ కంకర మిల్లు పరిసర ప్రాంతాల్లో రైతులు సాయం త్రం నాలుగు గంటలు సమయం గడుస్తుంటే భయం గుప్పెట్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వ్యవసాయ పనులు వదిలేసి మరి ఇంటి బాట పట్టాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టా భూముల్లో వ్యవసాయం ➤ 2వ పేజిలో..

## ఘనంగా మహంకాళి బోనాల పండుగ

అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

**బోనాల జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తదితరులు**



**హైదరాబాద్,(నినాదం):** సికింద్రాబాద్‌లో ఉజ్జయిని మహంకాళి బోనాల పండగ ఘనంగా జరుగుతోంది. భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించారు. మహంకాళికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పండితులు ముఖ్యమంత్రికి వేదమంత్రోచ్ఛరణల నడుమ ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మహాకాళి అమ్మవారిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. 2

## మళ్లీ 'నిఫా' కలకలం

కొవిడ్ కంటే ప్రమాదకరమైనదిగా పేర్కొనే నిఫా వైరస్  కేరళలో మరోసారి కలకలం రేపుతోంది. మలప్పురం జిల్లాలో 14 ఏళ్ల బాలుడు ఈ వైరస్ సోకి ప్రాణాలు కోల్పోయినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ ప్రకటించారు. ➤ 2వ పేజిలో..




## ఆకాశానికి చిల్లు... ఆగని జల్లు

- మూడో రోజు కొనసాగిన వాన
- పొంగిపొర్లుతున్న నదులు, వాగులు
- పలుచోట్ల కూలిన ఇళ్లు



సూరయ్యపల్లి సమీపంలో రోడ్ డ్యాం పై నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

**పెద్దపల్లి ప్రతినిధి, జులై 21 (నినాదం):** పెద్దపల్లి జిల్లాలో మూడో రోజు విస్తారంగా వర్షాలు కురిశాయి. ఎడతెరిపి లేని వర్షాలకు జిల్లాలో గోదావరి, మానేరు నదులతో పాటు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పార్వతి బ్యారేజీకి ఎగువ నుంచి వస్తున్న 5429 క్యూసెక్కుల నీటిని యధాతధంగా దిగువకు వదులుతున్నారు. కమాన్పూర్ మండలం 2

## తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు

### ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

**హైదరాబాద్, (నినాదం) :** తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం వాయువ దిశగా కదులుతూ 2వ పేజిలో..



## మా ప్రాణాలకు దిక్కెవరు?

**బయటికి పోవాలంటే భయమైతుంది - కుక్కల బారి నుండి తమను కాపాడలంటూ పీఎస్‌లో చిన్నారుల ఫిర్యాదు**




మిగతా 2వ పేజిలో..

**హైదరాబాద్,(నినాదం):** వీధి కుక్కల బారి నుండి తమను కాపాడలంటూ.. కొంపల్లి మున్సిపల్ కమిషనర్, చైర్మన్ పై ఫిర్యాదు చేసేందుకు కొంత మంది చిన్నారులు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. వారంతా.. కుత్బుల్లాపూర్‌లోని పలు కాలనీలకు సంబంధించిన చిన్నారులు కాగా.. రేవంత్ అంకుల్ 'మా ప్రాణాలకు భరోసా ఏది' అంటూ ప్రకార్డులతో నిరసన తెలిపారు. జంట నగరాలలో వీధి కుక్కల సమస్య తీవ్రమైంది. చిన్నారులపై వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా గాయపరచి మరణానికి కారణమవుతున్నాయి.. చిన్నారులను బయటికి పంపాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారు. కొంపల్లి మున్సిపాలిటీ  కాలనీలో గత రెండు రోజులలో ముగ్గురు పిల్లల్ని, ఒక పెద్దాయనని వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఈ ఘటనపై ఫిర్యాదు చేసినా.. మున్సిపల్ అధికారులలో చలనం లేదు. గత రెండు సంవత్సరాలుగా ఈ విషయమై పోరాడుతూనే ఉన్నా.. ఎన్సీఎల్ కాలనీలో మార్పులు జరిగాయి తప్ప ప్రయోజనం లేదు. పిల్లల్ని వీధి కుక్కలు పీక్కొని తినే పరిస్థితి వస్తుంది అని కాలనీ వాసులు ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. బయట జరిగిన సంఘటన మన దగ్గర జరగదని అనుకోకూడదు. ➤ 2వ పేజిలో..

## కాళేశ్వరంపై ఉత్తమ్‌ది పాతపాటే

మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్



2

**హైదరాబాద్, (నినాదం) :** కాళేశ్వరంపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పాతపాటే పాడారని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సమావేశం అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఉత్తమ్ అవాకులు చెవాకులు పేలి.. తన అవగాహన రాహిత్యాన్ని మరోసారి బయటపెట్టుకున్నారని విమర్శించారు.

## ఆర్టికల్ 370రద్దు బీజేపీ ఘనతే

- ఉగ్రవాదం అణచివేసిన ఘనత మోడీదే

- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్:** 2024పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యతిరేక శక్తులన్ని బీజేపీకి వ్యతిరేకంగా తప్పుడు ప్రచారాలు, కుట్రలు చేశాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని, రిజర్వేషన్లు తొలగిస్తారని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జిల్లా కార్యకర్తల విసృతస్థాయి సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రధాని మోడీ 2వ పేజిలో..



## దోర్నాల దుర్వాసనపై ఆందోళన

- దాన కంపెనీ పేరుతో దారుణం
- కుళ్ళిన కళేబరాల నుండి కల్తీ ఆయిల్ తయారు
- ప్రశ్నించిన గ్రామ యువకులపై అక్రమ కేసులు, బెదిరింపులు
- జిల్లా అధికారులకు ప్రజల మెర





**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి జులై 21 (నినాదం):** వికారాబాద్ జిల్లా దొర్నాల దానా కంపెనీ దుర్వాసనపై ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. తమ పంటపొలాలు సైతం పాడవుతున్నాయంటూ ఆదివారం స్థానిక రైతులతోపాటు పెద్దసంఖ్యలో యువకులు ఆందోళనకు దిగారు. జిల్లాలోని ధారూర్ మండల పరిధిలోని దోర్నాల్ గ్రామ శివారులో  దాదాపు పది సంవత్సరాల క్రితం "మరియా ఫీడ్" దాన కంపెనీ పేరుతో ఓ కంపెనీ వెలసింది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సదరు కంపెనీతో తమ ప్రాంతానికి ఉపయోగకరంగా ఉంటుందేమో 2వ పేజిలో..

## మూసీ అంచనా వ్యయం కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యం

- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకన్నా
- మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మక్కువ..?
- సీఎం రేవంత్‌ను ప్రశ్నించిన కేటీఆర్




2

*ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో.. మురిసే రైతులెందరు.. నిల్వ ఉంచే టీఎంసీలెన్ని.. సాగులోకి వచ్చే ఎకరాలెన్ని.. పెరిగే పంటల దిగుబడి ఎంత.. తీర్చే పారిశ్రామిక అవసరాలెంత.. కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లెన్ని.. అంటూ నిలదీశారు.*

**హైదరాబాద్,(నినాదం):** పుట్టిన గడ్డపై మమకారం లేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు కన్నా.. మూసీ ప్రాజెక్టుపైనే ఎందు కింత మక్కువ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రశ్నించారు. మూసీని అందంగా ముస్తాబు చేసేందుకు.. మొన్న రూ. 50వేలకోట్లు ఖర్చు అవు తుందన్నారని.. నిన్న.. రూ. 70 వేలకోట్లు వెచ్చిస్తామన్నారని.. నేడు.. రూ. 1. 50లక్షలకోట్లు వెచ్చిస్తామం టున్నారన్నారు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు

నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం | తెలంగాణ
22. 7. 2024
www.ninadam.co.in

# ఆకాశానికి చిల్లు... ఆగని జల్లు


సూరయ్యపల్లి సమీపంలో రోడ్ డ్యాం పై నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

గుండారం రిజర్వాయర్ నిండుకుండలా మారింది. జిల్లాలో కొన్ని మినహా చెరువులన్నీ నిండి మత్తళ్లు దూకుతున్నాయి. ఆకాశానికి చిల్లు పడినట్లుగా జల్లు కురుస్తూనే ఉంది. ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి వర్షం మరింత పెరిగింది. ప్రధాన రహదారులు, గ్రామాల మధ్య ఉన్న లో-లెవెల్ కల్వర్టులు, రోడ్ డ్యామ్ లపై వరద ప్రవాహంతో పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వరదలకు జిల్లాలోని పలుచోట్ల పత్తి, వరి పంటలు నీట మునిగాయి. మరోవైపు ఎడతెరిపిలేని వర్షాలకు మంథని మండలం బోయిన్ పేటలో ఓ ఇల్లు కూలిపోయింది.. కాల్వ శ్రీరాంపూర్ మండలం లో మూడు, ధర్మారం, రామగిరి, పెద్దపల్లి మండలాల్లో కలిపి 6 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పొంగుతున్న వాగులు , నిండి ఉన్న చెరువు వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలిపోయే ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 18005995459, 80084 69511 లను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# మా ప్రాణాలకు దిక్కెవరు?

పిల్లలు ఎవరైనా పిల్లలే.. మన కళ్ళ ముందు మరొక సంఘటన జరగకముందే మేల్కొందాం అని భావించి బాధ్యత గల తల్లిదండ్రులుగా ఈ కార్యక్రమం తమ ఒక్కరి కోసం కాదు అందరికోసం.. వీధి కుక్కల నుండి కాపాడండి అంటూ తల్లిదండ్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అంకుల్, కమిషనర్ అంకుల్, స్థానిక ఎమ్మెల్యే వివేక్ అంకుల్ అంటూ చిన్నారులు ప్లేకార్డులు చేతబూని స్టేషన్ కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన పోలీసులు.. సంబంధిత అధికారులను సంప్రదించి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మరోవైపు.. రాష్ట్రంలో కూడా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గత బుధవారం హుజురాబాద్‌లో దాదాపు 29 మందిపై దాడిచేసి కరిచాయి. వారందరికీ తీవ్ర గాయాలయ్యాయి. హుజురాబాద్ అనే కాదు హైదరబాద్ సహా అనేక ప్రదేశాలలో కుక్కలు విరుచుకుపడుతున్నాయి. ఇటీవల ఘట్కేసర్ ప్రాంతంలో కూడా ఓ కుక్క 14 ఏళ్ల బాలుడిని వెంటాడింది. సంగారెడ్డిలో కూడా ఆరేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఇదిలా ఉంటే.. వీధి కుక్కల దాడులపై హైకోర్టు సీరియస్ అయ్యింది. కుక్కల దాడిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు.. పరిష్కార మార్గాలను హైకోర్టు అన్వేషించాలని సూచింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది.

## మూసీ అంచనా వ్యయం

# కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యం

రూ.80వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా గగ్గోలుపెట్టింది కాంగ్రెస్ మరి.. సుందరీకరణకే రూ.1.50లక్షల కోట్లు ఖర్చు చేస్తుందా? అంటూ విమర్శించారు. ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో.. మురిసే రైతులెందరు.. నిల్వ ఉంచే టీఎంసీలెన్ని.. సాగులోకి వచ్చే ఎకరాలెన్ని.. పెరిగే పంటల దిగుబడి ఎంత.. తీర్చే పారిశ్రామిక అవసరాలెంత.. కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లెన్ని.. అంటూ నిలదీశారు. చివరిదశలో ఉన్న ప్రాజెక్టును పక్కనపెట్టి.. కోల్డ్ స్టోరేజీలోకి నెట్టి మూసీ చుట్టే ఎందుకింత మంత్రాంగం అంటూ ధ్వజమెత్తారు. లండన్‌లోని థేమ్స్ లాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏంటి ? గేమ్ ప్లాన్ ఏంటీ? ముఖ్యమంత్రి గారూ అంటూ ప్రశ్నించారు. మూడింతలు పెంచిన మూసీ అంచనా వ్యయం కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యమని.. మూసీ ప్రాజెక్టును చేపట్టాల్సిందేనని.. సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాల్సిందేనన్న కేటీఆర్.. మాటల దశలోనే ఉన్న ప్రాజెక్టులో మూటలు పంచుకునే పని షురూ చేస్తే సహించమని స్పష్టం చేశారు. తట్టెడు మన్ను తీయకముందే.. కోట్లు తన్నుకుపోయే కుట్రకు తెరతీస్తే భరించమని.. 'మూసీ రివర్ ఫ్రంట్' పేరుతో బ్యాక్ డోర్‌లో జరుగుతున్న బాగోతాన్ని తెలంగాణ సమాజం అనుక్షణం గమనిస్తోందని.. కుంభకోణాల కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాతపెడుతుందంటూ 'ఎక్స్'లో ట్వీట్ చేశారు.

## తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు

ఉదయం 8.30 ఒడిశాను ఆనుకొని ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగుతుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న 12గంటల్లో ఛత్తీస్‌గఢ్ మీదుగా వాయువ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని పేర్కొంది. రుణపవన ద్రోణి సగటు సముద్రమట్టం వద్ద జైసల్మేర్, కొటా, గుణ, మాండ్లా, ఇంటీరియర్ ఒడిశా, ఛత్తీస్‌గఢ్.. తూర్పు-ఆగ్నేయ బంగాళాకాతం మీదుగా అల్పపీడనం మధ్యగా వెళ్తుందని తెలిపింది. ఈ క్రమంలో రాగల మూడురోజు రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పలుచోట్ల ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లా భారీ వర్షాపాతం నమోదైంది. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, హన్మకొండ, ములుగు, ఆదిలాబాద్‌లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది. మరికొద్ది జిల్లాల్లో మోస్తరు వాన కురిసింది. అత్యధికంగా నిజామాబాద్ జిల్లా వెంపల్లెలో 18.5 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. అలాగే, ముప్కల్‌లో 12.5, అలూర్‌లో 15, నవీపేటలో 11.8, రేంజల్‌లో 11.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. నిర్మల్ జిల్లా మామడలో 13.8, ఖానాపూర్‌లో 11.9, ములుగ జిల్లా మల్లంపల్లిలో 12.7 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# కాళేశ్వరంపై ఉత్తమ్‌ది పాతపాటే

అంటూనే మేడిగడ్డ వద్ద మట్టి పరీక్షలు సాధ్యపడలేదనడం ఉత్తమ్ తెలివితక్కువ తనానికినిదర్శనమంటూ ధ్వజమెత్తారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (%చీణూూ%) గతేడాది అక్టోబర్ చివరలో హడావుడిగా నివేదిక ఇచ్చిందని.. వండివార్చిన రాజకీయ నివేదికపై ఆనాడే విమర్శలు వెల్లువెత్తాయని గుర్తు చేశారు. ఎలాంటి పరిశీలనలు జరుపకుండా, ఎలాంటి భూభౌతిక పరీక్షలు చేయకుండా, తెలంగాణ ఇంజినీర్లతో ఏం చర్చించకుండానే ఇలా నిర్ధారణకు రావడం ఓ సంస్థ చేయాల్సిన పనికాదన్నారు. కేంద్రంలోని పాలకపక్షానికి లబ్ధి చేకూర్చేలా నివేదిక ఇచ్చిందంటూ విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజ్ రక్షణకు ఎన్‌డీఏఎస్ సలహా కోరామని, సలహాలు కోరినా ఎన్‌డీఎస్ఏ స్పందించలేదని స్పష్టం చేశారు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నా నదిగర్భంలో జరిగే మార్పుల కారణంగా ఈ ఘటన జరిగి ఉంటుందని ఎన్‌డీఎస్ఏ నివేదికలో పేర్కొనడం గర్హనీయమన్నారు. గత ప్రభుత్వంపై, తెలంగాణ ఇంజినీర్లపై బురద జల్లే ప్రయత్నమే తప్ప.. బ్యారేజీ పునరుద్ధరణకు నిర్మాణాత్మక సూచనలు చేయడంలో ఎన్‌డీఎస్ఏ దారుణంగా విఫలమైందన్నారు. వరదలు రాకముందే రక్షణ చర్యలు తీసుకోవాల్సిందని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక కోసం ప్రభుత్వ సహాయాన్ని వృథా చేసిందని విమర్శించారు. తుమ్మిడిహట్టి వద్ద కొత్తగా ప్రాజెక్టు కడుతామని ఉత్తమ్ చెబుతున్నారన్నారు. సంతోషమే.. అయినా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఏ ఎత్తున ప్రాజెక్టు కడతారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తుమ్మిడిహట్టిపై మహారాష్ట్ర సీఎం లేఖ రాశారని.. 2013లో కాంగ్రెస్ సీఎం చవాన్ రాసిన లేఖను ఉత్తమ్ చదవాని సూచించారు. తుమ్ముడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం గతంలోనే 148 మీటర్ల ఎత్తు దగ్గర బ్యారేజి నిర్మించేందుకు అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించామని.. మహారాష్ట్ర సర్కారు చారిత్రాత్మక ఒప్పందంపై సంతకం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పందం ప్రకారం 148 మీటర్ల వరకు కడుతుందా? 152 మీటర్ల వరకు కడతారా? అన్నది ఉత్తమ్ స్పష్టం చేయాలన్నారు. 152 మీటర్ల వద్ద బ్యారేజీ కట్టాలంటే మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాల్సిందేనని.. ఆ తర్వాతే బ్యారేజీ పనులను ప్రారంభించాలని కోరుతున్నానన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు హడావుడిగా ప్రారంభించామనడం వాళ్ల వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడమే తప్ప మరోటి కాదన్నారు. ప్రాజెక్టుపై ఉత్తమ్ అవగాహన లేకుండా మాట్లాడారని.. రూ.లక్షకోట్ల ప్రజాధనం వెచ్చి నిర్మించారంటూ ఉత్తమ్ పాతపాటే పడారన్నారు. ఐదేళ్లలో కాళేశ్వరంలో పంప్ అయిన నీళ్లు 65 టీఎంసీలు మాత్రమేనని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు.

# పచ్చని పొలాల్లో కంకర రాళ్లు

చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న సన్నాచిన్న కారు రైతులు ఈ దౌర్జన్యకాండ వ్యవహారంపై గత రెండు సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్ , మైనింగ్ శాఖ అధికారులకు, స్థానిక పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ పట్టించుకోవటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా కంకర మిల్లు యాజమాన్యం చేసే దౌర్జన్యాలను ప్రశ్నించిన రైతులపై క్వారీలో పనిచేసే సిబ్బంది ద్వారా ఎస్సీ అట్రాసిటీ కేసులు సైతం పెట్టించి, తరువాత రాజీలు చేసిన ఉదంతాలు కోకోల్లుగా ఉన్నట్లు రైతులు అంటున్నారు. రాఘవా పురం గ్రామానికి చెందిన పజ్జూరి శాసయ్య అనే రైతు ఇటీవల పత్తిని సాగు చేయగా కంకర మిల్లు యాజమాన్యం తమ భూమి అంటూ పత్తి చేను ధ్వంసం చేసినట్లు బాధిత రైతు ఆరోపిస్తూ స్థానిక మోతే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. అదేవిధంగా కొనుగోలు చేసిన భూమి అంటూ మరో భూమిలో సైతం కంకరను రాశులుగా పోసి వ్యవసాయం చేసుకోకుండా అడ్డుపడుతున్నట్లు కొందరు రైతులు అంటున్నారు. ఓ రైతు లీజు కిచ్చిన బోరును సైతం పూడ్చివేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కంకర మిల్లు పక్కన ఉన్న భూములు పై కన్నువేసిన సదరు యజమాని రైతులపై దౌర్జన్యాలకు పాల్పడుతూ దారికి రాని వారిపై తమ సిబ్బంది ద్వారా కేసులు పెట్టిస్తూ వేధిస్తున్నట్లు రైతులు కన్నీటి పర్యంతం అయ్యారు. మోతే మండలం రాఘవాపురం కు చెందిన ఓ రైతు సదరు కంకర మిల్లు యజమానికి భూమి అమ్మగా ఆ భూమిని వదిలి వేరే వారి భూమిని ట్రాక్టర్ తో దున్నటంతో బాధిత రైతు స్టేషన్లో ఎమ్మార్వో కలెక్టర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

**లోకాయుక్త ఫిర్యాదు సైతం పక్కదారి....** ఇటీవల సూర్యపేట జిల్లాకు చెందిన ఓ వ్యక్తి ఈ కంకర్ మిల్లు పై లోకాయుక్త కు ఫిర్యాదు చేయగా గత శుక్రవారం విచారణకు వచ్చిన లోకాయుక్త కమిషన్ సభ్యులు అధికారులు సమాచారాన్ని గుట్టుగా ఉంచి అనుకూలంగా ఉన్న కొందరిని తీసుకువెళ్లి స్టేట్మెంట్లు ఇప్పించి అంతా బాగానే ఉంది.... నిబంధన ప్రకారం కంకర మిల్లు నడుస్తోంది... అనిపించారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. గత రెండు సంవత్సరాల నుండి పంటలపై దుమ్ము, దూళి, రాళ్లు పడటంతో పత్తి మొదలగు పంట దిగుబడులు తగ్గిపోతున్న నేపథ్యంలో అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ పలుమార్లు ఫిర్యాదులుచేసినా గాని జిల్లా మండల స్థాయి అధికారులు స్పందించకపోగా పట్టించుకోలేదనే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ లీజును పొందిన సదరు సంస్థ నిర్వాహకుడు ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు మేర ఆర్జించి విలువైన భూములపై కన్ను వేసి దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు, కనీసం పొలాలకు వెళ్లే దారి కూడా లేకుండా ఆటంకాలు కల్పిస్తున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక కోదాడ ఎమ్మెల్యే కు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతులు అంటున్నారు. తమకు ఉన్న కొద్దిపాటి భూములను సాగు చేసుకుంటూ జీవనం వెల్లదీస్తున్న తమకు కంకర మిల్లు యాజమాన్యం చేసే చర్యల వలన తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని జిల్లా మండల అధికారులకు పలుమార్లు తెలియజేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారని బాధితులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి కంకర మిల్లు లీజు పొందిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని రాఘవపురం గ్రామస్తులు పజ్జూరి శాసయ్య,



పజ్జూరి నర్సయ్య, మేకల బిక్షం, మేకల లింగయ్య, పజ్జూరి రమేష్, పజ్జూరి లక్ష్మి, బత్తిన మహేష్, అనుముల నరేష్ తదితరులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు కలెక్టర్ స్పందించి కంకర మిల్లు ముసుగులో దౌర్జన్యాలకు అక్రమాలకు పాల్పడుతున్న తక్ష కంకర మిల్లు యాజమాన్యంపై బహిరంగంగా విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని స్థానికులు సైతం అభిప్రాయపడుతున్నారు.

**లోకాయుక్త విచారణ, అధికారుల వివరణలు**

**రేపటి సంచికలో...!**

# ఘనంగా మహంకాళి బోనాల పండుగ

ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు జరుపుకునే పవిత్రమైన రోజున అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో వందల ఏళ్లుగా బోనాల ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఎవరు ఏ రంగంలో ఉన్నా.. ఎంత స్థాయిలో ఉన్నా దేవతలను పూజించే విధానాలు ఒకేలా ఉంటాయన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందామని మంత్రి తెలిపారు. భక్తుల సౌకర్యాల్లో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని అధికారులను సీతక్క ఆదేశించారు. తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్.. కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. పట్టువస్త్రాలతోపాటు అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. బోనాల జాతర సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తుండటంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొన్నది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనంలో సీఎస్ ... తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమె బోనం ఎత్తుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.

**భారీ బందోబస్తు..**

సికింద్రాబాద్ ఉజ్జయిని ఉజ్జయిని మహంకాళి బోనాలకు భారీ భద్రత ఏర్పాటుచేశామని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎప్పటిలాగానే బోనాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బోనాలకు అన్ని శాఖలను సమన్వయం చేసుకొని ఏర్పాట్లు చేశామన్నారు. పోలీస్ శాఖ నుండి 1500 మంది బందోబస్తులో విధుల్లో ఉన్నట్లు తెలిపారు. మహిళల భద్రత దృష్ట్యా షి టీమ్స్‌ను ఏర్పాటుచేశామన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో బోనాలు కొనసాగుతున్నాయన్నారు. మహంకాళి పోలీస్ స్టేషన్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నామని సీపీ తెలిపారు.

# మళ్లీ 'నిఫా' కలకలం

బాలుడికి నిఫా సోకినట్లు పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ధ్రువీకరించడంతో అధికారులు అప్రమత్తమ య్యారు. బాలుడితో కాంటాక్ట్ అయిన 214 మందిని అబ్జర్వేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. వీరిలో 60 మందిని హైరిస్క్ కేటగిరీగా గుర్తించి.. వారిని ఐసోలేట్ చేశారు. వారి నుంచి శాంపిల్స్ సేకరించి పరీక్షిస్తున్నారు. మరోవైపు, మలప్పురంలో 24 గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ వైరస్ ప్రబలిన ప్రదేశానికి మూడు కి.మీల మేర ఆంక్షలు విధించే అంశంపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు సమావేశమై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

**వ్యాప్తి ఇలా..**నిఫా వైరస్ జంతువుల నుంచి నేరుగా మనుషులకు సోకుతుందని తేలింది. దీన్ని జునోటిక్‌గా పేర్కొంటారు. తొలిసారి నిఫా వైరస్‌ను 1999లో గుర్తించారు. నిఫా ఆతిథ్య జీవుల జాబితాలో పందులు, ఫ్రూట్ బ్యాట్ అనే గబ్బిలాలు, కుక్కలు, మేకలు, గొర్రెలు, పిల్లులు, గుర్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఫ్రూట్ బ్యాట్స్‌లో ఇవి సహజంగానే ఉంటాయి. వాటిపై ఎటువంటి ప్రభావం చూపించలేవు. ఈ గబ్బిలాలు పండ్లపై వాలితే వాటిని తీసుకోవడం ద్వారా వైరస్ మనుషులలోకి ప్రవేశిస్తుంది. రోగి నుంచి వెలువడే స్రావాల ద్వారా కూడా ఇతరులకు వైరస్ వ్యాపిస్తుంది.

లక్షణాలివే.. నిఫా వైరస్‌లో రోగి ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం ఏర్పడుతుంది. కొందరిలో లక్షణాలు కనిపించకుండా అసిమ్టమాటిక్‌గా ఉంటుంది. మరికొందరిలో మాత్రం తీవ్ర శ్వాస ఇబ్బందులు, మెదడుకు సంబంధించిన సమస్యలు తలెత్తుతాయి. తొలుత జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, వాంతులు, గొంతు బొంగురుపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. ఆ తర్వాత రోగి పరధ్యానంగా ఉండటం, మత్తుగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మెదడు దెబ్బతినడం, వణికిపోవడం, నిమోనియా, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. ఇలా రోగి 24 గంటల నుంచి 48 గంటల్లో కోమాలోకి చేరుకుంటాడు. వైద్యం ఉందా? నిఫా వైరస్‌కు కచ్చితమైన వైద్యమంటూ ఏమీ లేదు. ఇప్పటివరకు అనుమతి పొందిన ఏ ఔషధమూ అందుబాటులోకి రాలేదు. రోగిని ఐసోలేషన్‌లో ఉంచి.. తగినంత నీరు అందిస్తారు. దీంతోపాటు రోగి లక్షణాలకు మాత్రమే చికిత్స చేస్తున్నారు. మోనోక్లోనల్ యాంటీ బాడీస్ చికిత్స విధానం వినియోగించడంపై పరిశీలిస్తున్నారు. నిఫా వైరస్ నియంత్రణకు పలు యాంటీవైరల్ డ్రగ్స్‌ను సీఈపీఐ ప్రయోగాత్మకంగా పరీక్షించింది. కానీ, అవి జంతువుల్లో మాత్రమే మంచి ఫలితాలను చూపించాయి.

వ్యాధి నిర్ధారణ ఎలా.. నిఫా వైరస్‌ను గుర్తించడానికి ఆర్టీ-పీసీఆర్ పరీక్షను నిర్వహిస్తారు. దీంతోపాటు పాలిమరైజ్ చైన్ రీయాక్షన్ పరీక్షలో కూడా కచ్చితమైన సమాచారం తెలుస్తుంది. ఈ పరీక్షలో అత్యంత సున్నితమైన మార్పులను గుర్తించే అవకాశం ఉంది. పీసీఆర్ పరీక్షకు ప్రాధాన్యమిస్తారు.

కట్టడి మార్గాలివే..

నిఫా విషయంలో కూడా కరోనా మాదిరిగానే కాంటాక్ట్ ట్రేసింగ్, క్వారంటైన్, ఐసోలేషన్ వంటి చర్యలు తీసుకొంటారు. 2018లో కేరళ ప్రభుత్వం సమర్థంగా నిపా వైరస్‌ను అరికట్టిన తీరును ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా అభినందించింది. ఆరోగ్య వ్యవస్థ సమన్వయంతో పనిచేసి.. వేగంగా స్పందించడం వంటి చర్యలతో వైరస్ వ్యాప్తిని అడ్డుకోగలిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం.. ఫ్రూట్ బ్యాట్స్, పందులకు దూరంగా ఉండటం మంచిది. ముఖ్యంగా నిఫా వ్యాప్తి చెందుతోన్న ప్రాంతాల్లో ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. బాగా ఉడికించిన ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిది. ఎప్పటికప్పుడు చేతులు శుభ్రం చేసుకోవడం, వైరస్ వ్యాప్తిని కట్టడి చేసేలా మాస్క్‌లు ధరించడం, శానిటైజర్ వాడకం వంటి వ్యక్తిగతమైన భద్రతాపరమైన చర్యలూ అవసరం.

## ఇస్రో 'చంద్రయాన్-3'కి ఇంటర్నేషనల్ స్పేస్ అవార్డు

ఈ సందర్భంగా ఈ ప్రాజెక్టు చారిత్రాత్మక విజయమని పేర్కొంది. అక్టోబర్ 14న ఇటలీలోని మిలాన్‌లో జరుగనున్న 75వ అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ కాన్ఫరెన్స్ సందర్భంగా అవార్డును అందజేయనున్నది. ఇస్రో చంద్రయాన్-3 ల్యాడర్ ఆగస్టు 23, 2023న రోజున చంద్రుడిపై విజయవంతంగా ల్యాండ్ చేసిన విషయం తెలిసిందే. దాంతో అమెరికా, రష్యా, చైనాలతో భారత్ చంద్రుడిపై అడుగుపెట్టాయని అంతర్జాతీయ ఆస్ట్రోనాటికల్ సమాఖ్య పేర్కొంది.ఇస్రో మిషన్ చంద్రయాన్-3 శాస్త్రీయ ప్రయోగాలు, తక్కువ ఖర్చుతో కూడిన ఇంజినీరింగ్‌కు ప్రత్యేక ఉదాహరణ అని.. ఇది అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు ఉన్న భారీ సామర్థ్యానికి చిహ్నమని పేర్కొంది. చంద్రుడి నిర్మాణం, భూగర్భ శాస్త్రంలో కనిపించని అంశాలను చంద్రయాన్-3 వెలుగులోకి తీసుకువచ్చిందని పేర్కొంది. ఈ మిషన్ కొత్త ప్రయోగాలకు గ్లోబల్ అచీవ్‌మెంట్ అని, చంద్రయాన్-3 ఎన్నో విజయాలు సాధించిందంటూ ప్రశంసించింది. గతేడాది ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్‌ను భారత్ విజయవంతంగా ఇస్రో ల్యాండింగ్ చేసింది. అమెరికా, చైనా, రష్యా తర్వాత చంద్రుడిపై కాలుపెట్టిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. ఇప్పటి వరకూ ఏ దేశం వెళ్లని చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన మొదటి దేశంగా చరిత్ర సృష్టించింది. రెండు వారాల పాటు పరిశోధనలు సాగించేలా వీలుగా విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్‌లను ఇస్రో రూపొందించింది. విక్రమ్ ల్యాండ్ అయిన తర్వాత లోపలి నుంచి బయటకు వచ్చిన ప్రజ్ఞాన్ రోవర్.. 100 మీటర్లు దూరం ప్రయాణించి అక్కడ సమాచారాన్ని సేకరించింది. ఆ తర్వాత ల్యాండర్, రోవర్‌లు స్లీప్ మోడ్‌లోకి వెళ్లాయి. రెండు వారాల తర్వాత మేల్కొలిపే ప్రయత్నం చేసినా ఇస్రో శాస్త్రవేత్తల ప్రయత్నాలు ఫలించలేదు. దాంతో అవి శాశ్వత నిద్రలోకి వెళ్లినట్టు శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. చంద్రయాన్-3 విజయవంతంతో జోరుమీదున్న భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో.. చంద్రయాన్-4 ప్రయోగం చేపట్టబోతున్నది. ఈ మిషన్‌లో చంద్రుడిపై నమూనాలను సేకరించి మళ్లీ తిరిగి భూమిపైకి చేరుకోనున్నది. మిషన్‌ను 2026 నాటికి నిర్వహించాలని ఇస్రో భావిస్తున్నది.

## ఆర్టికల్ 370రద్దు

# బీజేపీ ఘనతే

చరిత్ర సృష్టించారని కేంద్ర మంత్రి చెప్పారు. చరిత్రలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌ని కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు అవమానించిందని, ఆయణ్ని ఎన్నికల్లో ఓడించాలని కుట్రలు చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. అధికారం, ఎన్నికలతో సంబంధం లేకుండా సంస్థాగతంగా ముందుకెళ్లే పార్టీ బీజేపీ మాత్రమే అని అన్నారు. దేశంలో సిద్ధాంతపరంగా, కార్యకర్తల ఆధారంగా, ప్రజాస్వామ్య యుతంగా నడుచుకునే పార్టీ బీజేపీనే అని కార్యకర్తలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి జవహర్ లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి నరేంద్ర మోడీ ఘనత సాధించారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లో దేశ వ్యతిరేక శక్తులను పెంచి పోషించేందుకు వీలుగా ఉన్న ఆర్టికల్ 370ని రద్దు చేసి బడుగు, బలహీన వర్గాలు, మహిళలకు హక్కులు కల్పించిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100సీట్లు కూడా సాధించలేదు కానీ రాహుల్ గాంధీ మాత్రం తానే ప్రధానమంత్రి అయిపోయినట్లు ఊహల్లో తేలిపోయారని ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలో ఎన్నికల్లో ఓడిపోయి సంబరాలు చేసుకున్న పార్టీని మొదటిసారి చూశానని కాంగ్రెస్‌ను ఉద్దేశించి ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎలక్షన్ ప్రచారం చేసుకోవచ్చుని కానీ దేశ వ్యతిరేక శక్తులు, తీవ్రవాద శక్తులు చాప కింద నీరులా వ్యాపించి బీజేపీకి వ్యతిరేకంగా అనేక కుతంత్రాలు చేశాయన్నారు. ఓడిపోయిన తర్వాత అసహనంతో పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అబద్ధాలు, తప్పుడు ఆరోపణలతో విషం చిమ్మారని ధ్వజమెత్తారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదం, కుటుంబ పాలన, అవినీతి బాగా పెరిగిపోయినట్లు దేశ ప్రజలు గ్రహించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అందుకే మూడుసార్లు ఎన్డీయేకి పట్టం కట్టారన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా అణచివేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్‌లో బాంబు పేలుళ్లతో ప్రజలు వణికిపోయారు.

బొగ్గు కుంభకోణం, కామన్ వెల్త్ కుంభకోణం, 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం వంటి అనేక కుంభకోణాలతో సుమారు రూ.12లక్షల కోట్ల అవినీతికి పాల్పడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆయన ఆరోపించారు. మోడీ ప్రభుత్వంలో దేశంలో అభివృద్ధి పరంగా అనేక మార్పులు వచ్చాయని, రానున్న పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం మరోసారి బయటపడుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. లోక్ సభ జరగకుండా అడ్డుపడటం, రాజ్యాంగం గురించి అబద్ధాలు ప్రచారం చేయడమే లక్ష్యంగా ఆ పార్టీ వ్యవహరించేందుకు సిద్ధమైందని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

## దోర్నాల దుర్వాసనపై ఆందోళన



ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయేమోనని అనుకున్నారు. తీరా చూస్తే రోజులు గడిచే కొద్దీ కంపెనీలో నుండి దుర్వాసన, ఈగలు తదితర ప్రాణాంతకమైన దుష్పరిణామాలు అధికమయ్యాయి. దోర్నాల్, దోర్నాల్ తాండ, అంపల్లి, నాగారం, రాస్నం మొదలగు గ్రామాల ఇళ్లలో ప్రజల ప్రాణాలకు ముప్పుగా కుప్పలు తెప్పలుగా ప్రత్యేక క్రిమికీటకాలు సంచరిస్తున్నాయి, దీన్ని తట్టుకోలేక దోర్నాల గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు, రైతులు ఈ సమస్యపై ప్రశ్నిస్తే బదులుగా దౌర్జన్యానికి తెగబడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే స్థానికులైన కొందరు యువకులు కంపెనీలో చొరబడి లోపలి కొన్ని పరికరాలు, సిసి కెమెరాలు ధ్వంసం చేశారని సదరు కంపెనీలో పని చేసే ఖాదర్ అనే వ్యక్తి ధారూర్ పోలీస్ స్టేషన్ లో తప్పుడు ఫిర్యాదు చేసాడని స్థానికులు తెలిపారు. తమపై దాడులు సైతం చేస్తామని బెదిరిస్తున్నారని ఆదివారం దోర్నాల యువకులు, ధరూర్ ఠాణాలో తమ గోడు వెల్లబోసుకున్నారు. సదరు ఈ సమస్యపై ఎన్నిసార్లు పోరాడుతున్నా ఫలితం లభించటంలేదని దొర్నాల యువకులు చెబుతున్నారు.సదరు కెమికల్ కంపెనీ యాజమాన్యం అధికారులకు ముడుపులు అందించడంతో అధికారులు సైతం నామమాత్రపు తనిఖీలతో చేతులుదులుపుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న పొలాల్లో వ్యవసాయం చేసుకోలేక పోతున్నామని ఆయా పత్రికలలో అనేక కథనాలు వచ్చినా సదరు కెమికల్ కంపెనీ వారు మాత్రం యథావిధిగా ప్రాణాలకు హానికరమైన దుర్వాసనను విడుదల చేస్తూనే ఉన్నారని, తక్షణమే కంపెనీని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మండల, జిల్లా స్థాయి అధికారులు ఇక్కడి సమస్యపై స్పందించి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజల్ని సంరక్షించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# విద్యుత్ పంపిణీ సక్రమంగా నిర్వహించాలి

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**చింతపల్లి, జిల్లా 21 ( నినాదం న్యూస్)** విద్యుత్ పంపిణీలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ,పంపిణీ విధానం సక్రమంగా నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విద్యుత్ అధికారులకు సూచించారు.మండల కేంద్రం లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాల సమీపంలో 63 కెవి ట్రాన్స్ఫార్మర్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యుత్ పంపిణీలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని కురు మేడు, మల్లారెడ్డిపల్లి గ్రామాలకు సబ్ స్టేషన్లను మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు గాని, రైతులకు గాని విద్యుత్ సమస్య లేకుండా చేయడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్.ఇ. చంద్రమోహన్, ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య పావని దంపతులు, విద్యుత్ ఏడి సాగర్ రెడ్డి, ఏఈ మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్ కుమార్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాద గిరి, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూష ణం, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, రాటకొండ నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం,పార్టీ నాయకులు కాసారపు శ్రీనివాస్, వి కె.శ్రీనివాస్, ఎండి రియాజ్ పాషా, గోవింద్ యాదగిరి, గోవిందు రవి, ఎలిమినేటి నరసింహ, ఈరటి మల్లేష్ యాదవ్, వంగాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లష్కర్ బోనాల జాతర



**హైదరాబాద్, జులై21 (నినాదం న్యూస్):** బోనాల సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మ వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసి రాష్ట్ర అధ్యక్షులు, కాం గ్రెస్ నేత మోతె శోభన్ రెడ్డి దంపతులు.అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఏకకాలంలో రుణమాఫీ.. రైతుల్ని ఆదుకున్న రేవంత్ రెడ్డి

**సంబరాల్లో రైతన్నలు. ..**



**ధర్మారం జులై 21 (నినాదం న్యూస్)** : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి సర్కార్ అడుగులు ముం దుకు వేస్తుంది అందులో రైతు రుణ మాఫీ మొదటి విడత గా కొంతమంది రైతులకు బ్యాంకుల్లో డబ్బులు జమవుతున్నాయని, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బద్దం అజయ్ పాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి 31000 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేసినందుకు ప్రత్యేకంగా రైతుల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ అవుతుందని తెలి పారు. ఈనెల 18 వ తేది నుండి లక్ష రూపాయల వరకు రుణమాఫీ ప్రారంభమైందని త్వరలో రుణమాఫీ చేయడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు లక్షకు పైన రెండు లక్షల లోపు రుణమాఫీ రానున్న అతి కొద్ది రోజులోఅవుతుందని తెలిపారు. ఈ రోజు నుండి రైతులు రైతు వేదికల్లో గ్రామాల్లో రైతులు స్వచ్ఛందంగా సంబరాలు చేసుకుంటున్నారు. గతంలో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీని చేశారని గుర్తు చేశారు. రుణమాఫీ లక్ష వరకు మాఫీ కానీ రైతులకు ఏమైనా సాంకేతిక లోపం ఉన్న ఆధార్ కార్డుతో సంబంధిత వ్యవసాయ శాఖ ఏఈవోను కలవాలన్నాడు పూర్తిస్థాయిలో రైతుల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది ఏకకాలంలో ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఐటి ఇండస్ట్రియల్ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి వరులు రైతు పక్షపాతి ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి రైతుల పక్షాన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాంలిఅని ఈ సందర్భంగా అన్నాడు.

## కడెం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



**ఖానాపూర్, 21 (నినాదం న్యూస్):** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడుమా బొజ్జు పటేల్ కడ%శీ% మండల కేంద్రంలోని కడెం ప్రాజెక్టు యొక్క కుడి, ఎడుమ కాలువల వద్ద గేట్లకు పూజ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9.42 కోట్లతో మా ప్రభుత్వము 18 గేట్లకు ట్రయల్ రన్ చేసి మరమ్మత్తులు చేయించి, ఇన్ని సంవత్సరాలు గా ఏ ప్రభుత్వం చేయలేని పనులు మా ప్రభుత్వం చేస్తుందని, కడెం ప్రాజెక్టు పనులు పూర్తయిన సందర్భంగా నీటిని విడుదల చేశామని, లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎవరు కూడా భయభ్రాంతులకు గురి కావద్దని, కడెం ప్రాజెక్టుకు ఎటువంటి ప్రమాదలు జరిగే అవకాశాలు లేకుండా అన్ని మరమ్మత్తులు పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ పట్టణ మున్సిపల్ చైర్మన్ మరియు కడెం మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై కిరణ్ కుమార్ గౌడ్**




**మల్లాపూర్, జులై 21 (నినాదం న్యూస్):** బారి వర్షాల దృష్ట్యా ప్రజాలు అప్రమత్తంగా ఉండాలి మల్లాపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ 3 రోజులపాటు వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అన్నారు. అత్యవసర సమయంలో 100 నెంబర్ కి డయల్ చెయ్యాలని. వాగులు, కల్వర్టులు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవలనీ అన్నారు. చెరువులు వాగులు కుంటలు వైపు వెళ్ళవద్దనీ అన్నారు. చిన్న పిల్లలను వర్షం వరద నీటిలో ఆడుకోకుండా బయటకు పంపవద్దని కోరారు. శిధిలమైన ఇండ్లలో ఉంటున్న కుటుంబాలు వెంటనే సురక్షిత ఇంటికి వెళ్లాలని కోరారు.

# మోదం.. ఖేదం

- వరుస వానలతో నిండిన చెరువులు
- అంచనా మేరకు వరి సాగుకు అవకాశం
- పత్తికి ప్రతికూల వాతావరణం







**పెద్దపల్లి ప్రతినిధి (నినాదంన్యూస్):** జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. మూడు రోజులుగా ముసురు కొనసాగుతోంది. ఆదివారం ఉదయం వరకు ధర్మారం మండలంలో 56.7 మిల్లీమీటర్లు పాలకుర్తి 49.6 ఎం.ఎం, అంతర్గాం 40.1ఎం.ఎం, రామగుండం 37.1ఎం.ఎం, రామగిరి 24.7 ఎం.ఎం,కమాన్పూర్ 40.5 ఎం. ఎం, పెద్దపల్లి 45 ఎం.ఎం, జూలపల్లి 47 ఎం.ఎం, ఎలిగేడు 43.5 ఎం.ఎం, సుల్తానాబాద్ 38.9 ఎం.ఎం, ఓదెలలో 41.9 ఎం.ఎం, శ్రీరాంపూర్ లో 39.0 ఎం.ఎం ముత్తారంలో 48.5 ఎం.ఎం. మంథనిలో 48.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. పది మండలాల్లో సాధారణ కంటే ఎక్కువ, 4 మండలాల్లో సాధారణ వర్షం కురిసింది. చెరువులు జలకళను సంతరించుకున్నాయి. జిల్లాలో వరి అంచనా మేరకు సాగయ్యే అవకాశం కనిపిస్తోంది. మరో వైపు ఎడతెరిపి లేని వానల వల్ల పత్తి పంటలకు కొంత ప్రతికూల వాతావరణం నెలకొన్నది. పెద్దపల్లి జిల్లాలో 14 మండలాలు ఉండగా ఖరీఫ్‌లో రెండు లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అయితే జూన్‌తోపాటు ఈనెలలో మొన్నటి వరకు జిల్లాలో లోటు వర్షపాతమే కనిపించింది. కాగా గత 4రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. 10 మండలాల్లో సాధారణం కంటే అధికంగా వర్షం కురిసింది. జిల్లాలో వరి సాగుపై నెలకొన్న అనుమానాలను ఏకధాటి వర్షాలు పటాపంచలు చేశాయి. జిల్లాలో రెండు లక్షల దాకా వరి సాగు అవుతుం దని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. బోర్ల కింద వరి నాట్లు దాదాపు పూర్తయ్యాయి. ఆశించిన వర్షపాతం లేక మొన్నటి వరకు ప్రాజెక్టులు, చెరువులు బోసిపోయాయి. చెరువులు, కాలువల కింద వరి సాగు ప్రశ్నార్థకమైంది. తాజా వర్షాల నేపథ్యంలో వరి సాగు అంచనాలను చేరే అవకాశం ఉంది. పత్తికి ప్రతికూలత జిల్లాలోని 14 మండలాల్లో 57 వేల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేశారు.

జూన్ రెండో వారం నుంచి రైతుల పొడి దుక్కిలో విత్తనాలు వేశారు. వరుణుడు ముఖం చాటేయడంతో కొందరు రైతులు రెండోసారి విత్తనాలు వేయాల్సి వచ్చింది. అడపా దడప కురిసిన వర్షాలకు పత్తికి మేలు చేశాయి. కాగా గత పది రోజుల్లో ఒకటి రెండు రోజుల మినహా వర్షం కురిసింది. గత 4రోజులు ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పత్తి చేల లో తడి ఆరని పరిస్థితి నెలకొన్నది.అధిక తేమ వల్ల పత్తి మొక్కల ఎదుగుదలపై ప్రభావం పడు తుంది. గత నాలుగు రోజులుగా వస్తున్న వర్షాలతో పత్తి చేలలో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోజుల తరబడి నీరు నిలిచి ఉండడంతో మొక్కలు ఎర్రబారి ఎరుగదల నిలిచిపోయింది. అలాగే నీరు నిలిచి ఉన్నచోట మొక్కలకు వేరుకుళ్ళు ఆశించి దెబ్బతింటు న్నాయి. వర్షం ఇలాగే కొనసాగితే పత్తి పంటలు మరింత దెబ్బతినే అవకాశం ఉందని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు..




**బెల్లంపల్లి జులై 21 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీలో గల స్థానిక ఆర్ పి గార్డెన్ లో తైక్వాండో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు శనివారం రాత్రి ముగిసాయి.రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ,మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య లు శనివారం రాత్రి జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు రాష్ట్రంలోని 33జిల్లాలు నుండి వివిధ విభాగాలకు చెందిన సుమారు 742మంది క్రీడాకారులు,అదేవిధంగా100మంది కోచ్ లు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు.2వ రోజు క్రీడాకారులు తుది పోటీల్లో వీరోచితంగా తలపడ్డారు.క్రీడా పోటీలకు హాజరైన క్రీడాకారులకు,కోచ్ లకు,అధికారులకు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించారు.కాగా మూడు రోజులు జరగాల్సిన ఈ పోటీలను విస్తారంగా వర్షాలు పడుతుండడంతో 2రోజులకే ముగించేయాల్సి వచ్చిందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఈ పోటీల్లో వివిధ క్యాడిట్ విభాగాల్లో 52మంది బంగారు,52మంది వెండి,52మంది కాంస్య పథకాలు సాధించినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.కాగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 26మంది బాలికలు,26మంది బాలురు ఈనెల 27నుండి 31వరకు జార?ండ్ లో జరిగే జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటారని జిల్లా అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## అజ్ఞానం అనే చీకటిని తొలగించే మహనీయుడే గురువు

**ఆలయ కమిటీ సభ్యులు అల్లంకి సత్యనారాయణ, వైకుంఠం**



**సుల్తానాబాద్, జూలై 21 (నినాదం న్యూస్):** అజ్ఞానం అనే చీకటిని తొలగించే మహనీయుడే గురువు అని సాయిబాబా ఆలయ కమిటీ స భ్యులు అల్లంకి సత్యనారాయణ,ఎల్లంకి వైకుం ఠం లు కొనియాడారు.ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురుపూర్ణిమను పురస్కరించుకొని మండల కేంద్రం లోని సాయి బాబా ఆ లయంలో విశ్రాంత ఉపాధ్యాయులు హనుమం తరావు,మాదర బోయిన రాజేంద్రప్రసాద్ లను అల్లంకి సత్యనారాయణ,ఎల్లంకి వైకుంఠంలు పూలమాలవేసి శాలువా తో ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ భా రతీయ సంస్కృతిలో పూర్వం గురువంటే దైవ మని, ఒక ప్రత్యేక స్థానం ఉండేది అని కొనియాడారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్య లతో పాటు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ, ఐతు రమేష్, సిరిపురం రమేష్,చకిలం సత్యనా రాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూర్ణిమ మహోత్సవం







**కాగజ్ నగర్ జులై 21 (నినాదం న్యూస్):** కొమరం భీమ్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ఆదివారం ఘనంగా గురుపూర్ణిమ మహోత్సవాన్ని నిర్వహించారు పట్టణంలోని సాయిబాబా ఆలయంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయం ఓంకారం, సుప్రభాతం మరియు నగర సంకీర్తన నిర్వహించడం జరిగింది. తదుపరి 10గం.ల సామూహిక శ్రీ సత్యసాయి వ్రతాలు, భజన నిర్వహించి, 12గం. ల మహామంగళ హారతి తదుపరి భోజన ప్రసాదం దాదాపు 800 మంది భక్తులకు అందించడం జరిగింది.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**చౌటుప్పల్ జులై 21(నినాదం న్యూస్ )** స్వాములవారి లింగోటం గ్రామంలో నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన గడ్డం కలమ్మ గుండె పోటుతో మరణించింది, వారి భర్త గడ్డం ధర్మయ్యను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ,10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా భీమిడి ప్రదీప్ జి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా పార్టీల కతీతంగా ఆపదలో ఉన్నవారికి ఎప్పుడు అండగా నిలించింది అన్నారు. ఇక ముందు కూడా పార్టీల కతీతంగా గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో ముందుంటుంది అని అన్నారు. అనంతరం గత కొన్ని నెలల క్రితం ఆక్సిడెంట్ జరిగి కోలుకుంటున్న ఉప్పు రాములు, ఉప్పు సువర్ణ గార్లను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాతరాజు నాగయ్య కు కాలు జారి పడిపోయి కోలుకుంటున్న విషయం తెలుసుకుని ఇంటికెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బీమిడి ప్రదీప్ జీ, గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, దేవాలయ కమిటీ అధ్యక్షులు కుర్నాల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, మండల ప్రధానకార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చొప్పరి జనార్ధన్, యూత్ అధ్యక్షులు ఢిల్లీ నాగరాజు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ నర్సింహా, మాజీ వార్డ్ సభ్యులు బాతరాజు జ్యోతి లింగస్వామి, మాజీ కోప్షన్ మెంబెర్ చేవెళ్లి వెంకటేష్, చొప్పరి శ్రీనివాస్, కోడెం గణేష్, మండల యూత్ లీడర్ రాచకొండ ప్రవీణ్, వనం మహేంద్రనాథ్, దర్నె ఉపేందర్ జీ, మాజీ దేవాలయ కమిటీ అధ్యక్షులు ఢిల్లీ జనార్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు తూర్పింటి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు తూర్పింటి రమేష్, చేవెళ్లి మహేష్, బొగ్గుల యాదయ్య, చేగురి శెంకరయ్య, యూత్ లీడర్ చేగురి దేవేందర్, పల్చం శివ, పులిగిల్ల లింగస్వామి, పిట్టల రమేష్, పిట్టల రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం

- మద్దులపల్లిలో శాశ్వత భవనం ఏర్పాటుకు మంత్రి పొంగులేటి కృషి
- కాంటూర్ సర్వే పూర్తి చేసిన జెఎన్టీయూ అధికారులు
- త్వరలోనే శంకుస్థాపనకు ఏర్పాట్లు



**పాలేరు జూలై 21(నినాదం న్యూస్):** మంత్రి పొంగులేటి చొరవతో పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి రెవెన్యూ పరిధిలో కళాశాలకు కేటాయించిన ముప్పై ఎకరాల్లో శాశ్వత భవనం నిర్మాణం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ప్రభుత్వం ఎన్నికల స్టంట్ లో భాగంగా జెఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించినప్పటికీ దాని నిర్మాణంపై శ్రద్ధ పెట్టలేదు. ప్రస్తుతం కళాశాలను అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాలకు శాశ్వత భవనం ఉండేలా కృషి చేస్తున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం జెఎన్టీయూ అధికారులు కాంటూర్ సర్వేను పూర్తి చేశారు. భవన నిర్మాణానికి కావాల్సిన అన్ని ప్రణాళికలను రూపొందించారు. జెఎన్టీయూహెచ్ డైరెక్టర్లు, ప్రొఫెసర్లు డాక్టర్ వి.వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ బి. రవీంద్ర రెడ్డి, డాక్టర్ డి.రమేష్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ సర్వేయర్ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో ఈ సర్వే నిర్వహించారు. త్వరలోనే శంకుస్థాపన చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు జెఎన్టీయూహెచ్ ఉన్నతాధికారులు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**సుల్తానాబాద్, జూలై 21 (నినాదం న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో గురుపూర్ణిమను పురస్కరించుకొని మండల కేం ద్రంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఉపాధ్యా యిని,ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేసి న అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లా డుతూ గురు బ్రహ్మ: గురు విష్ణు: గురుదేవో మ హే శ్వరః, గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః.బ్రహ్మ,విష్ణువు,మహేశ్వరుని తరువాత భారతీయ సంస్కృతిలో పూర్వం నుండి గురు వులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. గురువు అంటే అజ్ఞానం అనే చీ కటి పొరలను పారదోలి జ్ఞానమనే వెలుతురును అందించే ఒక గొప్ప శక్తి అని,పూర్వకాలంలో వేదాలను ఏకం చేసి పంచ మ వేదంగా మహా భారతాన్ని వినాయకుడి సా యంతో గ్రంథస్థం చేసి ప్రపంచ మానవాళికి దిశా నిర్దేశం చేసిన వ్యాస మహర్షికి కృతజ్ఞతగా ప్రతి ఏటా జూలై 21న ఆషాడ మాస శుద్ధ పంచమిని గురు పూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమగా జరుపు తారని తెలిపారు.ఈ కార్య క్రమంలో అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా కోఆర్డినేటర్లు వ లస నీలయ్య,మాటేటి శ్రీనివాస్,కోశాధికారి పూ సాల సాంబమూర్తి సభ్యులు చకిలం వెంకటేశ్వ ర్లు,నాగమల్ల ప్రశాంత్ కుమార్ పాఠశాల ఉపా ధ్యాయులు కొమ్ము కుమార్,మహమ్మద్ ఆరిఫ్, పురం సునీత,వినయ్ సాయిబాబా ఆలయ పు రోహితులు సంజయ్ పాఠశాల డైరెక్టర్ మాటేటి క్రిష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

## కొట్టుకుపోయిన రోడ్డు ను పరిశీలించిన ఎమ్మెల్యే



**ఖానాపూర్, 21 (నినాదం న్యూస్):** ఖానాపూర్ మండలంలోని ఖానాపూర్ నుండి దిలావర్పూర్ వెల్లె మార్గం లో రెంకొన వాగు వద్ద నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి వద్ద కొట్టుకుపోయిన రోడ్డు ను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేడుమ బొజ్జు పటేల్ గారు పరిశీలించారు. వెంటనే రోడ్డును పునరుద్ధరించాలని, బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ప్రజలకు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్న%శీ% సత్యనారాయణ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దోనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, కాంగ్రెస్ నాయకులు పరిమి సురేష్, షబ్బీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైతాళిక కవినేత దాశరథి

## జూలై 22... దాశరథి కృష్ణమాచార్య జయంతి

తెలంగాణలో జన్మించిన గొప్ప వైతాళికులలో, మహాకవి దాశరథి అగ్ర శ్రేణికి చెందిన వారు. హైదరాబాద్ సంస్థాన విముక్తి మహోద్యమంలో దూకి, నిజాం నవాబు అలీఖాన్‌ను ఎదిరించి, తెలంగాణ విముక్తికై కారాగార శిక్ష అనుభవించి, లక్ష్యాన్ని సాధించిన స్వాతంత్రోద్యమ కవి సింహం దాశరథి. దాశరథిగా సుపరిచితులు అయిన దాశరథి కృష్ణమాచారి 1925 జూలై 22 నాడు, ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా, చినగూడూరు గ్రామంలో శ్రీమతి వేంకటమ్మ, శ్రీమాన్ వేంకటాచార్యులకు జన్మించారు. దాశరథి రంగాచారి దాశరథి ఆయన తమ్ముడు. చినగూడూరులో నాల్గవ తరగతినీ, ఖమ్మం ఉస్మానియా హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ నూ పూర్తి చేశారు. ఖమ్మంలో చదువు కుంటున్నప్పుడే మీర్జాగాలిబ్ శృంగారాత్మక సాహిత్యాన్ని, ఇక్బాల్ విప్లవ గీతాలను అధ్యయనం చేశారు. మరోవైపు ఉపనిషత్తుల సారాన్ని ఎదనిండా నింపు కున్నారు దాశరథి . "నా గీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనొ అందాక ఈ భూగోళమ్మున అగ్గి పెట్టెదను" అంటూ విప్లవ చైతన్య మూర్తియై ప్రజ్వరిల్లినారు. ప్రజల బాధలకు,కారణ భూతులైన భూస్వాముల ఆటకట్టించాలనీ, రైతుల హక్కుల కోసం పోరాడుతున్న కమ్యూనిస్టులతో కలిసిపోయారు. కార్యకర్తగా, కావ్యకర్తగా ఉద్యమించారు. కోయగూడేలలో తిరిగి వాళ్లను సమైక్య పరచారు. లంబాడీలను, హరిజనులను, రైతులను, కూలీలను, వర్తకులను మేల్కొలిపి, వాళ్లను స్వాతంత్ర్యోద్యమంలో భాగస్వాములుగా చేశారు. పుంఖానుపుంఖంగా కవితలు రచించి, పీడిత ప్రజల, భావాలకు ప్రతినిధిగా తన కలాన్ని ఝుళిపించారు. తెలుగు భాషా సంస్కృతుల పునరుద్ధరణ కోసం ఆంధ్ర సారస్వత పరిషత్తు సభలలో పాల్గొని, కావ్యగానం చేసేవారు దాశరథి. ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రథమ వార్షికోత్సవ సభ 1944లో ఓరుగల్లు కోటలో ఏర్పాటైంది. రజాకార్లు సభపై %-% వేసిన పచ్చని పందిళ్లను తగులబెట్టారు. అప్పుడు దాశరథి నిర్భయంగా- " జ్వాలలో ఆహుతి అయిపోతాం గాని, కవి సమ్మేళనం జరిపి తీరుతాం " అంటూ గళం విప్పి "ఓ పరాధీన మానవా! ఓపరాని దాస్యము విదల్చ లేని శాంతమ్ము మాని, తలుపులను ముష్టి బంధాన కలచివైచి, చొచ్చుకొని పొమ్ము స్వాతంత్ర్య సురపురమ్ము" అంటూ ప్రబోధించారు. సభాధ్యక్షులైన సురవరం ప్రతాపరెడ్డి వెంటనే లేచి 'సింహగర్జన చేశావు నాయనా' అంటూ దాశరథిని మెచ్చు కొన్నారు. దేవులపల్లి రామానుజరావు దాశరథి మెడలో పుష్పహారం వేసి కౌగలించు కొన్నారు. తరువాత 'మంచిర్యాల'లో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభా కవి సమ్మేళనానికి, దాశరథి అధ్యక్షత వహించి ప్రజలను ప్రబోధించారు. 1945-46 ప్రాంతంలో దాశరథికి కమ్యూనిస్ట్ లతో అభిప్రాయ భేదాలేర్పడ్డాయి. అప్పుడు దాశరథి హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడానికీ, మహోద్యమాన్ని సాగిస్తున్న ' స్టేట్ కాంగ్రెసు' లో చేరినారు. స్వామీ రామానందతీర్థ నాయకత్వంలో, జమాలాపురం కేశవరావు, కొండా వెంకట రంగారెడ్డి, మాడపాటి హనుమంతరావు మొదలగు వారితో కలసి, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. "ఇదేమాట ఇదేమాట పదేపదే అనేస్తాను" అంటూ, "నిజాం రాజు జన్మజన్మల బూజు" అంటూ, ఉద్యమ కవితావేశ మూర్తియై, దాశరథి సత్యాగ్రహానికి తలపడ్డారు. అప్పటి దాకా పొంచి ఉన్న పోలీసులు 'గార్ల ' గ్రామంలో, దాశరథిని అరెస్టు చేసి, నిజాం ప్రభుత్వం దాశరథికి 16 నెలల కఠిన కారాగార శిక్షను విధించింది. కొన్ని నెలలు వరంగల్ జైల్లో ఉంచి, తరువాత దాశరథిని నిజామాబాద్ సెంట్రల్ జైలుకు పంపింది. నిజామాబాద్ జైల్లో దాశరథి ముఖం కడుక్కునే బొగ్గుతో జైలు గోడ మీద "ఓ నిజాము పిశాచమా! కానరాడు నిన్ను బోలిన రాజుకు మాకెన్నడేని తీగెలను తెంపి, అగ్నిలో దింపినావు నాతెలంగాణ కోటి రత్నాల వీణ " అని రాస్తే జైలు అధికారులు తుడిచి వేయించారు. అపుడు అదే జైల్లో ఉన్న వట్టికోట ఆళ్వారు స్వామి, మళ్లీ మళ్లీ గోడ మీద రాసేవారు. జైల్లో దాశరథి స్వామి రామానంద తీర్థను దర్శించు కొన్నారు. స్వామీజీ దాశరథి సాహసాన్ని ప్రశంసించినారు. "నా తెలంగాణ తల్లి కంజాతవల్లి" "నా తెలంగాణ కోటి అందాల జాణ" "నా తెలంగాణ సీమ సౌందర్య సీమ"- "నా తెలంగాణ కోటి రత్నాల వీణ" అంటూ తెలంగాణ తల్లిని వేనోళ్లా ప్రశంసించిన తెలంగాణ ముద్దు బిడ్డ దాశరథి. "తెలంగాణలోని కోటి ధీరుల గళధ్వనినె గాక ఇలా గోళ మందుండెడి ఎల్లరి శబ్దాన్ని నేను నా పేరు ప్రజాకోటి నా ఊరు ప్రజావాటి" అని చాట గలగిన ప్రపంచ ప్రజాకవి దాశరథి. "అగ్నిధార" మొదలు ' నేత్రపర్వం ' దాకా ముప్పైకి పైగా, గ్రంథాలు రచించారు దాశరథి. 200 కు పైగా చలన చిత్రగీతాలు రాశారు. దాశరథిని గూర్చి అనేక విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు జరిగాయి. ఆయన రచనలు అనేక భాషలలోనికి అనువాదిత మైనాయి. తెలుగులో గజల్ రుబాయీ ప్రక్రియలను, ప్రప్రథమంగా ప్రవేశ.పెట్టిన ప్రయోక్త దాశరథి మహాకవే. 'జాతీయోద్యమ రథసారథిగా' భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేతుల మీదుగా తామ్రపత్ర సన్మానాన్నీ, అప్పటి ఉప రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ చేతుల మీదుగా సన్మానాన్ని అందు కొన్నారు దాశరథి. 'కళాప్రపూర్ణ', 'డి.లిట్' వంటి



గౌరవ పట్టాలతో వివిధ విశ్వ విద్యాలయాలు దాశరథిని సన్మానించాయి. అమెరికా తెలుగు వాళ్లు ' ఆంధ్ర కవితా సారథి' గా సన్మానించారు. ఒంగోలు ' గండపెండేరం ' తొడిగి సన్మానించింది. వరంగల్లు దాశరథికి స్వర్ణోత్సవం చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977 లో ఆస్థానకవిగా నియమించి సన్మానించింది. అనేక దేశాలలో పర్యటించి , దాశరథి తెలుగు భాషా సాహిత్య సంస్కృతులను గూర్చి ప్రసంగించారు. దాశరథి అనారోగ్యానికి గురై 1987 నవంబరు 5 వ తేదీ ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# భారత జాతీయ పతాక నేపథ్యం



20వ శతాబ్దం ప్రారంభంలో స్వాతంత్ర్యోద్యమం బాగా ఊపందుకున్నప్పుడు జాతీయోద్యమ స్ఫూర్తిని, లక్ష్యాలను ప్రతిబింబించే జాతీయ పతాకం అవసరమైంది. 1904లో వివేకానందుడి శిష్యురాలైన ఐరిష్ వనిత సోదరి నివేదిత భారతదేశపు మొట్టమొదటి పతాకాన్ని రూపొందించింది. ఇది పసుపు, ఎరుపు రంగుల్లో ఉన్న జెండా. జెండా మధ్య భాగంలో వజ్రాయుధం, తెల్ల తామర గుర్తులున్నాయి. "(భారత) మాతకు వందనం" అనే అర్థం వచ్చే బెంగాలీ మాటలు (వందేమాతరం)" ఆ జెండా మీదున్నాయి. ఎరుపు స్వాతంత్ర్య పోరాటానికి, పసుపు విజయానికి, తెల్లతామర స్వచ్ఛతకు చిహ్నాలు. 1907 లో మేడం భికాజీ కామా ఎగరేసిన జండా మొట్ట మొదటి త్రివర్ణ పతాకం1905లో జరిగిన బెంగాల్ విభజనను వ్యతిరేకిస్తూ జరిగిన ఒక నిరసన ప్రదర్శనలో 1906 ఆగష్టు7 న కలకత్తాలోని పార్శీబగాన్ స్క్వేర్లో శచీంద్ర ప్రసాద్ బోస్ చే ఆవిష్కరించ బడింది. ఈ పతాకాన్ని "కలకత్తా పతాకం" అంటారు. ఈ పతాకంలో సమాన వెడల్పుతో అడ్డంగా మూడు పట్టీలున్నాయి: పైన నారింజ రంగు, మధ్యలో పసుపుపచ్చ, క్రింద ఆకుపచ్చ. పైపట్టీ మీద సగం విచ్చుకున్న ఎనిమిది తామర పూలు, క్రింది పట్టీ మీద నెలవంక, మధ్యలో దేవనాగరి లిపిలో "వందేమాతరం" అనే అక్షరాలు ఉన్నాయి. 1917 లో హోంరూల్ ఉద్యమంలో వాడిన జండా, 1907 ఆగష్టు 22 న మేడం భికాజీ కామా జర్మనీ లోని స్టుట్‌గార్ట్ లో మరో జండాను ఎగరేసింది. ఈ జండాలో పైన ఆకుపచ్చ, మధ్యన కాషాయం, అడుగున ఎరుపు రంగులు ఉన్నాయి. ఇందులో ఆకుపచ్చ ఇస్లాముకు, కాషాయం హిందూ, బౌద్ధాలకు సూచికలు. ఆకుపచ్చ పట్టీలో బ్రిటిషు భారతంలోని 8 ప్రావిన్సులకు గుర్తుగా 8 పద్మాలు ఉన్నాయి. మధ్యనున్న కాషాయ పట్టీలో దేవనాగరి లిపిలో వందేమాతరం రాసి ఉంది. అడుగున ఉన్న పట్టీలో స్థంభానికి దగ్గరగా నెలవంక, రెండో చివర సూర్యుడు ఉన్నాయి. ఈ జండాను భికాజీ కామా, వీర సావర్కార్, శ్యాంజీ కృష్ణ వర్మలు కలిసి తయారు చేసారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలయ్యాక, బెర్లిన్ కమిటీలోని భారతీయ విప్లవకారులు దీన్ని స్వీకరించాక, ఈ జండా బెర్లిన్ కమిటీ జండాగా పేరు పొందింది. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో మెసొపొటేమియాలో ఈ జండాను విస్తృతంగా ఉపయోగించారు. గదర్ పార్టీ జండాను కూడా అమెరికాలో భారతీయ చిహ్నంగా కొన్నాళ్ళు ఉపయోగించారు. 1917లో తిలక్, అనీబిసెంట్లు హోంరూల్ ఉద్యమంలో ఐదు ఎరుపు, నాలుగు ఆకుపచ్చని అడ్డపట్టీలు గల ఇంకొక జెండాను వాడారు. జెండా పైభాగంలో ఎడమవైపు తాము కోరిన డొమినియన్ హోదాకు సూచికగా యూనియన్ జాక్ గుర్తు, కుడివైపు తార-నెలవంక గుర్తులను వాడారు. దానికి దిగువన హిందువులకు పవిత్రమైన సప్తర్షి మండలానికి గుర్తుగా ఏడు నక్షత్రాలున్నాయి. యూనియన్ జాక్ ఉండడం వల్లనేమో ఇది జనామోదం పొందలేకపోయింది. 1916లో మచిలీపట్నానికి చెందిన పింగళి వెంకయ్య ఒక జాతీయ పతాకాన్ని రూపొందించే ప్రయత్నం చేశాడు. ఆయన ప్రయత్నాన్ని గుర్తించిన ఉమర్ సుభాని, ఎస్.బి.బొమ్మన్‌జీ ఇండియన్ నేషనల్ ఫ్లాగ్ మిషన్ ను ఏర్పాటుచేశారు. వెంకయ్య తాను రూపొందించిన పతాకాన్ని గాంధీజీకి చూపించగా, ఆయన దాంట్లో భారతదేశానికీ, దేశం తానెదుర్కొంటున్న సమస్యలనుంచి విముక్తి పొందడానికీ చిహ్నంగా నిలిచిన చరఖా (రాట్నము)ను చేర్చమని సలహా ఇచ్చాడు. నిరాడంబరమైన రాట్నము గాంధీజీ నేతృత్వంలో భారతదేశ ఆర్థిక పునరుత్థానానికి ప్రతీకగా నిలిచింది. పింగళి వెంకయ్య గాంధీ సూచన ప్రకారం ఎరుపు-ఆకుపచ్చ రంగు పట్టీలమీద రాట్నము గుర్తును రూపొందించి చూపాడు. ఐతే అది అన్నిమతాలకూ ప్రాతినిధ్యం వహించేలా లేదని గాంధీ దాన్ని తిరస్కరించాడు. గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ఇంకొక త్రివర్ణపతాకం పైనుంచి క్రిందకు వరుసగా తెలుపు, ఆకుపచ్చ, ఎరుపుపట్టీలతో, మూడు పట్టీలమీదుగా ఒకే పెద్ద రాట్నము గుర్తుతో రూపొందించ బడింది. ఆ మూడు పట్టీలు మైనారిటీ మతాలు, ముస్లిం, హిందూ మతాలకు సూచికలు. ఇది అప్పటి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యపోరాటం సాగిస్తోన్న ఐర్లాండు పతాకాన్ని పోలి ఉంది. ఈ పతాకాన్ని అహమ్మదాబాదు కాంగ్రెసు సమావేశంలో ఆవిష్కరించారు. ఇది కాంగ్రెసు అధికార పతాకం కాకపోయినా జాతీయోద్యమంలో ఎక్కువగా వాడారు. ఐతే ఆ జెండాలో మతాలకు చిహ్నాలుండడం చాలామందికి నచ్చలేదు. 1924లో కలకత్తాలో సమావేశమైన ఆలిండియా కాంగ్రెస్ హిందువులకు చిహ్నాలుగా కాషాయ రంగును, గదను చేర్చాలని కోరింది. అదే సంవత్సరం హిందూ యోగుల, ముస్లిం ఫకీర్లు-దర్వేషీల వైరాగ్యానికి చిహ్నమైన జేగురు రంగును చేర్చాలనే ప్రతిపాదన కూడా వచ్చింది. సికు?లు తమ మత చిహ్నంగా పసుపురంగును కూడా చేర్చాలని, లేనట్లైతే మతపరమైన సూచికలను పూర్తిగా తొలగించాలని కోరారు. భారత దేశంలో అతిపెద్ద రాజకీయ వేదికగా ఉన్న భారత జాతీయ కాంగ్రెసు 1921లో తెలుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగులతో అనధికారికంగా ఒక పతాకాన్ని రూపొందించుకొంది. ఎరుపు హిందూ మతానికి, ఆకుపచ్చ ఇస్లాం మతానికి, తెలుపు ఇతర మతాలకు సూచికలు. కాంగ్రెసు 1931లో కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులతో, మధ్యలో రాట్నము బొమ్మగల పతాకాన్ని తన అధికారిక పతాకంగా స్వీకరించింది. ఈ పతాకంలో ఎటువంటి మతపరమైన ప్రతీకలూ లేవు. 1931లో సూచించబడిన జెండా ఈ పరిణామాల మధ్య కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1931 ఏప్రిల్ 2న ఈ వివాదాలను పరిష్కరించడానికి ఏడుగురు సభ్యులతో ఫ్లాగ్ కమిటీని నియమించింది. "జెండాలోని మూడు రంగులూ మతాలనుద్దేశించినవే కాబట్టి అభ్యంతరకరమైనవేనని" కమిటీ తీర్మానించింది. ఫలితంగా పూర్తిగా ఎర్రమట్టిరంగులో, పైభాగాన రాట్నము గుర్తుతో ఒక కొత్త జెండా తయారైంది. దీన్ని ఫ్లాగ్ కమిటీ ఆమోదించినా ఇది కూడా మతపరమైన భావజాలాన్నే సూచిస్తోందనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆమోదించలేదు. 1931లో, పింగళి వెంకయ్య రూపకల్పన చేసి, 1923లో మొదట ఎగిరిన స్వరాజ్ పతాకం అని పేరున్న భారత జాతీయ కాంగ్రెస్ పతాకం భారత జాతీయ పతాకానికి ఆధారం. రెండవ ప్రపంచ యుద్ధంలో ఆజాద్ హింద్ ఫౌజ్ వాడిన జెండా, అదే సమయంలో ఇండియన్ నేషనల్ ఆర్మీ ఈ పతాకాన్ని స్వల్ప మార్పులతో - చరఖా స్థానంలో "ఆజాద్ హింద్" అన్న అక్షరాలు, ముందుకు దూకుతున్న పులి బొమ్మతో - వాడుకొంది. ఈ మార్పులు గాంధీ అహింసాయుత పద్ధతులకు, సుభాష్ చంద్ర బోస్ వీరోచిత పద్ధతులకు గల తేడాను ప్రతిబింబిస్తాయి. ఈ త్రివర్ణపతాకం భారత దేశపు గడ్డమీద మొదటి సారిగా బోస్ చేత మణిపూరులో ఆవిష్కరించ బడింది. స్వతంత్ర భారతదేశ జాతీయ పతాకాన్ని నిర్ణయించడానికి రాజ్యాంగసభ, 1947 జూన్ 23న బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, కె.ఎం.పణిక్కర్, సరోజినీ నాయుడు, రాజాజీ, కె.ఎం.మున్షీ, బి.ఆర్.అంబేద్కర్ లతో ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ 1947 జూలై 14న కాంగ్రెస్ పతాకాన్నే అన్ని పార్టీలకు, మతాలకు ఆమోదయోగ్యమయ్యే మార్పులతో జాతీయపతాకంగా స్వీకరించాలని నిర్ణయించింది. దాంట్లో మతపరమైన సూచికలేవీ ఉండరాదని తీర్మానించింది. 1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్నిరోజుల ముందు ఏర్పాటైన రాజ్యాంగసభ, కాంగ్రెస్ పార్టీ పతాకాన్నే అన్ని పార్టీలకు, అన్ని మతాలవారికి ఆమోదయోగ్యమైన మార్పులు చేసి జాతీయపతాకంగా స్వీకరించడానికి నిర్ణయించింది. అన్నిటికంటే ముఖ్యమైన మార్పు రాట్నము స్థానంలో అశోకచక్రాన్ని చేర్చడం. చరఖా స్థానంలో సారనాథ్ స్థూపంలోని ధర్మచక్రాన్ని చేర్చారు. 1947 జూలై 22న భారత రాజ్యాంగ పరిషత్ సమావేశంలో ప్రస్తుతం ఉన్న రూపంలో ఆమోదం పొందింది. ఈ కొత్త పతాకాన్ని స్వతంత్ర భారత జాతీయ పతాకంగా ఉద్వేగ భరిత వాతావరణంలో 1947 ఆగష్టు 15 నాడు ఆవిష్కరించారు.

- రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# అజరామరాలు.. ముకేష్ పాటలు...

ముకేష్ చంద్ మాథుర్ అంటే ఎవరు అని అడిగితే భారత దేశంలో దాదాపు దేశ ప్రజలు తెలియదనే అంటారు. హిందీ సినీ నేపథ్య గాయకుడు ముకేష్ పేరు తెలియని వారు దాదాపు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హిందీ సినీ గాయకునిగా సుపరిచితుడైన ముకేష్ పూర్తి పేరు ముకేష్ చంద్ మాథుర్ అంటే ఔనా అనే వారే తప్ప ఔను అనే వారు బహు అరుదుగా వుంటారు. హిందీ సినీ సంగీతానికి మరపురాని మధుర గీతాలను అందించిన విలక్షణ గాయకుడు ముకేష్. అతి పిన్న వయసులోనే లోకం వదిలి వెళ్లినా, జీవిత చరమాంకం వరకు ముఖేష్ పాడుతూనే వున్నారు. భౌతికంగా దూరమైనా, ఆయన పాడిన పాటలు అజరామరాలై, సంగీత ప్రియుల నోళ్ళలో దశాబ్దాలుగా నానుతూనే ఉన్నాయి. ముకేష్ (జూలై 22, 1923 - ఆగస్టు 27, 1976) 1950 నుండి 1970 ల మధ్యకాలంలో భారతీయ హిందీ సినిమా రంగం నేపథ్య ప్రముఖ గాయకుడు. ముకేష్, కొద్ది పాటలు పాడినా, నేటికినీ మరపురాని గాయకునిగా చిరస్మరణీయుడు. ఆయన పాటలు ఎన్నిసార్లు విన్నా, విసుగు రాకుండా ప్రతి సారీ ఆయన గాత్రంలో లీనం అవుతుండ డాన్ని బట్టి ముకేష్ ప్రత్యేకత స్పష్టం అవుతున్నది. జూలై 22, 1923న ఢిల్లీ నగరంలో జోనర్ నాద్ మాథుర్ చంద్రాణి దంపతులకు ఆరవ సంతానంగా జన్మించారు. తండ్రి ఇంజనీరుగా ఉద్యోగం చేసేవారు. ముకేష్ అక్క సుందర్ ప్యారికి సంగీతం నేర్పేందుకు ఒక పండిట్ వారి ఇంటికి వచ్చేవారు. దూరంగా ఉన్న గదిలో కూర్చొని ముకేష్ ఆ సంగీత పండితుడు తన అక్కకు సంగీతం ఎలా నేర్పిస్తున్నారో శ్రద్ధగా గమనిస్తూ తనలో తనే పాడుకుంటూ ఉండేవారు. అలా సంగీతం పట్ల ముకేష్ కు అభిమానం ఏర్పడింది. మెట్రిక్యులేషన్ పూర్తి కాగానే కాలేజి చదువుకు వెళ్లకుండా ప్రభుత్వ నిర్మాణ శాఖలో ఉద్యోగంలో చేశారు. ఉద్యోగం చేస్తూనే తన సంగీతాభిరుచికి మెరుగులు దిద్దుకునే ప్రయత్నం చేశారు. హార్మోనియం వంటి కొన్ని వాద్య పరికరాలను ఎలా వాయించాలో శిక్షణ తీసుకున్నారు. ముకేష్ దూరపు బంధువు, సినీ నటుడు మోతిలాల్ కు ముఖేష్ స్వరం కొత్తగా, వినూత్నంగా తోచింది. తండ్రి అనుమతితో ముకేష బొంబాయి తీసుకెళ్లి పండిట్ జగన్నాథ్ ప్రసాద్ వద్ద సంగీత పాఠాలు నేర్పించారు. ఆ సంగీత పండిట్ వద్దకు హిందీ సినిమా పరిశ్రమకు చెందిన వాళ్లు వచ్చిపోతూ ఉండేవారు. దర్శకుడు వీరేంద్ర దేశాయ్ ముఖేశ్ ను చూసి 1941లో నిర్దోష్ అనే సినిమాలో హీరోగా పరిచయం చేశాడు. ముకేష్ సరసన నళిని జయవంత్ హీరోయిన్ గా నటించింది. ఆ సినిమాలో ముకేష్ ఒక గాయకుడి పాత్ర. నీలకంఠ తివారి పాట రాయగా, అశోక్ ఘోష్ స్వరపరచిన 'దిల్ హి బుఝ హువా హెరీ తో ఫసి- యే-బహార్ క్యా' అనే పాటను ముకేష్ తొలిసారి పాడారు. రెండవ సినిమా వి.సి. దేశాయ్ నిర్మించిన 'ఆదాబ్ అర్'లో కూడా నళిని జయవంత్ సరసనే హీరోగా ముకేష్ నటించారు. తర్వాత రామ్ దర్యాని దర్శకత్వంలో వచ్చిన 'దుఃఖ్ సుఖ్' (1942 సినిమాలో హీరోగా సితారాదేవి సరసన నటించారు. ఖేమ్ చంద్ ప్రకాష్ సంగీత దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సితారాదేవితో కలిసి రెండు యుగళ గీతాలు పాడారు. 'అబ్ దేర్ న కర్ సాజన్ పూలోం సే జో మిల్నా హై, మేరీ అటరియా పే ఆజావో పరదేశి పంఛీ' అనే ఈ రెండు పాటలు పాపులర్ అయ్యాయి. రాజకపూర్తో సాన్నిహిత్యం పెరిగిన తర్వాత 'ఆహ్' సినిమాలో క్యారేజ్ డ్రైవర్ ముఖేష్ ఒక అతిథి పాత్రలో కనిపించారు. తర్వాత ముకేష్ నేపథ్య గాయకుడిగా స్థిరపడాలని నిర్ణయించుకొని ఆ దిశగా అడుగులు వేశారు. గాయక నటుడు కె.ఎల్. సైగలు ముకేష్ వీరాభిమాని. నేపథ్య గాయకుడుగా పరిచయమైన తొలిరోజుల్లో సైగల్ పంథాను ముకేష్ అనుకరించే ప్రయత్నం చేసేవారు. నిజానికి సైగల్ ముఖేష్ పాడిన 'దిల్ జల్తా హై' పాటను విని ఆ కొత్త గళాన్ని హిందీ చిత్రసీమకు దొరికిన ఆణిముత్యంగా శ్లాఘించారు. దిలీప్ కుమార్, మహమ్మద్ రఫీని నేపథ్య గాయకుడుగా ఇష్టపడితే, ముకేష్ రాజపూర్ కు గాయకుడయ్యారు. తోటి గాయకుల గళాలతో పోలిస్తే ముకేష్ గొంతుక ప్రత్యేకంగా వుంటుంది. ఆ ప్రత్యేకత అభిమానుల్ని ఆకట్టుకుని మైమరపించే సమ్మోహన అస్త్రంగా మారింది. నేపథ్య గాయకుడిగా శంకర్ జైకిషన్ సంగీత దర్శకత్వంలో ముకేష్ 133 పాటలు పాడితే, కళ్యాన్ జీ ఆనంద్ జీ ఆధ్వర్యంలో 99 పాటలు పాడారు. ముకేష్ గెలుచుకున్న నాలుగు ఫిలింఫేర్ బహుమతుల్లో మూడు సినిమాలకు శంకర్ జైకిషనే సంగీత దర్శకులు కావడం విశేషం. అవి 'సబ్ కుచ్ సీఖా హమ్ ' (అనారి - రాజకపూర్), 'సబ్ సే బడా నాదాన్ వహీ హై' (పెహచాన్ ఎమనోజ్ కుమార్), 'జై బోలో బేయిమాన్ కి' (బేయిమాన్- మనోజ్ కుమార్), 'కభీ కభీ మేరె దిల్ మే ఖయాల్ ఆతా హై' (కభీ కభీ ూ అమితాబ్ బచన్) పాటలు.



1974లో సలీల్ చౌదరి సంగీతం సమకూర్చిన 'రజనీగంధ' సినిమాలో ముకేష్ పాడిన 'కహి బార్ యూ హి దేఖా హై' పాటకు జాతీయ బహుమతి లభించింది. ముకేష్ మొత్తం మీద 1300 పాటలు పాడారు. ఒక నాటి మేటి క్రికెటర్లు భగవత్ సుబ్రహ్మణ్య (బి.ఎస్) చంద్రశేఖర్, సునీల్ మనోహర్ గవాస్కర్, సయ్యద్ కిర్మాణి, గుండప్ప విశ్వనాథకు ముఖేష్ పాటలంటే ఎంతో ఇష్టం. డ్రెస్సింగ్ రూమ్ లో స్ఫూర్తి పొందాలని వాళ్లు ముఖేష్ పాటలు లో గొంతుకలలో హమ్ చేసేవారు. అమెరికా పర్యటనలో వుండగా ముకేష్ కు గుండెనొప్పి వచ్చింది. డెట్రాయిట్ (మిచిగన్ రాష్ట్రం)లోని హెరిటల్ రూమ్ లో ముకే ష్ తన 53వ (27 ఆగస్టు 1976) ఏట అసువులు బాశారు. "ముకేష్ భయ్యాకు వచ్చిన మంచి పాటలు నాకు రాలేదు. ఆయన యెంత అదృష్టవంతుడో' అని కిషోర్ కుమార్ ఓ సందర్భంలో అన్నాడట. ముకేష్ అంటే రాజ్ కపూర్, రాజ్ కపూర్ అంటే ముకేష్ గా సాగింది వాళ్లిద్దరి అనుబంధం. అందుకే ముకేష్ మరణంతో, రాజకపూర్... 'నా గొంతు మూగవోయింది. నా ఆరో ప్రాణం గంగలో కలిసింది' అంటూ రోదించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# తొలి మహిళా కార్టూనిస్టు రాగతి పండరి

రాగతి పండరి పేరు చెబితే వెంటనే గుర్తుకు వచ్చేవి నవ్వు తెప్పించే కార్టూన్లే. ఆమె పేరు తెలియని సాహిత్య అభిమానులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. వ్యంగ్య చిత్రాలతో నవ్వించాలనే లక్ష్యంతో అన్ని అడ్డంకులను అధిగమించి జీవిత ఆశయం నెరవేరుకున్న అపురూప కళాకారిణి. సామాజిక అంశాలను ప్రతిబింబించే కార్టూన్లు గీస్తూ మన్ననలు, పురస్కారాలూ అందుకున్న కార్టూనిస్టు రాగతి పండరి. విధి వంచితయై, నాలుగడుగులు వేసి చుట్టూ ఉన్న ప్రపంచంలో స్వేచ్ఛగా తిరిగే భాగ్యానికి నోచుకోక పోయినా అన్నింటిని అవగాహన చేసుకొని హాస్యంలో రంగరించి లక్ష్యాన్ని చేరుకున్న ఘనత, అసమాన ప్రతిభ ఆమెకే సొంతం. రాగతి పండరి (జూలై 22, 1965 - 19 ఫిబ్రవరి, 2015) తెలుగు వ్యంగ్య చిత్రకారులలో రాశిలోనూ, వాసిలోనూ సమానమైన కీర్తి ప్రతిష్ఠలను ఆర్జించుకున్న ఏకైక మహిళా కార్టూనిస్టు. అంతే కాదు, అనతి కాలంలోనే తెలుగు వ్యంగ్య చిత్ర కళా రంగంలో ఎనలేని పేరు తెచ్చుకుని, ఆ రంగంలో అగ్రగణ్యులైన బాపు, జయదేవ్ ల సరసన నిలబడ గలిగిన స్థాయి చేరుకున్న గొప్పతనం ఆమెది. ఆ గొప్పతనం వెనక అకుంఠిత దీక్ష, అంకిత భావంతో కృషి, వ్యంగ్య చిత్ర కళ మీద ఎనలేని ప్రేమ, నిరంతర పరిశ్రమ ఉన్నాయి. దురదృష్ట వశాత్తూ, ఆమెకు చిన్నతంలో వచ్చిన పోలియో మూలంగా శారీరకంగా బలహీను రాలైనా, ఆ బలహీనతను అధిగమించి, మానసిక ఒత్తిడిని అతిక్రమించి, తనకు ఇష్టమైన కళకే అంకితమై, కార్టూన్లు గీసి అందరి మన్ననలు పొందారు. ఆమె కార్టూనులో ఏ మూల వెదికినా తేట తెలుగు దనమే, ఏ చోట స్పృశించినా తేనెల తెలుగు మాటలే దర్శనం ఇస్తాయి. పండగలు, పబ్బాలు, అల్లుళ్ళు, ఆడ పడుచులు, దొంగలు, పోలీసులు, ఆఫీసులు, పార్కులూ, ఆమె తాకని విషయం లేదు, లాగని తీగ లేదు, నడవని డొంక లేదు. తెలుగు వ్యంగ్య చిత్ర రంగంలో అనేక వ్యంగ్యచిత్ర ధారా వాహికలు వార పత్రికలలో నిర్వహించిన ఘనత ఆమెదే. పన్నెండు వేలకు పైగా కార్టూన్లు వేసిన ఏకైక మహిళగా ఆమె గుర్తింపు పొందారు. రాగతి పండరి 1965 సంవత్సరం జూలై 22 న విశాఖ పట్టణంలో రాగతి గోవిందరావు, శాంతకుమారి దంపతులకు జన్మించారు. చదువు ఇంటి వద్దనే కొనసాగింది. అతి చిన్న వయసులోనే పోలియో వచ్చి, శారీరక లోపం ఏర్పడినా, పట్టుదల, ధైర్యం కలిగి జీవితాన్ని ఆత్మ విశ్వాసంతో, కఠోర పరిశ్రమతో ఎదుర్కొని, కార్టూన్ రంగంలో అగ్రగణ్యుల సరసన చేరారు. ఆమె తన వ్యంగ్య చిత్ర ప్రస్థానాన్ని 1973లో తన 8వ ఏటనే మొదలు పెట్టారు. బాల్యంలోనే వ్యంగ్య చిత్రాలు ప్రచురణ ప్రారంభ మయ్యింది. 1980-1990 దశకాల మధ్య కొన్ని వేల వ్యంగ్య చిత్రాలను శరపరంపరగా చిత్రించారు. పాఠకుల మనసులను దోచుకున్నారు. అన్ని ప్రముఖ వార, మాస పత్రికలలో ఈమె కార్టూన్లు ప్రచురించ బడ్డాయి. పండుగల సందర్భాలలో పత్రికల సంపాదకులు ఆమె కార్టూన్లను కోరుకుని, అడిగి తెప్పించుకుని తమతమ పత్రికలలో ప్రచురించేవారు. రాగతి పండరి ఆలోచన వచ్చిందే తడవుగా కాగితంపై పెన్సిల్‌తో గీతలు కూడా గీసు కోకుండా నేరుగా స్కెచ్ పెన్నుతోనే కార్టూన్ వేసే వారు. ఆ క్రమంలో ఐదు పది నిమిషాల స్వల్ప వ్యవధి లోనే కార్టూన్ గీసే విభిన్నమైన శైలి ఆమెది. జయదేవ్ గురువుగా భావించి ఆయన శైలిలో కొద్దిరోజుల పాటు కార్టూన్లు వేసినా, వేగంగా తనదంటూ ఓ ప్రత్యేకమైన శైలిని ఏర్పరుచుకుని ఆమె గీత చూడగానే గుర్తుపట్టేలా శైలిని ఏర్పరుచు కున్నారు. రాగతి పండరి కార్టూన్లలో ఆడవారిని గయ్యాళి భార్య గానో, అత్త గానో మాత్రమే కాకుండా, అనేక ఇతర పాత్రలను, సృష్టించి, చూపించారు. కుదురైన చక్కటి చిత్రీకరణ, గుండ్రటి చేతివ్రాత, తేట తెలుగులో సంభాషణలు ఆమె వ్యంగ్య చిత్రాల ప్రత్యేకత. తెలుగు వ్యంగ్య చిత్రరంగంలో అనేక వ్యంగ్యచిత్ర ధారావాహికలు వార పత్రికలలో నిర్వహించిన ఘనత ఆమెది. సమకాలీన వ్యంగ్య చిత్రాకారులలో, వార్తా పత్రికలలో పనిచేస్తూ ఉన్న కార్టూనిస్టులను మినహాయిస్తే, రాజకీయ వ్యంగ్య చిత్రాలు వేసే ఏకైక ఫ్రీలాన్స్ కార్టూనిస్టు ఆమె. 'రాజకీయ చెదరంగం' అన్న పేరుతో ఒక దశాబ్దం పైగా రాజకీయ వ్యంగ్య చిత్రాలను ఆంధ్రభూమి వారపత్రికలో ప్రచురించబడటం తనకెంతో ఆనందం కలిగించిందని ఆమె చెపుతుండే వారు. ఆమె వ్యంగ్య చిత్రాలు హాస్యం ప్రధానంగా, ఆకర్షణీయంగా ఉండి, మానవ ప్రవృత్తిలో ఉన్న ద్వంద్వ అలోచానా విధానం, సాంఘిక దురాచారాల పట్ల విమర్శల తో కూడి పాఠకులను నవ్వులలో ముంచెత్తటమే కాకుండా, ఆలోచించటానికి కూడా ఉద్యుక్తులను చేస్తాయి. 2001



సంవత్సరం ఉగాది పురస్కారం ఆంధ్ర ప్రదేశ్ అప్పటి గవర్నర్ సి.రంగరాజన్ చేతుల మీదుగా అందుకున్నారు. రాగతి పండరి కార్టూన్ సామ్రాజ్యాన్ని మొత్తం తన కైవసం చేసుకున్న ఏకైక మహిళ కార్టూనిస్టుగా పేరు ప్రఖ్యాతుల నార్జించారని ఆమె గురు తుల్యులు కార్టూనిస్టు జయదేవ్, వ్యాఖ్యానించారు. కాలక్రమేణా, తనకంటూ స్వంత శైలి ఏర్పరుచుకుని, చాలామంది మగ తెలుగు కార్టూనిస్టులు, వృత్తిపరంగా అసూయ పడేలా దూసుకు వచ్చిన ఒకే ఒక మహిళా కార్టూనిస్టుగా కార్టూనిస్టు రామకృష్ణ అభివర్ణించారు. కార్టూన్ల సాధనలో మొదట్లో తాను గీసిన చిత్రాలను చెన్నైలో నివసించే కార్టూనిస్టు జయదేవ్‌కు పండరి పంపితే మెచ్చుకోవడమే కాకుండా, ఆయన జవాబు రాస్తూ, కార్టూన్లను అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. స్వయంగా విశాఖపట్నం వచ్చి తన శిష్యురాలిని అభినందించారు.. బాపు అంతటి గొప్ప చిత్రకారుడు రచన మాస పత్రికలో 2005లో ప్రచురించిన వినాయక చవితి కార్టూన్ మెచ్చుకొంటూ లేఖ రాసి, పండరి కార్టూన్‌కు బాపు బొమ్మ గీయడం విశేషం. 2015 ఫిబ్రవరి 19న విశాఖపట్టణంలో ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధితో కన్ను మూశారు. ఆమె కోరిక ప్రకారం కుటుంబ సభ్యులు ఆమె అవయవాలను సావిత్రిబాయి పూలే మెమోరియల్ ట్రస్ట్ ద్వారా దానం చేశారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

## కరాటే మాస్టర్ సలాంకు, మాస్టర్ ఇస్మాయిల్ బృందం ఆహ్వానం




**మహేశ్వరం, జులై 21 (నినాదం న్యూస్)**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మక్తల్‌కు చెందిన మాస్టర్ సలాం, మాస్టర్ ఇస్మాయిల్‌కు బృందం మర్యాదపూర్వకంగా కలిసి 2024 వచ్చే నెల ఆగస్టు 11న కల్వకుర్తిలో నిర్వహించబో యేటటువంటి జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీలకు రావాలని ఆహ్వానించారు. మాస్టర్ సలాం, సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా హాజరవుతా నన్నారు. కరాటే బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాస్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఈ చాంపియన్ షిప్ పోటీలకు మన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి పెద్దమొత్తంలో తప్పకుండా సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ అంబ్రేష్, మాస్టర్, కరాటే కిరణ్ నాయక్, మాస్టర్ మోసిన్,కరాటే ఆర్గనైజింగ్ టీం సభ్యులు రవి నాయక్, రమేష్ నాయక్, పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - జటావత్ అమర్ సింగ్ నాయక్



**మహేశ్వరం, జులై 21 (నినాదం న్యూస్)**
వ్యవసాయ రంగ సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గ్రామపంచాయతీ మైసిగండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటావత్ అమర్ సింగ్ నాయక్ అన్నారు. ఆదివారం మైసిగండి తండాలో జర్నలిస్టు సింగ్‌తో ఆయన మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. దేశ చరిత్రలోనే రైతు రుణమాఫీ చరిత్ర పుటల్లో లిఖించాల్సిన విషయమని, ఇలాంటి సహెరీసేతమైన నిర్ణయం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్టీ నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దారుణంగా ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రైతులకు రుణమాఫీ చేసి, వారికి వెన్నెముకగా నిలిచారని అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. అలాగే అభివృద్ధి ప్రదాత, ప్రజా సంక్షేమ సారథి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నేతృత్వంలో కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

### – కేతావత్ రెడ్డి నాయక్



**మహేశ్వరం, జులై 21 (నినాదం న్యూస్)**
పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ రెడ్డి నాయక్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా రాజు నాయక్ పూజారి ఆధ్వర్యంలో జగదంబ భవాని సత్ సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదంతో రామ్ రావ్ బాపు మహారాజ్ జయంతి వేడుకలు సందర్భంగా పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో చెట్లు నాటి నీరు పోశారు. అందరూ భాగస్వామ్యాలు గా చేపట్టిన కార్యక్ర మానికి నాయకులు పెద్దలు ముఖ్యఅతిథిగా విచ్చేసి మొక్కలు నాటాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరు బాధ్యతా యుతంగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అందరి సహకారంతోనే చెట్లు నాటి విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాకుండా.. బాధ్యతగా వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జటావత్ అమర్ సింగ్ నాయక్, రాందాస్ నాయక్, జే. పాండు నాయక్, భోని శంకర్, కార్ భారీ శివ, కనుభా మహారాజ్ పూజారి సృజన్ రామావత్, పెద్దలు నాయకులు అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆధ్యాత్మికతను నిత్యజీవితంలో అలవర్చుకోవాలి : కె.ఎల్. రెడ్డి

**మహేశ్వరం, జులై 21(నినాదం న్యూస్)**
నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచనలకు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకొని భగవంతునికి చేరువ కావాలని మహేశ్వరం మండలం మంకాలమ్మ తల్లి బోనాల జాతర అమ్మవారి ఆలయం వద్ద మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ కె.ఎల్. రెడ్డి అన్నారు. మంకాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ కె ఎల్ ఆర్,ఆలయ చైర్మన్ కుమార్, పార్టీ నాయకులు కాకి ఈశ్వర్, రాజు నాయక్, శివ, రఘుపతి, కూన యాదయ్య, శ్రీను, రాకేష్, తీగల అనిత రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇన్ చార్జ్ కెఎల్ఆర్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఆధ్యాత్మికతకు చేరువ కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆలయ అభివృద్ధి అమ్మవారికి భక్తులకు చేరువ చేయడానికి భక్తి పరమైన కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు సహకారాలు అందజేయడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమంలో ప్రజలందరూ భక్తిని అలవర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ప్రపంచ దేశాలు పేరు ప్రఖ్యాతి గాంచిన అమ్మవారి, భక్తులు అమ్మవారి కృపతో చేరువ కావాలని కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులందరూ సామాజిక సేవతో ప్రశాంతత లభిస్తుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ దినదిన అభివృద్ధి కావాలని సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ప్రశాంతత వాతావరణంలో భక్తులు అమ్మవారి దర్శనం ప్రతి బాధ్యతగా జాతర సాగుతుందన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. భక్తులందరూ అత్యంత వైభవంగా పూజా కార్యక్రమాల్లో అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకోవాలన్నారు. నిత్యం పూజా కార్యక్రమాలు పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిత్యం జరుగుచున్న వియన్నారు. స్థానికులు నాయకులు భక్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.









# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**కుత్బుల్లాపూర్, జులై 21 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో దేవాలయాలలో గురు పౌర్ణమి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. నియోజకవర్గంలో జరిగిన గురుపౌర్ణమి వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేకి వివేకానందు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా 130-సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్, భాగ్యలక్ష్మి కాలనీలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే హాజరై సద్గురు సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి ప్రవర్తన, నడవడిక మంచిగా ఉండాలంటే మంచి గురువు సాంగత్యం ఉండాలన్నారు. మన మంచి కోరి సన్మార్గాన్ని చూపే ప్రతి వ్యక్తి గురువుతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, వేడుకల నిర్వాహకులు పోలీస్ భాస్కర్ రెడ్డి, భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షులు సాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, జయరామ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కుంటి మల్లేష్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, రఘు, గంగారం, దుర్గారావు, శ్రీనివాసరాజు, కోటేశ్వరరావు, అడప శేషు, శాంతం రాయ్, నరేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, నరేందర్ గౌడ్ స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**గురు పౌర్ణమి వేడుకల్లో కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్, జులై 21 (నినాదం న్యూస్)**
గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ సుభాష్ నగర్, మహాదేవపురం, ఐడీపీఎల్‌లోని శ్రీ సాయిబాబా ఆలయాలలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు.

**మహంకాళి అమ్మవారి సన్నిధిలో కార్పొరేటర్ క్యానం**

**మల్కాజిగిరి, జులై 21(నినాదం న్యూస్)**
సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి బోనాలు సందర్భంగా ఆలయంలో ఆదివారం వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, నాయకులతో కలిసి మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి సురేష్ గోపాల్, శ్రీకాంత్ యాదవ్, మహేష్, నరేందర్, శివ, సాయి పాల్గొన్నారు.

**గురుపౌర్ణమి వేడుకల్లో కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జులై 21 (నినాదం న్యూస్)**
నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో జరిగిన గురుపౌర్ణమి వేడుకలలో కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి హాజరై సాయి నాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ గ్రామంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కులను హనుమంత రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాయి బాబా చిత్రపటాన్నీ హన్మంత్ రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఎంఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరధిలోని రాజీవ్ గృహ కల్పలో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయంలో కొలను హనుమంత రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా 130 డివిజన్ సుభాష్ నగర్ డివిజన్ పరధిలో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, నాగి రెడ్డి, హరి కిరణ్ పటేల్, భాస్కర్ రెడ్డి, పాల్గొన్నారు.

# బలహీనపడ్డ బిజెపి

**- రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషించాలి**

**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్**



**మల్కాజిగిరి, జులై 21(నినాదం న్యూస్)**
2024 సార్వత్రిక ఎన్నికల లోబిజెపి బలహీన పడిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ అన్నారు. సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశంను ఆదివారం కమలానగర్ లోని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ పాల్గొని మాట్లాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల లోబిజెపి బలహీన పడిందని అన్నారు. సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయటానికి అవసరమైన సీట్లు ఈసారి బిజెపికి రాలేదన్నారు. అదేవిధంగా ఇండియా కూటమిబలపడిందని పార్లమెంట్లో ఎన్డీఏ కూటమిని ధీటుగా ఎదుర్కొనే ప్రతిపక్ష హోదా పొందిందని, ఈసారి బిజెపి కి సీట్లు తగ్గడానికి కారణం దళితులలో ఎస్టీలలో 63 జనరల్ సీట్లలో ఓడిపోయింది అని చెప్పారు. రైతాంగం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో బీజేపీ ఓటమిపాలైందన్నారు. గతంతో పోలిస్తే బిజెపి నార్త్‌లో కొంచెం బలహీనపడి సౌత్‌లో బలం పెంచుకుందని చెప్పారు. మన పార్టీ ఎన్నికల కర్తవ్యంగా బీజేపీని బలహీనపచ్చటం ఓడించటం ఇది జరగాలంటే ఉధృతమైన పోరాటాలు జరగకుండా, మతోన్మాద బిజెపిని ఓడించలేమని, ఈ సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మూడోసారి అధికారంలోకి రావటానికి కారణం ముఖ్యంగా రాజ్యాంగ సంస్థలని ప్రభుత్వ సంస్థలు గా మార్చుకొని బిజెపికి ఆయుధాలుగా వాడుకుంటున్నారు. ఈడి సిబిఐ వీళ్ళని ఉపయోగించి జైల్లో పెడుతున్నార న్నారు. ఎలక్షన్ కమిషన్ కూడా బిజెపి ఎలా చెబితే అలా ఆడుతున్న పరిస్థితి అదేవిధంగా మీడియా మొత్తంగా బిజెపి అనుకూలంగా ప్రతిపక్షాల కువ్యతిరేకంగా లేని వార్తలు సృష్టించి ప్రజలు నమ్మే విధంగా ఒకటికి పదిసార్లు ప్రచారం చేస్తున్నాయన్నారు. ఎగ్జిట్ పోల్స్ కూడా బిజెపికి 400 పైన సీట్లు వస్తాయని అన్ని నేషనల్ మీడియా ప్రచురించాయని అన్నారు. రాష్ట్రంలో సిపిఎం పార్టీగా ప్రతిపక్ష పాత్ర పోషించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోమటి రవి, ఎం వినోదం, ఏఅశోక్, సిహెచ్ కృష్ణారావు, జిల్లా కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు, ఫ్రాక్షన్ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

# అక్కమహాదేవి గుహలను సందర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**మహేశ్వరం, జులై 21 (నినాదం న్యూస్)**
ఆకట్టుకున్న అక్కమహాదేవి గుహలు నల్లమల పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని నల్లమల ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం ప్రణాళిక అమలు చేయాలని పాతాళ గంగ నుండి బోటింగ్ ద్వారా దట్టమైన అడవులు, ఎత్తైన కొండలు, కృష్ణానది అందాలను వీక్షిస్తూ గుహల సమీప ప్రదేశానికి సందర్శించారు. నల్లమల అడవుల్లో అతి విశాలమైన రాతి గుహల్లో సుదీర్ఘకాలం తపస్సు చేసిన 12వ శతాబ్దపు కర్నాటకలోని వీర శైవ భక్తి ఉద్యమంలో ప్రముఖురాలు, తత్వవేత్త అక్కమహాదేవి విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. గురు పౌర్ణమి పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఆకట్టుకునే జలపాతాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు కనువిందు చేసే ప్రకృతి అందాలెన్నో ఉన్నాయని చెప్పారు. సహజ సిద్ధంగా ఏర్పడిన అక్క మహాదేవి గుహలు పర్యాటకులకు ఎంతో ఆకట్టుకుంటుం దన్నారు. గుహల ప్రవేశద్వారం పై ఉన్న సహజ శిలాతోరణం అద్భుతం అమోఘం అపూర్వం అనంతం కొన్నాళ్ల ఈ గుహలో తపస్సు చేసిన తర్వాత శివ భక్తురాలైన అక్కమహాదేవి ఈ గుహలకు సమీపంలోని కదలి వనంలో ఆ శ్రీశైల మల్లికార్జునకి అంకితమై అయినట్లు చారిత్రక ఆధారాల వల్ల తెలుస్తుందంటున్న ఎమ్మెల్యే పేర్కొన్నారు. నల్లమల ప్రాంతం అటవీ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంలో భాగంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మంత్రులు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి ఇటీవల నల్లమల అటవీలోని వివిధ ప్రాంతంలను సందర్శించారని గుర్తు చేశారు. మౌలిక సదుపాయాలను కల్పించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం దశలవారీగా చర్య చేపట్టనున్నట్లు తెలుపుతున్న ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలి

**- యూరో కిడ్స్ ది ప్రి స్కూల్ ప్రారంభించిన ఎంపీ ఈటెల రాజేందర్**

**కుత్బుల్లాపూర్, జులై 21 (నినాదం న్యూస్)**
ప్రీ స్కూల్స్ యాజమాన్యాలు తమ పాఠశాలలకు వచ్చే చిన్నారులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు పాటిస్తూ ఆటపాటలతో విద్యపై ఆసక్తి పెంపొందించేలా విద్యను అందించాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి రంగారెడ్డి రెడ్డి నగర్‌లో వినోద్ జాదవ్ నూతనంగా ఏర్పాటు చేసిన యూరో కిడ్స్ ది ప్రి స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్య చిన్నారులకు తల్లి ఒడి వంటిదని ఆ వయసులోని చిన్నారులు పాఠశాలలకు భయంతో కాకుండా ఇష్టముతో పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు, యాజమాన్యం ప్రోత్సహించాలని సూచించారు. ప్రీ స్కూల్స్ లో అమ్మ ప్రేమను, తండ్రిలాలనను అందించేలా చూడాలని ఎంపీ వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్శేఖర్ గౌడ్, నందనం దివాకర్, గిరివర్ధన్ రెడ్డి,జె.కె శేఖర్ యాదవ్,మాణిక్ రెడ్డి, గరిగే శేఖర్,డివిజన్ అధ్యక్షులు పరుశ వేణు, సతీష్, శ్రీనివాస్ గౌడ్, నార్లకంటి దుర్గయ్య,సాయిలు, నాగదీప్ గౌడ్, మహేష్, వర్మ,ఈశ్వర్, శ్రవణ్,శివ, శ్యామ్,హర్ష తదితరులు పాల్గొన్నారు.






## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో నరేష్ రాజ్‌కు చోటు



**కొడంగల్ జులై 21 నినాదం న్యూస్**
నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ డివి. నరేష్ రాజు గురుపూజోత్సవంలో భాగంగా ఘనంగా వ్యాస్య మహర్షి జయంతి నిర్వహించారు. గురు పూజోత్సవం పురస్కరించుకొని ఆన్‌లైన్‌లో ఆదివారం వండర్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించారు. అలాగే వర్తి వెల్ నెస్ ఫౌండేషన్ వారిచే విశ్వ రత్న అవార్డు అందుకున్నారు. నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివి. నరేష్ రాజు, ఉన్నతమైన చదువులు చదివిన తనకు ఉన్నతమైన చదువులు అందిస్తున్న ఏకైక పాఠశాల ప్రిన్సిపాల్ అని ఈ అవార్డు అందజేశారని డివి నరేష్ రాజ్ తెలిపారు. ఈ అవార్డులు సర్టిఫికెట్లు మొమెంటోలు తల్లిదండ్రులే మొదటి గురువులు అని వారి చేత అవార్డులు అందుకొని వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈసందర్భంగా తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు, మిత్రులు,శ్రేయోభిలాషులు, అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏం సాధించారని సంబరాలు

### - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్



**కొడంగల్ జులై 21 నినాదం న్యూస్**
ఏం సాధించారని రుణమాఫీ సంబురాలు చేసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ కొడంగల్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్ ప్రశ్నించారు. ఆదివారం ఆయన కొడంగల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రుణమాఫీ చేశామంటూ కాంగ్రెస్ సంబురాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రభీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా? రుణమాఫీలో కోత పెట్టి.. రైతులను మోసం చేసినందుకా? పంట నష్టపరిహా రం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా? అని నిలదీశారు. గత ఎన్నికల్లో రూ.2 లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కొర్రీల మీద కొర్రీలు పెడుతూ. కొంతమందికే రుణమాఫీ చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్బిసి) లెక్కల ప్రకారం రాష్ట్రంలో రైతులు తీసుకున్న రుణాల మొత్తం రూ.64 వేల కోట్లకు పై మాటే అని అన్నారు. అందులో 10వ వంతు మాత్రమే చెల్లించి సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఖరీఫ్, రబీ సీజన్ లో రైతులకు చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టి.. ఆ డబ్బులో కొంత భాగాన్ని రుణమాఫీకి మళ్లించి.. రైతులకు మేలు చేసినట్లు ఫోజు కొడతారా? అని ప్రశ్నించారు. ఎన్నికల హామీ మేరకు రైతులకు కొత్తరుణాలు మంజూరు చేయించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే రుణమాఫీ డ్రామాలు తెరపైకి తెచ్చారని మండిపడ్డారు.

## రైతు బీమాకు దరఖాస్తులు

**కొడంగల్ జులై 21 నినాదం న్యూస్**
కొత్తగా భూమి పట్టా పుస్తకాలు పొందిన రైతులు రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని బొంరాస్ పేట్ మండల వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. పట్టా పుస్తకాలు పొందిన కూడా ఇప్పటికీ దరఖాస్తు చేసుకోలేని వారు కూడా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు, ఆధార్, నామిని వంటివి మార్పులు చేసుకోవాలనుకుంటే వారు దరఖాస్తులు చేసుకోవచ్చు అని సూచించారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు లు తీసుకుని ఏఈఓలను సంప్రదించాలనీ సూచించారు. దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 30 చివరి తేదీ అని తెలిపారు.

## ఏవోగా శఫియోద్దీన్ బాధ్యతలు



**చేవెళ్ల జులై 21 (నినాదం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అడ్మినిస్ట్రేషన్ అధికారిగా మహమ్మద్ శఫియోద్దీన్ ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా ఆరోగ్యశాఖ డిఎంహెచ్వో ఏఓగా పనిచేసిన అధికారి ఇతర ప్రాంతానికి బదిలీపై వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా విధులు నిర్వహించిన మహమ్మద్ శపియోద్దీన్ బదిలీపై రంగారెడ్డి జిల్లాకు విచ్చేశారు. శనివారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావ్, వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. శఫియోద్దీన్ ఉమ్మడి మహబూబ్నగర్, మెదక్, నల్లగొండ జిల్లాలో సేవలందించారు. రంగారెడ్డి జిల్లాలో కొంత కాలం పనిచేశారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడారు. తాను అందరికి అందుబాటులో ఉండి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

**మహేశ్వరం, జులై 21 (నినాదం న్యూస్)**
గురు పూర్ణిమ సందర్భంగా కల్వకుర్తి పట్టణ బిజెపి ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణం శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో రిటైర్మెంట్ అయిన లెక్చరర్లు, ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ సందర్భంగా సన్మానం చేసి శాలువలతో సత్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గుర్రాల రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ గురువు సమస్త మానవాళికి మేలు చేసి సమాజాన్ని ముందుకు నడిపే గొప్ప శక్తిగా వర్ణించారు. ఈ కార్యక్ర మంలో రిటైర్డ్ లెక్చరర్లు, ఉపాధ్యాయులు బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ జిల్లా కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి వివేకానంద గన్నోజు బాబీదేవ్ చందు ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.



నినాదం

సోమవారం | తెలంగాణ
22 జూలై 2024
www.ninadam.co.in



## సాయిబాబా సన్నిధిలో మంత్రి సీతక్క

**కూకట్ పల్లి, జూలై 21 (నినాదం న్యూస్) :**
గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసిరి అనసూయ (సీతక్క) హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యనగరం కాలనీ సాయిబాబా ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి తన జీవితంలో గురువు సూచనలు చాలా ముఖ్యం అన్నారు. షిరిడి సాయిబాబా ఈ సమాజానికి గురువు అని కొనియాడారు. ఆయన చూపిన మార్గం సమాజంలో ఒకరిపై ఒకరు ప్రేమానురాగాలను కలిగించేదిగా ఉందన్నారు. అలాంటి సమాజం ఏర్పడినప్పుడు దేశం సుఖసంతోషాలతో విలసిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, హఫీజ్ పేట్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, నల్ల సంజీవరెడ్డి, బాలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, సాయిబాబా, హరిప్రసాద్, రామాంజ నేయరెడ్డి, నందమూరి ప్రసాద్, రాజేష్, జీవీ.రెడ్డి, కృష్ణవేణి, శ్రీదేవి, శిరీష, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో వైభవంగా గురుపౌర్ణమి

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి**

**కూకట్ పల్లి, జూలై 21 (నినాదం న్యూస్) :**



గురు పౌర్ణమినీ పురస్కరించుకొని కూకట్ పల్లిలోని పలు సాయిబాబా దేవాలయాలలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ లో సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ సాధు ప్రతాపరెడ్డి, తిరుమల దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండే బాబాను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. వేద మంత్రోత్సవాల మధ్య అర్చనలు స్వామివారికి హారతులు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు బాలాజీ నగర్ సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని బాబాను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్, పి నాగిరెడ్డి, మోహిజ్, వేణు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పుష్ప రెడ్డి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్ పుత్, రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గున్నాల అనిల్ రెడ్డి, మేకల మైఖేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల భీమ్ రావు, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, అరవింద్ రెడ్డి, చున్ను పాషా, అక్బర్, బచ్చు మల్లి, అప్పారావు, శివ చౌదరి, నజీర్, శంకరయ్య, వేణుగోపాల్, కిట్టయ్య, శ్రీకాంత్ రెడ్డి, రాము గణేష్,, బలవంత్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, మోహన్, కోటేశ్వరరావు లక్ష్మీనారాయణ, ఐస్ క్రీమ్ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గురు పూర్ణిమ వేడుకల్లో మేయర్ కోలన్ నీలా గోపాల్

**కుత్బుల్లాపూర్, జులై 21 (నినాదం న్యూస్)**



గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి శ్రీనివాసనగర్ కాలనీ, మధురా నగర్ ఆర్చ్ వద్ద శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం, ప్రగతినగర్ ఎన్ఆర్ఐ కాలనీలో ప్రగతీనగర్ సీనియర్ సిటిజన్ కల్చరల్ అసోసియేషన్ సభ్యుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గురు పూర్ణిమ వేడుకలలో పాల్గొని సాయినథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో గురువులను పూజించుకోవాలని సూచించారు. సాయి బాబా కృప ప్రజలందరిపై ఎల్లపుడూ ఉండాలని అందరికీ గురు పూర్ణిమ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవుల పావని జగన్ యాదవ్,పైడి మాధవి,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు సాంబశివ రెడ్డి,సీనియర్ సిటిజన్స్, ఆలయ కమిటీ సభ్యులు,వారి కుటుంబ సభ్యులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో -కారు ఢీ

**- ఒకరు మృతి**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 21 ( నినాదం న్యూస్)**
చింతకాని మండలం జగన్నాథపురం గ్రామం వద్ద ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిపై ఆదివారం ఆటో కారు ఢీ కొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతిచెందారు. ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చింతకాని ఎస్సై నాగుల మీరా పోలీస్ సిబ్బందితో కలిసి స్థానిక ప్రజలు సహకారం తో వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కారు బోనకల్ నుంచి ఖమ్మం వస్తుంది, ఆటో ఖమ్మం నుంచి ఆంధ్రప్రదేశ్లో ఉన్న కన్నేవీడు గ్రామం వెళుతున్న నేపథ్యంలో చింతకాని మండలం జగన్నాథపురం గ్రామం వద్ద ప్రమాదం జరిగింది, విషయం తెలుసుకున్న ఎస్సై నాగుల మీరా హుటాహుటిన అక్కడికి చేరుకొని క్షతగాత్రులను ఆటోలు, పోలీస్ వాహనం ద్వారా ఎస్సై నాగుల మీరా తానే స్వయంగా దగ్గరుండి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

## నిజాంపేట్‌లో రామ్ రామ్ మహారాజ్ జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూలై 21 (నినాదం న్యూస్)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బంజారా సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో బంజారా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వంశస్థులు మహాతపస్వి నిత్య బ్రహ్మచారి సేవలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడిచిన రామ్ రామ్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బంజారా కవి డాక్టర్ ఎస్పీ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై రామ్ రామ్ మహారాజ్‌కు ఘనంగా పూజలు నిర్వహించి బోగ్ బండారు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, 20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రనాయక్, ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్, రంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు స్వామి నాయక్, పాండు నాయక్, జాదవ్, క్యాషియర్ నినావత్ పాండు నాయక్, క్యాషియర్, బంజారా సేవా సంఘం ప్రచార కమిటీ అధ్యక్షులు గోపాల్ నాయక్, ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రవి నాయక్, తుకారాం నాయక్,సభావాత్ బాలాజీ నాయక్, మూడవత్ సోమ్లా రవి నాయక్, స్వామి, రాజు నాయక్, రవి నాయక్ లక్ష్మణ్ శంకర్ నాయక్, సత్యనారాయణ నాయక్, బంజారా సేవా సంఘం కమిటీ కార్యవర్గ సభ్యులు బంజారా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి జయంతి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జలదిగ్బంధంలో పినపాక

- జల ముంపులో సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులు
- నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి
- ఇళ్లు కూలి నిరాశలుగా మారిన పేద ప్రజలు



**మణుగూరు జూలై 21ట నినాదం న్యూస్) :**
పినపాక నియోజకవర్గంలో ఏడు మండలాల్లో జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గత వారం రోజుల నుంచి ఎడతెరపిలేని భారీ వర్షాలతో ప్రజాజీవనం అస్తవ్యస్తమైపోయింది. ఎక్కడ చూసినా వరదలు వాగులు పొంగి భయానక వాతావరణం నెలకొంది. కనీసం 150 గ్రాములు వరద ముంపులో చిక్కుకొని రహదారులు బంద్ అయి జనసంచారం నిలిచిపోయింది. ముఖ్యంగా కరకగూడెం పినపాక మణుగూరు అశ్వాపురం బూర్గంపాడు మండలాలు వరద ముంపులో చిక్కుకొని బిక్కుబిక్కు మంటూ కాలం గడుపుతున్నారు. పినపాక కరక గూడెం మండలంలోని అనుసంధానం చేసే రాళ్లవాగు పొంగిపొల్లడంతో పంట పొలాలు మొత్తం జలమయంగా మారింది. అలాగే పినపాక మండలంలో గోదావరి ఉపనదిగా ఉన్న పెద్ద వాగు పొంగిపోవడంతో వందల ఎకరాల్లో పంట పొలాలు ముంపు గురయ్యా రైతుల ఆందోళనలో ఉన్నారు. అలాగే మణుగూరు మండలానికి చుట్టుపక్కల ఉన్న వాగులు పొంగి సుందరయ్య నగర్ వినాయక నగర్ శివలింగాపురం దగ్గర గ్రామాల్లో వరదనీరు క్రమక్రమంగా ఇళ్లల్లోకి చేరుతుంది. సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లోకి భారీగా వరద నీరు రావడంతో సింగరేణి అధికారులు చేతులెత్తేశారు. ఆ నీరుని కరెంటు మోటార్ల ద్వారా ఎత్తిపోసేందుకు కూడా అవకాశం లేని విధంగా పెద్ద ఎత్తులో వరద నీరు సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లోకి చేరింది. దీంతో కొన్ని లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది అలాగే ఓపెన్ కాస్ట్ గనుల్లో మట్టి వెలికలు తీసే పనులు కూడా పూర్తిగా నిలిచిపోవడంతో సింగరేణి మొత్తం స్తంభించింది. వర్షం భారీగా కురుస్తూ గంటగంటకు పెరగడంతో అన్ని వాగులు గొర్రెలు పొంగిపొర్లుతున్నాయి. ముఖ్యంగా గోదావరి ఉధృత పెరగడంతో గోదావరి ఉపనదులైన పెద్దబాబు ఎదురు పోటు వేసి ఏడుల బయ్యారం చింతల బయ్యారం వెంకటరావుపేట భూపతిరావుపేట టీ కొత్తగూడెం తదితర గ్రామాల్లోకి గోదావరి వరద నీరు క్రమక్రమంగా వచ్చి చేరుతుంది. అలాగే అశ్వాపురం మండలంలో గొందిగూడెం తుమ్మలచెరువు పొంగిపొరడంతో వేల ఎకరాల్లో పంట పొలాలు ముంపు గురయ్యాయి. మరో పక్క నుంచి అమ్మగారి పెల్లి కుమ్మరిగూడెం గోదావరి పరివాహక ప్రాంతాల్లో గోదావరి వరదనీరు ఉధృత పెరిగి ఒడ్డు ఎక్కి ప్రవహించే పరిస్థితి ఏర్పడింది. దీంతో అశ్వాపురం మండలం గోదావరి పరివాహ ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని పోలీసు రెవెన్యూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఎగువన కురిసిన వర్షాలకు గోదావరి గంట గంటకి పెరగడంతో మొదటి ప్రమాద



హెచ్చరిక చేరుకుంది. దీంతో అన్ని శాఖల అధికారులు వరద బాధితుల నుంచి ప్రజలను రక్షించేందుకు నిర్విరామంగా అధికారులు శ్రమిస్తున్నారు. అలాగే బూర్గంపాడు మండలంలో చుట్టూ గోదావరి ఆవరించి ఉండటంతో రెడ్డిపాలెం దగ్గర గోదావరి పొంగి బూర్గంపాడు సారపాక మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. వర్షాలు అదుపులోకి రాకపోవడంతో అన్ని మండలాల్లో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ప్రాణాల అరిచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ కాలం గడుపుతున్నారు. ఒకపక్క గోదావరి మరోపక్క ఉపనదులు వాగులు వంకలు పొంగి పొరడంతో పినపాక నియోజకవర్గంలో ప్రజాజీవని స్తంభించిపోయింది. ఎక్కడికి ఎక్కడికి గోదావరి పరివాహక ప్రాంతాల్లో పోలీసులు రెవెన్యూ అధికారులు గస్తీ కాస్తున్నారు. హెచ్చరికలు జారీ చేస్తూ నదిలోకి వెళ్ళొద్దని చాపల కోసం వెళ్ళొద్దని పోలీస్ శాఖ తీవ్రంగా శ్రమిస్తుంది.



## వర్ధన్నపేట ఆరోగ్య కేంద్రంలో గర్భిణుల ఆరోగ్య పరిస్థితిపై సమీక్ష

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 21 (నినాదం న్యూస్)**
వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ ఆదేశాలతో వర్ధన్నపేట డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ గోపాలరావు సామాజిక ఆరోగ్య కేంద్రం వర్ధన్నపేటలలో పర్యవేక్షించి గర్భిణీ స్త్రీల, వివిధ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిస్థితి పై సమీక్షించి తగు సూచనలు చేశారు. జిల్లాలో నిరంతరం వర్షము రావడం వలన ప్రజల ఆరోగ్య స్థితిపై ప్రాథమిక ఆరోగ్య, వైద్యాధికారులు పల్లెదావఖాన వైద్యాధికారులతో సమన్వయ పరచుకుని జిల్లాలో ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీకి సేవలందిస్తూ వారి ఎక్స్పెక్టేషన్ డేటా డెలివరీ క్యాలెండర్ ద్వారా గుర్తించి 102 వాహనం ద్వారా ప్రభుత్వ దావఖానాల లో చేర్పించి గర్భిణీ స్త్రీలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిరంతరము సేవలందించాలని ఆదేశించారు. మాతా, శిశు సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి వారికి మూడు పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి అందించవలసిన ధనుర్వాతా టీకా, ఐరన్ పోలిక్ యాసిడ్ గోళీలు, వివిధ పరీక్షలు నిర్వహించి తగు సేవలు అందించి వైద్యాధికారిచే పరీక్షలు నిర్వహించి వారిని మానసికంగా సిద్ధం చేసి 102 వాహనం



ద్వారా ప్రభుత్వ దావఖాన లో చేర్పించి ప్రసవించేటట్లు వారి కుటుంబానికి, వారికి మానసికంగా సిద్ధం చేసి తల్లి బిడ్డల ఆరోగ్య బాగుండేటట్లు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ దావఖాన లో ప్రసవాలు జరిగేటట్లు చూడాలని, కొంతమంది అవగాహన లేకపోవడం వలన ప్రవేటు దావఖానకు వెళ్లి ఆర్థికంగా నష్టపోయి అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్లు చేయించుకోవడం మానివేయాలని కోరారు. జిల్లాలో అసంక్రమిత వ్యాధులు అధిక రక్తపోటు, మధుమేహము, క్యాన్సర్, మెదడుకు సంబంధించిన వ్యాధుల కొరకు 30 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం వారు అందించే ఉచిత సేవలను వినియోగించుకొని ఆర్థికంగా నష్టపోకుండా తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు. మానసికంగా సమస్యలతో బాధపడుతున్న వారికి మన మనకు సైక్రియాటిస్టు డాక్టర్ భరత్ కుమార్ అందుబాటులో ఉన్నారు. వారి సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. వాతావరణ మార్పుల వలన అంటు వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు, రక్త విరోచనాలు, నీళ్ల విరోచనాలు, కలరా మొదలగు వ్యాధులు వ్యాప్తి చెంది అవకాశము ఎక్కువగా ఉన్నదని, ప్రతి ఆశా కార్యకర్త గృహ సందర్శన చేసి రోజు వారిగా చికిత్సలు అందించాలని తెలిపినారు. ఏ గ్రామంలోనైతే అధికంగా జ్వరాలు తెలిసిన వెంటనే అక్కడ ప్రజలకు అవగాహన కల్పిస్తూ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రాపిడ్ యాక్షన్ టీమ్ ను ఏర్పరచుకొని అంటివ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, నర్సింగ్ అధికారిని వసుమతి, ఏఎన్ఎం పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉధృతంగా కిన్నెరసాని వాగు

**- జలదిగ్బంధంలో పలు గ్రామాలు**
**- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికారులు, పోలీస్ శాఖ**





**ఆళ్లపల్లి జూలై 21 నినాదం న్యూస్**
గత మూడు రోజుల నుండి మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు, అలుగు నిండి కిన్నెరసాని వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. నది వరద నీరు మోస్తారు ప్రవహిస్తుండగా, జల్లేరు, ఇసుక కోడెల, చింతలపడి తదితర వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. చంద్రాపురం, కర్ణేగూడెం,రాయిగూడెం గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతూ గంటల తరబడి వాగు వద్దన నిరీక్షిస్తూ వాగు కాస్త తగ్గుముఖం పట్టాక వాగును దాటుతున్నారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న కిన్నెరసాని వాగును టేకులపల్లి సిఐ సురేష్, స్థానిక ఎస్సై రతీస్, బోడు ఎస్సై శ్రీకాంత్ సందర్శించారు.

## గురు పూర్ణిమ మహోత్సవంలో శ్రీరాములు అందెల

**మహేశ్వరం, జులై 21 (నినాదం న్యూస్)**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, నాదర్గుల్ గ్రామంలోని శ్రీ సద్గురు సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సద్గురు సాయిబాబా ఆలయ చైర్మన్ మర్రి అంజి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులందరూ కలిసి శ్రీరాములు కు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతోఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడారు.. గు అంటే చీకటి, రు అంటే కాంతి అజ్ఞానపు చీకటిని నిర్మూలించేది గురువు ఒక్కరే అని అన్నారు. కాంతి లేకపోతే మనకు ఏదీ తెలియదు గురువులు కాంతిని ఇస్తారు జీవనం అనే చీకటిని చేదించడానికి ప్రతి మనిషికి గురువు ఎంతో అవసరం మరి అలాంటి పర్వదిన సందర్భంగా గురువులందరికీ గురు పూర్ణిమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాలు బాయ్ అశోక్, నిమ్మల రవికాంత్ గౌడ్, అరేందర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి బీసీ స్టడీ సర్కిల్లో ఉచిత కోచింగ్ క్లాసులు

**- ప్రారంభించనున్న కలెక్టర్**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 21(నినాదం న్యూస్)**



ఖమ్మం జిల్లా టీజీపీఎస్సీ గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో ఉద్యోగానికి అర్హత సాధించిన అభ్యర్థులకు సోమవారం ఖమ్మంలోని బీసీ స్టడీ సర్కిల్లో ఉచిత కోచింగ్ క్లాసులను కలెక్టర్ ముజమిల్ ఖాన్ ప్రారంభించనున్నట్లు ఖమ్మం జిల్లా బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన బిసి అభ్యర్థులకు హైదరాబాద్లో అనుభవజ్ఞులైన వారితో 75 రోజుల పాటు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 75 శాతం కోచింగ్ లో హాజరైన అభ్యర్థులకు నెలకు రూ.5వేల చొప్పున స్టైఫండ్ ఇవ్వనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అభ్యర్థులు సకాలంలో హాజరవాలని కోరారు.

## వర్షాకాలంలో పిల్లలకు సీజనల్ వ్యాధుల ముప్పు

**జాగ్రత్తలు తప్పనిసరి - పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ పవన్, ఎమ్.డి పెడియాట్రిక్స్ (ఉస్మానియా నిలోఫర్)**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 16(నినాదం న్యూస్)**



వర్షాకాలంలో పిల్లలకు సీజనల్ వ్యాధుల ముప్పు ఉంటుందని అందుకు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ పవన్ అన్నారు. ఆదివారం నాడు ఆయన నినాదం న్యూస్‌తో మాట్లాడుతూ పలు సూచనలను సూచించారు. ప్రస్తుతం వర్షాకాలంలో విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. అయితే వర్షాకాలం వర్షాలతో పాటుగా సీజనల్ వ్యాధులను కూడా తీసుకువస్తుంది. ముఖ్యంగా చిన్నారులు వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. వర్షాకాలంలో సాధారణంగా చిన్నారులలో వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. వివిధ రకాల సూక్ష్మ క్రిములు వర్షాకాలంలో చిన్నారులకు అనారోగ్యాన్ని కలిగిస్తాయి. కనుక వర్షాకాలంలో తల్లిదండ్రులు చిన్నారుల ఆరోగ్యంపై ముఖ్యంగా శ్రద్ధ పెట్టాలి.ముఖ్యంగా వర్షాకాలంలో చిన్నారులు జ్వరం, జలుబు, దగ్గు వంటి అనారోగ్యాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంది. అంతేకాదు కొంతమందికి ఫంగల్ ఇన్ఫెక్షన్లు, జీర్ణాశయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం కూడా ఉంది. మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి ఫ్లూ జ్వరాలు, విరోచనాలు, వాంతులు కూడా వర్షాకాలం చిన్నారులలో ప్రధానంగా కనిపిస్తాయి. చిన్న పిల్లల్లో సీజనల్ వ్యాధులు వర్షాకాలం చిన్నారులను అనారోగ్యాల బారిన పడకుండా కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా పిల్లల ఆహారం, త్రాగునీరు విషయంలో పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాకాలంలో నీరు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున కాచి చల్లార్చిన నీటిని చిన్నారులకు త్రాగడానికి ఇవ్వాలి. సమతుల ఆహారాన్ని పిల్లలకు పెట్టాలి. బయట ఫుడ్, జంక్ ఫుడ్ తినకుండా జాగ్రత్త పడాలి. ఫాస్ట్ ఫుడ్ ల జోలికి పోకుండా చూసుకోవాలి. ఇంట్లో, ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి. దోమలు, ఈగల బారి నుండి పిల్లలను కాపాడుకునే లాగా చర్యలు తీసుకోవాలి. దోమల వల్ల చిన్నారులకు మలేరియా, డెంగీ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది కాబట్టి జాగ్రత్త అవసరం అని వివరించారు. దోమల నుంచి పిల్లలను కాపాడండి .పిల్లలు వర్షంలో తడవకుండా జాగ్రత్త పడాలని, భోజనం చేసే ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రంగా కడుక్కునేలా చూడండి అన్నారు. ఆరని బట్టలను, తడిగా ఉండే షూస్ పిల్లలకు వేయకండి అన్నారు. వర్షా కాలంలో పిల్లలు మురికి నీళ్లలో ఆడుకుంటే అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంటుంది కాబట్టి, వర్షంలో బయట ఆటలకు పిల్లలను దూరంగా ఉంచండి అన్నారు. ఇంట్లో ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతుంటే, వారిని పిల్లలకు దూరంగా ఉంచండి. ఆహారంలో నిమ్మకాయ, దాల్చిన చెక్క, అల్లం, తులసి వంటి వాటిని చేరిస్తే, ఇవి రోగనిరోధక శక్తిని బాగా పెంచుతాయి. అనారోగ్యం బారిన పడకుండా పిల్లలను కాపాడతాయి. పిల్లలకు ఇచ్చే వ్యాక్సినేషన్ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా అన్ని వ్యాక్సిన్ డోస్‌లను ఇప్పించండి అని పేర్కొన్నారు.

**ఈ జాగ్రత్తలతో పిల్లల ఆరోగ్యం కాపాడుకోండి**

ఈగలు వాలిన పదార్థాలు తినడం వల్ల టైఫాయిడ్, వాంతులు విరేచనాలు, వచ్చే అవకాశం ఉన్నందున తల్లి తండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త లు తీసుకోవాలి.అదే విదంగా పిల్లల కు వాడే షూస్ ,సాక్స్ లు జాగ్రత్తగా చూసి తొడగాలని తడిగా ఉండే షూస్ లో తేళ్లు ఉండే అవకాశం ఉన్నందున తల్లి దండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు . ప్రజలు చిన్న పిల్లుల పట్ల జాగ్రత్త వహించాలని డాక్టర్ పవన్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలియజేశారు.

## చినుకు పడితే చిత్తడే !

**- పలు అంతర్గత రహదారులు బురదమయం**

**ఆళ్లపల్లి జూలై 21 నినాదం న్యూస్**
గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండల పరిధిలోని మర్కోడు ఎస్సీ కాలనీలోని పలు మట్టి రోడ్లు బురద మయంగా మారాయి. సైడ్ డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపు నీరు మట్టి రోడ్లపై నిల్వ ఉండి తొలకరి చినుకులకు అంతర్గత రహదారులు చినుకు పడితే చిత్తడే అన్న చందంగా అంతర్గత రహదారులు బురద మయంగా చేరి దోమలు ఈగలు విజృంభిస్తున్నాయని వర్షాకాలం కావడంతో ప్రజల గుండెల్లో భయం పెట్టుకొని బతకాల్సిన సమయం వచ్చిందని ప్రజలు అంటున్నారు. ఆ రహదారి పరిస్థితి మరింత అధ్వానంగా మారిన తీరు కనులకు కట్టినట్టుగా కనిపిస్తుంది.



# వసతులు లేని వసతి గృహాలు

- 60 మందికి ఒకటే మరుగుదొడ్డి
- ఆరుబయటే స్నానాలు
- కాపుగల్లు వసతిగృహంలో
- విద్యార్థులకు తప్పని కష్టాలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



**కోదాడ,జూలై 21(నినాదం న్యూస్):**
ఏళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వాలు మారుతున్నా.. సర్కార్ వసతి గృహాలలో సమస్యలు మాత్రం తీరడం లేదు. వసతి గృహాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇటు అధికారులు.. అటు ప్రజాప్రతినిధులు హామీలు గుప్పిస్తున్న అరకొర వసతుల మధ్యనే విద్యార్థుల చదువు సాగించాల్సి వస్తుంది. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం సమస్యలు తీరక పున ప్రారంభం నాటికి విద్యార్థులకు అవే స్వాగతం పలుకుతున్నాయి.

**60 మంది విద్యార్థులు.. ఒకటే మరుగుదొడ్డి**
కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ఉన్న హాస్టల్‌లో విద్యార్థులు అవస్థలు వర్ణనాతీతం. హాస్టల్లో సుమారు 60 మంది విద్యార్థుల వరకు ఉన్నారు. హాస్టల్ ప్రైవేట్ భవనం 30 ఏండ్లు లీజు నెలకు 3వెలకు పైగా రెంటు కడుతున్నారు. హాస్టల్ భవనానికి ఒకేఒక మరుగుదొడ్డి ఒకేఒక టాయిలెట్ రూమ్ వున్నాయి. 60 మంది విద్యార్థులు ఉదయాన్నే కాలకృత్యాల కోసం మరుగుదొడ్డి వద్ద బారులు తిరాల్సిన దుస్థితి. కొంత మంది హాస్టల్ వెనుకాల ఓనర్‌కు సంబంధించిన బాత్రూం లను వాడుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో హాస్టల్ నిర్మాణానికి స్థలం వున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరూ పట్టించుకోని పరిస్థితి నెలకొన్నది. హాస్టల్లో మరుగుదొడ్ల సమస్య విపరీతంగా ఉండడం వలన అనేక మంది పిల్లలు ఇక్కడ ఉండడానికి విముఖత చూపుతున్నారు. గతంలో 70 మందికి పైగా ఉండగా ప్రస్తుతం 60 మంది మాత్రమే ఉన్నారని సిబ్బంది తెలుపుతున్నారు. ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ హాస్టల్లను, పాఠశాలలను తనిఖీ చేసి వారు పడుతున్న ఇబ్బందులు సమస్యలను పరిష్కరించాలి అని గ్రామస్తులు కోరుతున్నారు.



**మౌలిక వసతులు కల్పించాలి**

**- పచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి**



సంక్షేమ హాస్టల్లో అరకొర వసతులతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు .మరుగుదొడ్ల ,స్నానాల గదులు లేక వసతి గృహాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించి హాస్టల్ పరిసర ప్రాంతాలను, భోజనం పరిశుభ్రంగా ఉండేటట్టు చూడాలి. ఉన్నత అధికారులు వారానికి ఒకసారి వసతి గృహాలను తనిఖీ చేయాలి.

## శ్రీరాముల గురుస్వామికి ఘన సన్మానం

**కేసముద్రం జూలై 21 (నినాదం న్యూస్)**



కేసముద్రం మండలం అయ్యప్ప ప్రధాన గురు స్వాముల లో ఒకరైన శ్రీరాములు గురుస్వామికి వారి శిష్య బృందం ఇంటిలో పూలమాలతో మెడలో అలంకరించి పువ్వులతో శాలువాతో సన్మానిం చినారు. ఈ సందర్భంగా అంబాల భాస్కర్ మాట్లాడుతూ గురుబ్రహ్మ గురువిష్ణ గురుదేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అనే విధంగా శ్రీరాములు గురు స్వామి దీక్ష విధానం ఉంటుందని కొనియాడారు. గురు పౌర్ణమి రోజు ప్రతి ఒక్కరు గురువును సన్మానించుకొని ఆశీర్వచనాలు తీసుకోవడం గొప్ప విషయమని అన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు ఆ తల్లిదండ్రుల రుణం ఎలా తీర్చుకోవాలి. తల్లిదండ్రులను ఎలా గౌరవించాలి సమాజం పట్ల ఏ విధంగా నడవాలి అనే విధానాన్ని నేర్పి ఆశిష్యులు ఉన్నత శిఖరాలను అధిరోధిస్తే ఆనందపడేవాడు గురువు. ఇలాంటి గురువులను మనం మర్చిపోకుండా గురు పౌర్ణమి రోజు గురువుతో గడపడం చాలా అదృష్టమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో లింగాల రమేష్. జినకల నాగేశ్వరరావు. కంచు సురేందర్ పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో డాక్టర్ చినుకని శివప్రసాద్ ప్రత్యేక పూజలు



**చౌటుప్పల్ జులై 21(నినాదం న్యూస్)**
చౌటుప్పల్ మండలంలోని వలిగొండ రోడ్డు పరిధిలో ఉన్నా సాయిబాబా గుడిలో గురుపౌర్ణమి సందర్భంగా డాక్టర్ చినుకని శివప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ హోమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు తదుపరి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదమ్మ,బోయ సంజీవ,పి.ఎస్.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ మంజూరుపై హర్షం

**కోదాడ,జూలై 21 (నినాదం న్యూస్,):**



మండల పరిధిలోని గణపవరం చెరువు పై రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్లో భాగంగా దాదాపుగా 30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న లిఫ్ట్ నిర్మాణం పై మాజీ ఎంపిటిసి సభ్యురాలు సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఆదివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ఈ లిఫ్ట్ నిర్మాణంతో గ్రామంలో దాదాపుగా 2 వేల ఎకరాల భూమికి సాగునీరు అందుతుందని అన్నారు. చివరి ఆయకట్టు వారు కూడా ఈ లిఫ్ట్ నీళ్లు అందుతాయని వారు తెలిపారు. లిఫ్ట్ నిర్మాణానికి సహకరించి నిధులు మంజూరుచేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారోత్సవాలు

**గరిడేపల్లి జూలై 20 నినాదం న్యూస్ :**



సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండలం కీతవారి గూడెం శాఖ యందు ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా 117 వ వారోత్స వాలు నిర్వహించినట్లు బ్రాంచ్ మేనేజర్ గుగులోతూ శంకర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే రెండో అతిపెద్ద బ్యాంకుగా బ్యాంక్ ఆఫ్ బరోడా ఉండటం గర్వకారణం అన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్ బరోడా మహారాజు , సాయాజీరావు గైక్వాడ్ గుజరాత్‌లోని బరోడా రాచరిక రాష్ట్రంలో 20 జూలై 1908న బ్యాంకును స్థాపించి ఇప్పటివరకు తమ కస్టమర్లకు దిగ్విజయంగా సేవలందించడం గర్వకారణం అన్నారు. 116 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని 117వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న బ్యాంక్ ఆఫ్ బరోడా భవిష్యత్తులో మొదటి స్థానంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా(బీఓబీ) ఇటీవల కాలంలో రెండు కొత్త డిపాజిట్ స్కీమ్‌లను ప్రకటించిదన్నారు. బీఓబీ మాన్‌సూన్ ధమాకా డిపాజిట్ స్కీమ్ పేరుతో ఈ రెండు కొత్త ఎఫ్‌డీ పథకాలను ప్రారంభించి,ఈ పథకాల్లో వడ్డీ రేట్లు అధికంగా అందించడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేయర్ నిగిడాల ఉదయ్ కుమార్,హిమబిందు, శోభారాణి,వికాస్,విజయ్,గోల్డ్ అప్రైజర్ ముత్తినేని కిరణ్,గన్న మట్టయ్య,అమరావరపు బాబు,ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దివాస్ విజయవంతం చేయండి

**- కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు**

**డోర్నకల్ జులై 26(నినాదం న్యూస్ )**
దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరుల స్మారకార్థమును కార్గిల్ సొసైటీ చైర్మన్ గాదె రాంబాబు మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కార్గిల్ సెంటర్ లో కార్గిల్ స్థూపాన్ని రూపొందించారు. ప్రతి సంవత్సరం జులై 26వ తేదీన అమరులైన సైనికుల ఆత్మ శాంతి చేకూరేందుకు కార్గిల్ విజయ్ దివాస్ ను ఘనంగా సొంత ఖర్చులతో నిర్వహించడం జరుగుతుంది.కావున అధికారులు,రాజకీయనాయకులు, విద్యార్థులు,మేధావులు, దేశం పై ప్రేమ కలిగిన యువకులు అధిక సంఖ్యలో ఈనెల 26వ తేదీన కార్గిల్ సెంటర్ లో కార్గిల్ స్థూపం వద్ద మన కోసం ప్రాణాలర్పించిన సైనికుల ఆత్మ శాంతి కలిగే విధంగా అందరు పాల్గొనాలని తెలియజేశారు.

## సాహితీయోధుడు దాశరథి : మంత్రి కొండా

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 21 (నినాదం న్యూస్)**
తెలంగాణ సాహితియోధుడు దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి ని పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ సాహితీ రంగానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. దాశరథి కృష్ణమాచార్యులు తెలంగాణ సాహితీరంగంలో అక్షర యోధుడని మంత్రి సురేఖ కీర్తించారు. పదునైన అక్షరాలను ఆయుధాలుగా మలిచి అణచివేతకు వ్యతిరేకంగా దాశరథి పూరించిన శంఖారావం తర్వాతి కాలంలో తెలంగాణ సాధన దిశగా యావత్ తెలంగాణను ప్రేరేపించిందని మంత్రి సురేఖ అన్నారు. స్వేచ్ఛ, స్వరాజ్యం కోసం దాశరథి కృష్ణమాచార్యులు అహరహం అంతలా పరితపించారని మంత్రి అన్నారు. దాశరథి స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ కోసం ఉద్యమించి స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నారని, సామా జిక సమస్యలపై అనునిత్యం పోరాటం సాగించిన దాశరథి తరతరాలకు ఆదర్శప్రా యుడని, దారశరథి ఆశయాల మేరకు కరువు కాటకాలు, అనాథలు, అన్నార్థులు లేని తెలంగాణ సాధనకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు. ఈ యేడు దాశరథి సాహితీ పురస్కారానికి ఎంపికైన మట్టికవి జూకంటి జగన్నాథంకు శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి నిరుద్యోగ సమస్యపై మాట్లాడడం హాస్యాస్పదం

**- మంత్రులు జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి**
**- సిపిఐ మండల మహాసభలో జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం**

**మిర్యాలగూడ జులై 21 (నినాదం న్యూస్)**



దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి అప్పగిస్తూ లక్షలాదిమంది ఉద్యోగులను నిరుద్యోగులుగా మార్చిన బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని నల్గొండ సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో సిపిఐ మండల నిర్మాణ మహాసభ జరిగింది. సమావేశంలో సత్యం మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి కేవలం కాళేశ్వరం ప్రాజెక్టును చూపెట్టి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెట్టి అభాసు పాలయ్యాడన్నారు. మహిళా బిల్లు అమలుకు కృషి చేయడంతో పాటు కుల గణన రిజర్వేషన్ చేపట్టాలన్నారు. నల్గొండ జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నారని వారు పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నల్గొండ జిల్లాలో ఎస్ ఎల్ బి సి టన్నెల్, చర్లగూడెం రిజర్వాయర్ లిఫ్టలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో పేదలకు ఉపయోగపడే అంశాలపై చర్చలు జరపడంతో పాటు ఇండ్ల స్థలాల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు పెన్షన్ల పెంపు వంటి హామీలను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ సయీద్, ఏఐటీయూసీ నాయకురాలు బంటు రాజేశ్వరి, దాసర్ల దుర్గమ్మ, ఎర్రబోతు పద్మ, ఎస్.కె షమీం, రేణుక, రహిమ, సుజాత, రామలింగం, యాదగిరి, భిక్షం, వల్లంపట్ల శ్యామ్ ఉన్నారు.

## సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ముందంజ

**- ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ టీ. లక్ష్మీనర్సింహారావు**

**కేసముద్రం జూలై 21, (నినాదం న్యూస్)**




సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ముందంజలో ఉంటుందని క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ టి.లక్ష్మీనర్సింహారావు అన్నారు. కేసముద్రం గణపతి ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా మామిడి అశోక్, కార్యదర్శిగా రావుల నవీన్ రెడ్డి, కోశాధికారిగా లక్కాకుల సత్యనారాయణ లతో ఇన్స్టాలేషన్ ఆఫీసర్, ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో వివిధ దేశాల్లో లయన్స్ క్లబ్ సామాజిక సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహెూన్నత సేవా చరిత్ర గల లయన్స్ క్లబ్‌లో సభ్యులుగా ఉండడం గర్వకారణమని అన్నారు. కేసముద్రం నూతన కమిటీ బాధ్యులు క్లబ్ సేవలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ ఆర్.వెంకట్ రెడ్డి, జోన్ చైర్ పర్సన్ రావుల రవిచందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, కార్యక్రమ చైర్మన్ చిర్ర యాకాంతం గౌడ్, కో చైర్మన్ చందా గోపి, చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఫాస్ట్ జడ్పీలు ఊకంటి యాకూబ్ రెడ్డి, యర్నం శ్రీరాములు, పాస్ట్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్, పరాంకుశం శ్రీహరి, శాకూరి నర్సయ్య , మహబూబాబాద్, తొర్రూరు క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నల్లబండగూడెంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**కోదాడ,జూలై 21 (నినాదం న్యూస్):**



కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో గల సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామివారికి పంచామృత అభిషేకాలు,అర్చనలు, హారతి నివేదన, తీరొక్క పూలతో అలంకరణ, పల్లకి సేవ, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కనుల పండువగ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎంపీపీ మల్లెల. రాణి బ్రహ్మయ్య, జడ్పీటిసి కృష్ణకుమారి ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని స్వామివారి వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లపాటి. నరసింహారావు చేతుల మీదుగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముండ్రా. రంగారావు, ఏదులా పురం శ్రీనివాసరావు, ముండ్ర. రమేష్, శరభేశ్వరరావు, నారాయణ, సుందర్ రావు బొల్లు. రాంబాబు, ఆదినారాయణ, ఆలేటి. రాంబాబు,ముండ్రా. శ్రీను, గోపయ్య, రఘు పాల్గొన్నారు.

## పిఓడబ్ల్యు నూతన కార్యవర్గం ఎన్నిక

**జిల్లా అధ్యక్షులుగా మేకల రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల నర్సమ్మ ఎన్నిక**

**కోదాడ,జూలై 21(నినాదం న్యూస్):**
పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులుగా మేకల రాజేశ్వరి,ప్రధాన కార్యదర్శిగా కంచర్ల నర్సమ్మ ఎన్నికయ్యారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) సూర్యపేట జిల్లా ఏడవ మహాసభలు కోదాడ పట్టణంలో లాల్ బంగ్లా నందు ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ మహాసభలలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మేకల రాజేశ్వరి, ఉపాధ్యక్షులుగా బయ్య జయలక్ష్మి, అల్లుబెల్లి వాణిశ్రీ, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల నరసమ్మ సహాయ కార్యదర్శులుగా పులుసు సుజాత, రామలింగమ్మ కోశాధికారిగా గంట కావ్యలతోపాటు సభ్యులుగా సైదమ్మ, పోలెబోయిన ఐలమ్మ, కంచనపల్లి మల్లేశ్వరి, జయసుధ, వి. సంతోష, దేశోజు ఆమని, ఖాత లింగమ్మ సంపూర్ణ, మంగమ్మ, పి లక్ష్మి, శాంతమ్మ, గుణగంటి నీలమ్మ లను ఈ మహాసభలలో ఎన్నుకున్నారు. అనంతరం వీరితో పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి ఝాన్సీ ప్రమాణ స్వీకారం చేయించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహాసభలలో పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ .సీత పాల్గొని ప్రసంగించారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు పరిష్కరించడంలో వైఫల్యం చెందారని ఆమె అన్నారు. భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేశారు.






## ఘనంగా ఎమ్మెల్యే నాయిని పుట్టినరోజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 21 (నినాదం న్యూస్)**
హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ జిల్లా పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వరంగల్ భద్రకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి,పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వెయ్యి స్తంభాల గుడి శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

**పోలీస్ సిబ్బందికి రెయిన్ కోట్లు పంపిణీ**
హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో జన్మదినం సందర్భంగా మహానగరంలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ శాఖ సిబ్బందికి రెయిన్ కోర్టులు అందించారు. పోలీస్ ఉన్నతాధికారులు ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి : ఎఒ

**మిర్యాలగూడ, జులై 21(నినాదం న్యూస్)**



రైతు బీమా పథకానికి పాసుబుక్ ఉన్న రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ మండల ఏవో సరిత ఆదివారం ప్రకటనలో తెలిపారు. జులై 28 తారీకు వరకు వచ్చిన పట్టేదారు పాసు బుక్కు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి కార్యాలయాల్లో ఆగస్టు 4వ తారీఖు లోపు సమర్పించాలని ఆమె తెలిపారు. గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకున్న రైతులందరూ మరల దరఖాస్తు మరల దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. తప్పులు ఏమైనా ఉంటే ఈనెల 30వ తారీకు లోపు సరి చేస్తామన్నారు.

## కేసముద్రం నూతన ఎస్సైగా మురళీధర్ రాజ్ బాధ్యతలు స్వీకరణ

**కేసముద్రం జూలై 21 (నినాదం న్యూస్)**



కేసముద్రం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై మురళీధర్ రాజ్ ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన వంశీధర్ వి ఆర్ ఎస్పీ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి, తన వంతు కృషి చేస్తానని. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనం తరం పోలీసు సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎకో్స్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్సై యాదయ్య

**చింతపల్లి, జూలై 21 ( నినాదం న్యూస్)**
తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎకో్స్ పోస్టర్లను స్థానిక ఎస్ఐ భీమనమోని యాదయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను సమైక్యంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ యానాల చంద్రా రెడ్డి,మండలం ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు వెలుగు శ్రీను, ప్రధాన కార్యదర్శి బోడ రాజు, కోశాధికారి నల్ల శంకర్, ఉపాధ్యక్షులు మస్కుగిరి, గౌరవ అధ్యక్షులు నర్సింగ్ కృష్ణ గౌడ్ , సుధాకర్ , జి శ్రీశైలం, మహేష్, రమేష్, నయీమ్, శివ, కిరణ్, శ్రీశైలం, విష్ణు, రాము, మండల ఫోటోగ్రాఫర్స్ , తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్తకు అండగా బిఆర్ఎస్

- ప్రతి కార్యకర్తకు భీమా కల్పించిన మాజీ సీఎం కేసీఆర్
- బాధిత కుటుంబానికి బీమా చెక్కును అందించిన ఎమ్మెల్యే



**జమ్మికుంట, జూలై 21(నినాదం న్యూస్) :**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట కు చెందిన కొమ్ము కొమరయ్య, మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన బండి రాజశేఖర్ కుటుంబానికి టిఆర్ఎస్ బీమా చెక్కును వారి నివాసానికి వెళ్లి అందించిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి కార్యకర్తకు అండగా టిఆర్ఎస్ పార్టీ ఉంటుందని కార్యకర్త సంక్షేమం కొరకే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా చేయించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా టిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాదే అని ఆయన అన్నారు. పార్టీకి కార్యకర్తలే బలమని అలాంటి కార్యకర్తకు ఏ ఆపద వచ్చిన వస్తానని ఆయన వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కౌన్సిలర్ దెయ్యాల శ్రీనివాస్ టిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ బిజెపి నాయకులు కొమ్ము అశోక్ వావిలాల మాజీ ఎంపిటిసి మర్రి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పై అత్యాచారం చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలి

### -సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం

**కరీంనగర్, జులై 21(నినాదం న్యూస్):**



మద్యం సేవించి నగర్ కర్నూల్ జిల్లా లో ఇద్దరు మహిళ కూలీల పట్ల విచక్షణ రహితంగా వ్యవ హరించి,అత్యాచారం చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు.సమాజంలో మహిళల పట్ల రోజురోజుకు అత్యాచారాలు హత్యలు పెరిగి పోతున్నాయని గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా కఠిన చట్టాలు అమలు చేయలేకపోయారని ఈ ప్రభుత్వంలో నైనా కఠినంగా వ్యవహరించి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా బాధ్యులను కఠినంగా శిక్షించి, మహిళలను రక్షించాలని అన్నారు. రోజురోజుకు మహిళల పట్ల వివక్షత కొనసాగుతుందని పనిచేసే చోట లైంగిక వేధింపులు ఎక్కువైతున్నాయని అన్నారు. షీ టీం, సఖి లాంటి సెంటర్లను ఏర్పాటు చేసి మహిళలకు తోడ్పాటును అందిస్తున్న ప్రభుత్వాలు దుర్ఘటనలు జరిగినప్పుడు పర్యటనలు చేసి తూతూ మంత్రంగా చేతులు దులుపుకుంటున్నారని, వెంటనే స్పందించి బాధ్యులను కఠినంగా శిక్షిస్తే తిరిగి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలను కేవలం ఎన్నికల్లో ఓటర్లుగా వాడుకుంటూ వదిలేస్తున్నారని,అన్నారు మహిళలకు ఉద్యోగ అవకాశాలు ,ఉపాధి, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం నెలకు మహిళలకు 2500 రూపాయలు ఇవ్వాలని పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**జమ్మికుంట, జూలై 21 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మీ గణపతి శిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆలయ అర్చకులు సముద్రాల ప్రసాదాచార్యులు, కిషోరచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయిబాబా విగ్రహాన్ని పంచామృతాలతో నవగ్రహ అభిషేకం, నిర్వహించి స్వామివారిని పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వందలాది మంది భక్తులు గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మద్యం కోసం దారిదోపిడీ నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



**మల్యాల , జులై 21(నినాదం న్యూస్):**
మద్యం తాగడానికి డబ్బుల కోసం దారి దోపిడీకి పాల్పడ్డ నిందితులను అరెస్టు చేసినట్లు జగిత్యాల డిఎస్పి రఘు చందర్ తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మల్యాల మండలం రాజారాం గ్రామానికి చెందిన గుర్రం వెంకటేష్, మల్యాల మండల కేంద్రానికి చెందిన మల్యాల విష్ణువర్ధన్ లు ఈనెల 9న కలిసి మద్యం సేవించారు . అయితే మద్యం సరిపోకపోవడంతో వారి వద్ద డబ్బులు లేకపోవడంతో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో కొండగట్టు స్టేజ్ సమీపంలో బల్వంతపూర్ క్వారీలకు వెళ్లే దారిలో మూత్ర విసర్జన కోసం జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామాలకు చెందిన బండారి స్వామి అనే వ్యక్తి ఆగగా అతని వద్దకు వెళ్లి అతని కొట్టి అతని వద్ద ఉన్న బంగారు చైను, వెండి బ్రాస్లెట్, 3 వేల 5 వందల నగదు ఎత్తుకొని పరారైనారు. తేరుకున్న బాధితుడు మల్యాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితుడు తెలిపిన నిందితుల ఊహ చిత్రం ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులు రాజారం గ్రామానికి చెందిన గుర్రం వెంకటేష్, మల్యాలకు చెందిన విష్ణువర్ధన్ లు గా గుర్తించారు. ఆదివారం రాజారాం వద్ద ఉన్న నిందితులు అరెస్టు చేసి వారి వద్ద నుండి తులం నర బంగారు, మూడు తులాల వెండి బఆభరణాలతో పాటు 3 వేల 5 వందల నగదు, ఐఫోన్ 14 ప్రో మాక్స్ సెల్ ఫోన్, మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ రఘు చందర్ వెల్లడించారు. దొంగతనం కేసును చేదించి తక్కువ రోజులలోనే నిందితులను పట్టుకున్న మల్యాల సిఐ నీలం రవి, ఎస్సై నరేష్, కానిస్టేబుల్ రాజేందర్, సంతోష్ లను ఎస్పీ అభినందించినట్లు డిఎస్పి తెలిపారు. త్వరలో వీరికి రివార్డులు అందించనున్నట్లు ఆయన తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో సిఐ నీలం రవి ,ఎస్సై నరేష్ పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలో అత్యవసర సేవలకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు

- నగరంలో పలు చోట్లలో పర్యటించిన మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ ప్రఫూల్ దేశాయ్



**కరీంనగర్, జులై 21(నినాదం న్యూస్ ):**
నగర ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని మీ రక్షణే మా ధ్యేయం అని వర్షాలతో కాస్త అప్రమత్తం గా ఉండాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నగరంలో కూడ శనివారం రోజు రాత్రి ఎడ తెరపి లేకుండ ఈదురు గాలులతో కూడిన వాన కురిసింది. దీంతో నగరంలో 33 వ డివిజన్ భగత్ నగర్ లో విద్యుత్ స్థంబం నెలకొరగగా, చైతన్యపురి కాలనీలో చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. అంతే కాకుండా నగరంలో కూడ పలు చోట్ల రోడ్ల పై నీరు నిలవడంతో పాటు చెట్లు విరిగి పోయాయి. దీంతో నగరపాలక సంస్థ రెస్క్యు టీం సిబ్బంది, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ అధికారులు సిబ్బంది అప్రమత్తం అయ్యి సహాయక చర్యల రంగంలోకి దిగారు. ఆదివారం రోజు ఉదయం 5 గంటలకే నగర మేయర్ యాదగిరి సునీల్, కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ వేరు వేరుగా నగరంలో పలు చోట్ల పర్యటించి పరిస్తితిని తనిఖీ చేసి పరిశీలించారు. 33 వ డివిజన్ భగత్ నగర్ వాటర్ ట్యాంకు సమీపంలో విద్యుత్ స్థంభం నేలకు ఒరగడంతో మేయర్ యాదగిరి సునీల్ రావు స్థానికంగా ఉండి నగరపాలక సంస్థ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి స్థంబాన్ని తొలగించి సరి చేయించారు. నగర ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు విరిగిన చెట్ల కొమ్మలను తొలగించడం, కూలిన స్థంబాలను తొలగించి సరిచేయడం, 3 షిఫ్టుల వారిగా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, 2 నుండి రాత్రి 10 గంటల వరకు, 10 నుండిఉదయం మళ్లీ 6 గంటల వరకు ఒక్కొక్క బృందంలో 20 నుండి 22 మందితో మొత్తం 64 మంది వీదుల్లో ఉండి సహాయ చర్యలు చేపడుతున్నారు. అంతే కాకుండా ముసురు కారణంగా శిథిలమైన ఇండ్ల నుండి కుటుంబ సభ్యులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు కూడ ముమ్మారంగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికే 107 శిథిలావస్థ గృహాలను గుర్తించినప్పటికీ... దాదాపు 20 పైగా శిథిలమైన నివాస గృహాలను తొలగించారు. ప్రస్తుతం చర్యలు యధావిధిగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... నగరంలో 3 రోజులుగా కురుస్తున్న ముసురుకు ప్రజల రక్షణే ధ్యేయంగా మా నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. నగరపాలక సంస్థ లో వర్షాల వల్ల వచ్చే ఇబ్బందులు సమస్యల దృష్ట్యా 9849906694 నెంబర్ తో కూడిన కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బంది కలిగినా నగరపాలక సంస్థ కాల్ సెంటర్ కు సమాచారం అందించాలన్నారు. 3 బృందాలుగా ప్రత్యేక నోడల్ అధికారుల పర్యవేక్షణలో 64 మంది సిబ్బంది తో నగరంలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతు న్నామని తెలిపారు.

## మహాలక్ష్మి అమ్మవారికి బోనం ఎత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 21 (నినాదం న్యూస్) :** వినాయక్ నగర్ లక్ష్మి సిల్క్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాలక్ష్మి అమ్మ వారి బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయ పండుగలలో ఒకటి బోనాల పండుగని రాష్ట్ర వ్యాప్తంగా ఆశడమాసంలో ప్రజలందరు భక్తి శ్రద్దలతో బోనం చేసి అమ్మవారిని కొలవడం అనవయితీగా వస్తుందన్నారు. భక్తి శ్రద్దలతో అమ్మవారిని పూజలు చేసి, నైవేద్యం సమర్పించడం జరుగుతుందని, సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని పూజించడం జరుగుతుందని స్వయంగా అమ్మవారే తమ ఇంటికి వచ్చినట్లు భక్తులందరు భావిస్తారని అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని అమ్మవారు ఇందూర్ నగర ప్రజలందరిని అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో 22 వ డివిజన్



కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య,లింగం ,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ప్రభాకర్, ఆనంద్, పవన్, కార్తీక్,ముందడ పవన్, సతీష్, హరీష్, కృష్ణ,బాబీ సింగ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ జెమ్స్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 21 (నినాదం న్యూస్) :** రోటరీ క్లబ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో జెమ్స్ కుటుంబ సభ్యులకు షుగర్, గుండె సంబంధిత టెస్టులు నిర్వహించారు. ఆదివారం నగరంలోని తిరుమల నర్సింగ్ హోమ్ ఖలీల్ వాడి వారి సహకారంతో జెమ్స్ కుటుంబ సభ్యులకు ఎగ్జిక్యూటివ్ కార్డియాక్ చెకప్ డా. ఓ. సందీప్ రావు పర్యవేక్షణలో సభ్యులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డా.సందీప్ రావు మాట్లాడుతూ ప్రివేన్షన్ ఈస్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదంతో 40 ఏళ్ళు దాటిన తర్వాత ప్రతి ఒక్కరు వారి యొక్క గుండెకు సంబంధించిన టెస్టులు, షుగర్ కు సంబంధించిన టెస్టులు చేయించుకొని సురక్షితంగా ఉండాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని తెలియజేశారు. 38 రోటేరియన్లు టెస్టులు చేయించుకోవడం జరిగిందన్నారు. అనంతరం డాక్టర్ కి మెమోంటో ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పద్మ శ్రీనివాస్, కార్యదర్శి రాచకొండ గౌరీశంకర్, కోశాధికారి కసుబ సంపత్ కుమార్, ప్రాజెక్ట్ చైర్మన్ డా. అనంత్ కులకర్ణి, రంజిత్ సింగ్ ఠాగూర్ పాల్గొన్నారు.




## ఘనంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లి వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 21 (నినాదం న్యూస్) :**
నిజామాబాద్ నగరం లోని ఖిల్లా రోడ్డు వద్ద గల సెయింట్ మేరీ హై స్కూల్ పాఠశాలలో 1998-99 సంవ త్సరం 10వతరగతి బ్యాచ్ పూర్వ విద్యా ర్థులు సమ్మేళనము ఆదివారం సందడిగా సాగింది. 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులం దరూ నిజామాబాద్ నగరంలోని వంశీ ఇంటర్నేషనల్ లో నిర్వ హించిన పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. వృత్తి, ఉద్యో గ, వ్యాపారాలలో స్థిరపడ్డ ఉద్యోగులందరూ కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులు కలుసుకోవడంతో పండగ వాతావరణాన్ని నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖులు చిన్ననాటి స్నేహితులను కలిసి బాల్యస్మృతులు గుర్తుచేసుకున్నారు. ఈ సంద ర్భంగా అలనాటి గురువులను సన్మానించారు. ఆత్మీయ ఆలింగనాలు.. పలకరింపులు.. ఆటలపాటలతో అలరించారు. ప్రధానోపాధ్యాయులు రోజ్ మేరీ, ఉపాధ్యా యులు కిషోర్, ప్రవీణ్, మోహన్ ,లలిత, నిర్మల, విజయలక్ష్మి మహేష్ శంకర్ లను పూర్వ




విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు నరేష్, భగవాన్ దాస్, కార్తీక్, ఆనంద్ , లావ ణ్య, రాజేశ్వరి, కపిల, సతీష్, ఖవి ఉద్దీన్, ముదాసర్, కృష్ణ పటేల్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఎలిమిల్ల రాజేంద్ర ప్రసాద్

**జమ్మికుంట, జూలై 21 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా జమ్మికుంట పట్టణానికి చెందిన పవన్ మోటార్స్ అధినేత ఎలిమిల్ల రాజేంద్ర ప్రసాద్ ను నియమించినట్లు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు చంద రాజు ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్తగా ఉన్నటువంటి రాజేంద్రప్రసాద్ గతంలో ఆర్యవైశ్య మహాసభ హుజరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ గా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రామ సాయి ట్రస్ట్ చైర్మన్గా తన సేవలను అందించారు. గతంలో జమ్మికుంట మండల అధ్యక్షుడిగా నియమితులైన గుండా తిరుపతయ్య హఠాత్తుగా మరణించడంతో ఆస్థానం ఖాళీగా ఉండడంతో



జిల్లా అధ్యక్షులు చందా రాజు రాజేంద్ర ప్రసాద్ ను మండల అధ్యక్షుడిగా నియమించారు.
రాజేంద్ర ప్రసాద్ ను నియమించడం పట్ల పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులు చందారాజు మండల అధ్యక్షుడిగా నియమించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని నా వంతు బాధ్యతగా ఆర్యవైశ్య కమ్యూనిటీ కొరకు నిరంతరం శ్రమిస్తానని ఆర్యవైశ్యుల అభ్యున్నతి కొరకు పని చేస్తానని ఆయన అన్నారు. నన్ను అభినందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ప్రసూతిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 20 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లా కేంద్రం లోని( ఎం సి హెచ్) ప్రసూతి ఆసుపత్రిని ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.ఆస్పత్రిలో బాలింతలకు చిన్నారులకు, గర్భవతులకు అందించే వైద్య సేవల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.చిన్నారులకు, బాలింతలకు గర్భవతులకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన వైద్యాధికారులను ఆదేశించారు.అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ప్రాముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు



## చేపల వేటకు వెళితే కఠిన చర్యలు



**మల్యాల ,జులై 21 (నినాదం న్యూస్)**
మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మల్యాల మండలంలో చెరువులు, కుంటలు పూర్తిగా నిండినందున వాటి వద్దకు ఎవరైనా చేపల వేటకు వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని మల్యాల ఎస్సై నరేష్ తెలిపారు. పూర్తిగా నిన్నే ఉన్న చెరువులు, కుంటాల వద్దకు వెళ్లి ప్రమాదాలను కొనితెచ్చుకోవద్దని హెచ్చరించారు. గ్రామాలలో అనేక చెరువులు అడుగు పాడుతున్నాయని అలాంటి నీటి ప్రవాహాల వద్దకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అన్నారు. పాత ఇండ్లు, శిధిలమైన రోడ్ల పై ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని అలాగే విద్యుత్ స్తంభాలు ,వ్యవసాయ బావుల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## అపర అయోధ్య లో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ పార్థసారథి రెడ్డి

- గతంలో 3 కోట్ల తో ఆలయ అభివృద్ధి పనులకు సహకారం
- భక్తులకు వసతి గదుల నిర్మాణానికి సహకరిస్తా
- రాజ్యసభ సభ్యుడు, హెటిరో ఫార్మసీ చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి



**జమ్మికుంట,జూలై 21(నినాదం న్యూస్):**
అపర అయోధ్యగా పేరుగాంచిన ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ను రాజ్యసభ సభ్యుడు , హెటెరో డ్రగ్స్ అండ్ ఫార్మసీ చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. దర్శనానికి వచ్చిన రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథి రెడ్డి కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం వారికి ఆలయ ప్రాంగణంలో ఆశీర్వచనం చేశారు..ఈ సందర్భంగా బండి పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ గతంలో దేవాలయంకు సాలహారం, రాజగోపురం తో పాటు దేవాలయంలో లోపల గ్రానైట్ వేయించుటకు గాను 3 కోట్ల రూపాయల నిధులను అందించి నిర్మించనాని భవిష్యత్ లో ఆలయానికి దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతి గదులు, ఇతర అభివృద్ధి నిమిత్తం నిధులు విడుదల చేస్తానని తెలిపారు..అనంతరం ఆలయ అభివృద్ధి కి కృషిచేస్తున్న బండి పార్థసారథి రెడ్డి కి ఆయన అభిమానులు, భక్తులు ఆలయ సిబ్బంది శాలువతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కందుల సుధాకర్, ఆలయ అర్చకులు, స్థానిక నేతలు కంకణాల సురేందర్ రెడ్డి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు..

## చిత్రలేఖనం కళాకారునికి సన్మానం



**మల్యాల, జులై 21(నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా చెన్నూరు కు చెందిన ప్రముఖ చిత్ర లేఖ కళాకారులు వేల్పుల పోచం ను మల్యాల భక్త మార్కండేయ నాటకం మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. వేల్పుల పోచం 2410 రోజులపాటు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర చేపట్టి సుదీర్ఘకాలం 28 రాష్ట్రాల్లో తిరిగి 9 శక్తిపీఠాలు, 8 జ్యోతిర్లింగాలు దర్శించుకుని, ఆయా రాష్ట్రాలలోని సంస్కృతి, సంప్రదాయాలను అధ్యయనం చేసి ,అక్కడి పండగలను, ఉత్సవాలను ఎక్కడికక్కడే చిత్ర లేఖనం ద్వారా అద్భుతమైన చిత్రాలు గీశారు. కాగా అయన ఆదివారం రోజున కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మార్కండేయ నాటక కళామండలి ఆయనను మల్యాల గ్రామానికి ఆహ్వానించి ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ నాటక మండలి వ్యవస్థాపకులు రాగుల రవీందర్, పద్మశాలి సంఘం నాయకులు బోడ గోవర్ధన్, గాజుల రాములు, ఆర్ఎస్ఎస్ కార్యవాహ ముదాం శ్రీనివాస్, గాజుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆరో వార్డు ప్రజల సంక్షేమమే నాకు ముఖ్యం

## -వరద కాలువ లోని చెత్తను తొలగించిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్





**జమ్మికుంట, జూలై 21 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న వరద కాలువను వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయం నుంచి కాల్వ వెంట తిరుగుతూ కాలువలో ఉన్న చెత్త ప్లాస్టిక్ బాటిల్స్ ని మున్సిపల్ సిబ్బందితో కలిసి చెత్తను తొలగించిన ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరో వార్డు ప్రజల సంక్షేమమే తనకు ముఖ్యమని గత వర్షాకాలంలో ఎదురైన చేదు అనుభవం పునరావృతం కాకుండా ఉండేందుకు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు హౌసింగ్ బోర్డ్ వరద కాలువ నీటి ప్రవాహం పెరిగి పోతుండడంతో ఉదయం 6 గంటల నుండి వరద కాలువ వెంబడి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నడుస్తూ వరద కాలువలో వస్తున్న ప్లాస్టిక్ బాటిల్ సంచులు చెత్తను మున్సిపల్ సిబ్బందితో వరద నీరు సాఫీగా వెళ్లేందుకు పని చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వర్షాకాలం వచ్చిందంటే హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఉంటారని భారీ వర్షాలు పడితే వరద కాలువ నిండి వర్షపు నీరు ఇళ్లల్లోకి రావడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వంలో వరద కాలువ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు వినతిపత్రం సమర్పించిన అప్పటి అధికారులు నాయకులు పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఇదే విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను రెండు రోజుల క్రితం హైదరాబాదులో కలిసి హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని కోరాగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు నరేష్ తెలిపారు. ఈ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరెంటు స్తంభాలను ఇంటిపై ఉన్న వైర్లను ఎట్టి పరిస్థితుల్లో ముట్టు కోవద్దని సూచించడం జరిగింది వార్డులో ఏమైనా కాలువలకు సంబంధించిన ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు. సమస్య ఉన్నప్పుడు అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందిస్తానని హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని వారికోసం ఏ పనైనా చేస్తానని ఆయన అన్నారు.

## వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి



**జగిత్యాల,జూలై 21(నినాదం న్యూస్):** జిల్లా కేంద్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణ శాఖ అరేజ్ అలెర్ట్ జారీ చేసిన దృశ్య జగిత్యాల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.భారీ వర్షాల ముప్పు ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిథిలమైన ఇళ్లు, విద్యుత్ సమస్యలుంటే కౌన్సిలర్లుకు, మున్సిపల్, విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఉద్యోగులు, అధికారు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల వల్ల కలిగే సిజినల్ వ్యాధులు రాకుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోనీ, చెత్తను తమ మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అప్పగించాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న గృహములలో ఉండకూడదని, అలాగే విద్యుత్ స్తంభాల దగ్గరకు ఎవరు వెళ్లకూడదని, ప్రజలు అధికారుల, ప్రజాప్రతినిధుల సూచనలు సలహాలు పాటించాలన్నారు.

## ప్రమాదకర డ్రైనేజీ కల్వర్టును పరిశీలించిన చైర్పర్సన్



**జగిత్యాల,జూలై 21 (నినాదం న్యూస్):** పట్టణంలోని బైపాస్ రోడ్డు 19వ వార్డులో నివాస గృహంకు అనుకోని రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న డ్రైనేజ్ కల్వర్టు ను ఆదివారం జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి పరిశీలించారు.అధిక డ్రైనేజీ వర్షం నీరు ప్రవహస్తుండడంతో కల్వర్టు సగం కూలిందని త్వరలోనే కల్వర్టు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. జగిత్యాల బైపాస్ రోడ్డు పై రహదారి ఇరువైపుల ప్రమాదకరమైన చెట్లు విద్యుత్ స్తంభాలు, భారీ వర్షం కారణంగా కూలి ప్రమాదాలు జరుగతున్నాయని వెంటనే బైపాస్ రోడ్డు మీద ఉన్న చెట్లను చెట్ల కొమ్మలు తొలగించాలని అధికారులకు మున్సిపల్ చైర్పర్సన్ ఆదేశాలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శంకర్ ఉన్నారు.

## సుడా చైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఇంగిలే రామారావు



**జమ్మికుంట, జులై 21 (నినాదం న్యూస్) :** శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంగిలే రామారావు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా వివిధ సేవలు అందించిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సుడా చైర్మన్ గా ఎన్నికై నేడు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారికి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో చిరు సన్మానం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌడిశాల పరమేష్ గోలి కిరణ్ ఉప్పుల అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్‌కు శుభాకాంక్షల వెల్లువ

### -మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఫిషర్మెన్ బండి మల్లేష్



**జమ్మికుంట, జూలై 21(నినాదం న్యూస్) :** రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ నియమించబడ్డ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హైదరాబాదు లోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ జిల్లా ఫిషర్మెన్ అధ్యక్షుడు బండి మల్లేష్. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతనంగా నియమించబడ్డ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల ఫిషరీస్ అధ్యక్షుడు ఎలవేణి సదయ్య డి ఎఫ్ సి చైర్మన్ పెసర కుమారస్వామి కందుల శ్రీనివాస్ మంచిర్యాల జిల్లా డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## రెనే హాస్పిటల్ సౌజన్యంతో స్కైఫిట్ నెస్ జిమ్ క్లబ్ ప్రారంభోత్సవం

### -హాజరైన చైర్మన్ రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ అధినేత ప్రొ.డా.బంగారి స్వామి



**కరీంనగర్, జులై 21(నినాదం న్యూస్ ):** స్థానిక ఆర్ బి గెస్ట్ హౌస్ ప్రాంతంలో రెనే స్కైఫిట్ నెస్ క్లబ్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సంయుక్తంగా ఈ జిమ్ ,ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ చైర్మన్ రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ అధినేత ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ, వైద్య సేవలతో పాటు ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ హెల్త్ క్లబ్ ప్రారంభించడం జరిగింది అని, ప్రతి ఒక్కరి జీవితంలో వ్యాయామానికి ఖచ్చితమైన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ వయసుతో నిమిత్తం లేకుండా వ్యాయామం చేయాలి అని, ఈ జిమ్ లో సుశిక్షితులైన సిబ్బంది ద్వారా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.జిమ్ మేనేజింగ్ డైరెక్టర్, నేషనల్ బాడీ బిల్డింగ్ రిఫరీ, తెలంగాణా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఇంతియాజ్ మాట్లాడుతూ,కరీంనగర్ లో అత్యున్నత అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పరికరాలను ఈ జిమ్ లో ఏర్పాటు చేశామని, కరీంనగర్ లో మొట్ట మొదటి యూనిసెక్స్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగింది అని స్త్రీ, పురుషులకు ప్రత్యేక ట్రైనింగ్ కలదని తెలిపారు. కరీంనగర్ టౌన్ ఏసిపి నరేందర్, టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ .పి.విజయ్ కుమార్, స్థానిక కార్పొరేటర్ వాల రమణా రావు, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు ఇప్పించాలి

### -ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతి



**జగిత్యాల,జూలై 21 (నినాదం న్యూస్):** గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ ప్రకారం 3797 మంది 61 ఏళ్ళు పైబడిన విఆర్ఏ ల వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు ఇప్పించాలని ఆదివారం నాడు కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య (వారసత్వ) నియామకాల కోసం జి.ఓ. ఎం.ఎస్. నెం. 81 %డ% 85 ప్రకారం 3797 మంది 61 ఏళ్ళు పైబడిన వారి వారసులకు ఉద్యోగ నియామకం కోసం జీవోలు జారీ చేయబడ్డాయని తెలిపారు. కాని జీవోలపైన స్టే ఉన్న కారణంగా నియామక ఉత్తర్వులు ఇవ్వలేదని 2023,11,21 హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులనుసారం జిఓ నెం. 81 పైన గల స్టే ఎత్తివేసిన విషయం గురించి ఎమ్మెల్సీకి వివరించారు.గత 5 నుండి 10 సంవత్సరాలుగా 61 ఏళ్ళు దాటిన విఆర్ఏ వారసులు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండడం వలన సేవలను ఎమ్మార్వో కార్యాలయాలలో అందిస్తూనే ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి మావంతు కృషి కూడా చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో గల 3797 మంది 61 ఏళ్లు నిండిన విఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వనందు వల్ల తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, మానసికంగా కూడా ఎంతో కుంగిపోతున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటి వరకు 17 మంది విఆర్ఏలు కూడా మరణించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెం. 81, 85 ప్రకారం మొత్తం 20556 మంది విఆర్ఏలలో 16758 మంది వివిధ డిపార్ట్మెంట్లలో వారి వారి అర్హతలను బట్టి నియామక ఉత్తర్వులు, ఐడీలు కూడా ఇవ్వడం జరిగిందని, కాని 61 ఏళ్ళు పైబడిన విఆర్ఏ వారసులకు ఇప్పటి వరకు ఎలాంటి నియామక ఉత్తర్వులు ఇవ్వలేదని, గత 10 నెలలుగా 20555 విఆర్ఏలు చేయవలసిన విధులను 3797 మంది మాత్రమే నిర్వహిస్తున్నట్లు వివరించారు. 3797 మంది 61 ఏళ్ళు పైబడిన విఆర్ఏల వారసులకు నియామక ఉత్తర్వులు ఇప్పించి తమ కుటుంబాలను ఆదుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ఇచ్చిన వినతి పత్రంలో సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.

## గోసంగి కుమ్మరి కులస్థుల పోచమ్మ బోనాలలో పాల్గొన్న సుడా చైర్మన్



**కరీంనగర్, జులై 21(నినాదం న్యూస్ ):** గోసంగి కుమ్మరి కులస్థుల పోచమ్మ బొనాలలో ఆదివారం సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.బైపాస్ లోని దేవుళ్ళపురిలో ఉన్న పోచమ్మ గుడిలో కుమ్మరి కులస్థుల బోనాల పూజలో పాల్గొన్న నరేందర్ రెడ్డికి డప్పు సప్పుల్లతో స్వాగతం పలికారు.పూజ అనంతరం కుమ్మరి కుల ప్రతినిధులు మహిళలు పోచమ్మ గుడి అభివృద్ధికి సహకరించాల్సిందిగా నరేందర్ రెడ్డిని కోరారు.జ్యోతినగర్ లోని సంతోషిమాత దేవాలయం నుండి గోసంగి కుల ప్రతినిధులు మహిళలు బోనాలెత్తుకొని పోచమ్మ గుడి వరకు వెళ్లారు.ఈ బోనాలలో పాల్గొన్న కోమటిరెడ్డి పోచమ్మ గుడి వరకు వెళ్లి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో కుమ్మరి కుల ప్రతినిధులు రాధారపు శ్రీనివాస్,కొరేపు లక్ష్మయ్య, నాంపల్లి శంకర్,సదానందం,గోసంగి కుల ప్రతినిధులు మామిడిపల్లి రమేష్, కామారపు రమణ,రామచంద్రం,సత్యం, శ్రీకాంత్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి,పెద్దిగారి తిరుపతి పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

### గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న జంటలు



**జమ్మికుంట, జూలై 21 (నినాదం న్యూస్):** ఇల్లంతకుంట మండల కేంద్రంలో గల అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతినెల పౌర్ణమి రోజు నిర్వహించే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆదివారం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సంస్థాన్ అధ్యక్షుడు కాసం నాగరాజు మాట్లాడుతూ, ప్రతి నెల పౌర్ణమి రోజు నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతాలను ఈ నెల కూడా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా చాలామంది జంటలు సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జంటలకు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని 14 జంటలు స్వామి వారి గతంలో కూర్చొని పూజా కార్యక్రమాలు నిర్వహించారని ఆయన తెలిపారు. ప్రతి నెల పౌర్ణమి రోజున నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అనుకునే వైశ్య కుల బాంధవులు ముందుగా సంస్థాన్ కార్యాలయంలో వారి గోత్రనామాలు వ్రాయించుకొని రసీదు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాసం నాగరాజు సెక్రటరీ సుద్దాల శ్రీనివాస్ ట్రెజరర్ దొడ్డ వెంకటేశ్వర్లు సలహాదారు ఖమ్మం పాటి శివశంకర్ అడిషనల్ సెక్రెటరీ రేణికుంట రాజు ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాస్ చిదురాల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు గుడివాడ వెంకట సతీష్ వంగల ప్రవీణ్ కుమార్ మాడిశెట్టి రాంబాబు కొమురవెల్లి శివకుమార్ అయితు గంగాధర్ రమేష్ ప్రభాకర్ ఇమ్మడి స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దు

### బస్టాండ్‌లో ప్రయాణికులకు సూచనలు చేసిన పట్టణ సీఐ



**జమ్మికుంట, జూలై 21 (నినాదం న్యూస్) :** ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసేటప్పుడు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయాణం చేసేటప్పుడు విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని అపరిచిత వ్యక్తులను నమ్మి మీ లగేజీ ని వారికి ఇవ్వొద్దని జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి ప్రయాణికులకు సూచించారు. ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులను ఉద్దేశించి సీఐ మాట్లాడుతూ, ప్రయాణాలు చేసేటప్పుడు అమాయకులను మోసం చేసి తమ విలువైన వస్తువులను దొంగిలించడానికి దొంగలు తిరుగుతూ ఉంటారని మీరు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న విలువైన వస్తువులు కోల్పోతారని ఆయన తెలిపారు. మీకు పరిచయం లేని వ్యక్తులు మీతో మాట ముచ్చట కలుపుతూ పరిచయం వేసుకొని మీ విలువైన వస్తువులను తీసుకెళ్లే అవకాశాలు ఉంటాయని ఎవర్ని కూడా గుడ్డిగా నమ్మ కూడదని సిఐ వారికి సూచించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానస్పదంగా కనబడితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. అంతేకాకుండా మీరు మీ పిల్లల విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని వారు చదువుకోవడానికి సిటీకి వస్తు పోతూ ఉంటారని పిల్లలు ఏం చదువుతున్నారు ఎక్కడ తిరుగుతున్నారు అనే విషయాలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి వారిపై నిఘా ఉంచుకోవాలని వారికి సూచించారు. ముఖ్యంగా యువత చెడి పోవడానికి కారణమైన గంజాయి సిగరెట్లు గుడుంబా మత్తు పదార్థాలకు అలవాటుపడే అవకాశం ఉంటుంది కనుక వారిని జాగ్రత్తగా గమనించాలని ఎప్పటికప్పుడు వారు ఏం చేస్తున్నారు చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నదని ఆయన తెలిపారు. యువత కూడా చెడు మార్గంలోకి వెళ్లకుండా తమ బంగారు భవిష్యత్తు కొరకు కష్టపడి చదువుకొని కన్న తల్లిదండ్రులకు ఉన్న ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఒక నిర్దిష్టమైన గమ్యాన్ని ఏర్పరచుకొని ఆ గమ్యం చేరేవరకు విశ్రాంతి లేకుండా కష్టపడి చదువుకొని మంచి ఉద్యోగంలో స్థిరపడాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది ప్రయాణికులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**జమ్మికుంట, జులై 22 (నినాదం న్యూస్) :** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే చదివావమ్మా చదువులమ్మ చెట్టు నీడలో అంటూజమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2003-2006 బీకాం డిగ్రీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురు పౌర్ణమి సందర్భంగా ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన డిగ్రీ కళాశాల లెక్చరర్స్ డాక్టర్. చంద్రమౌళి, ఎన్ సి సి కెమిస్ట్రీ లెక్చరర్ చంద్రమేళి కామర్స్ లెక్చరర్ లింగారెడ్డి విజేందర్ రెడ్డి ప్రవీణ్ కుమార్ ల కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు,లెక్చరర్ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుకున్నప్పుడు ఉన్న స్నేహ బంధాన్ని ఇప్పుడు కూడా ఎవరు ఎక్కడ ఉన్నా ఆపదలో ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ స్నేహబంధాన్ని పెంచుకోవాలని అందరూ ఏ స్థాయిలో ఉన్న ఒకరినొకరు తోడ్పాటు అందించుకొని ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1982 సంవత్సరంలో ఆదర్శ డిగ్రీ కళాశాల గా ఏర్పడి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని డిగ్రీ కళాశాలగా మార్చుకొని ఎంతోమంది విద్యార్థులను డాక్టర్లుగా, లాయర్లుగా, ఉద్యమకారులుగా, విద్యావేత్తలుగా తయారుచేసి వివిధ రంగాల్లో వారు నైపుణ్యం సాధించుకుంటున్నారని జమ్మికుంట డిగ్రీ కళాశాల చరిత్ర పూర్వపరాలను లెక్చరర్లు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కొలుగూరి సురేష్, వడ్లూరి కిషోర్, మైనర్, కిరణ్, హాజరత్ పాషా, జగన్, శ్రీకాంత్ తహేర, అలియాంజ్, అఖండేశ్వరి, అలివేని, నసీమా, రమ్యకృష్ణ లతోపాటు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు

### మడేలయ్య, మైసమ్మకు పూజలు చేసి

## మొక్కులు చెల్లించుకున్న మేయర్



**కరీంనగర్, జులై 21(నినాదం న్యూస్ ):** ప్రతి ఏటా ఆషాడ మాసంలో అమ్మవార్లకు ఆనవాయితీగా బోనాలతో మొక్కులు చెల్లించడం తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయం అన్నారు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు. కరీంనగర్ లో ఆదివారం రోజు 53 వ డివిజన్ లో మైసమ్మ బోనాలు, 33 వ డివిజన్ లో మడేలయ్య బోనాల జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై బోనమెత్తారు. 53 వ డివిజన్ లో గోదాంగడ్డ మైసమ్మ దేవాలయంలో 33 వ డివిజన్ భగత్ నగర్ మడేలయ్య దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుచున్నారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, నగరంలో ప్రతి ఏటా ప్రజలు గ్రామ దేవతలుగా కొలిచే పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, పెదమ్మ తల్లి అమ్మవార్లకు బోనాలతో మొక్కులు చెల్లించుకోవం గత పూర్వం నుండి వస్తున్న ఆనవాయితీ అన్నారు. ఇందులో బాగంగానే నగర వ్యాప్తంగా ప్రత్యేక ఆషాడమాసంలో వివిధ వర్గాల ప్రజలు తమ తమ ఇష్టదేవతలకు బోనాలు చేసి పెద్ద ఎత్తున జాతర చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయం ప్రకారం ప్రజలు బోనాలతో మొక్కులు చెల్లించుకొని చల్ల చూడాలని దేవతలకు మొక్కుబడులు చెల్లిస్తారని అన్నారు. ఈ బోనాల మహోత్సవం లో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని మొక్కు బడులు చెల్లించుకున్నట్లు తెలిపారు. అమ్మవార్ల ఆశీస్సులతో నగర ప్రజలు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవిస్తూ, కోరిన కోర్కెలు నెరవేరాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పోరేటర్ తుల శ్రీదేవి చంద్రమౌళి, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**మల్యాల, జులై 21(నినాదం న్యూస్):** తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసిన సంఘటన ఆదివారం రాత్రి మల్యాలలో చోటు చేసుకుంది. పుప్పాల దేవయ్య అనారోగ్య కారణం తో ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బీరువా పగలగొట్టి బంగారు బిస్కట్, రూ" 44 వేల నగదు దొంగలించినట్లుగా దేవయ్య తెలిపాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. సిఐ నీలం రవి పరిశీలించి డాగ్ స్క్వాడ్, క్లోజ్ టీం ల ద్వారా వేలిముద్రలు సేకరించారు.

## అవని

### శరీరంలో జింక్ లోపిస్తే ఏం జరగుతుందో తెలుసా..?

కొందరు వ్యక్తులు తరచుగా నీరసంగా, బలహీనంగా, అలసటగా భావిస్తారు.. ఇలాంటి సమయంలో చురుకుగా ఉండరు%ా% ఏ పని చేయాలనిపించదు.. ఇలానే మీకు కూడా తరచూగా అనిపిస్తుంటే..ఈ లక్షణాలను అస్సలు విస్మరించవద్దు. ఎందుకంటే శరీరంలో ఏదైనా విటమిన్ లోపం కావొచ్చు.. ఇలాంటి లక్షణాలు శరీరంలో జింక్ లోపాన్ని సూచిస్తాయి.. వాస్తవానికి శరీరం ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలంటే అందులో పోషకాల లోపం లేకుండా చూసుకోవాలి.. అయితే.. జింక్ అనేది శరీరంలో ముఖ్యమైన పాత్ర పోషించే ముఖ్యమైన ఖనిజం.. అటువంటి పరిస్థితిలో, దాని లోపం కారణంగా, శరీరంలో అనేక రకాల సమస్యలు కనిపించడం ప్రారంభమవుతుంది.. జింక్ లోపం వల్ల శరీరంలో కనిపించే లక్షణాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం..

**జింక్ లోపాన్ని ఎలా గుర్తించాలి**

మన శరీరంలో ఉండే పోషకాలు వివిధ రకాలుగా పనిచేస్తాయి. వాటిలో జింక్ కూడా ఒకటి. ఇది శరీరానికి చాలా ముఖ్యమైన ఖనిజం. ఇవి శరీరానికి అనేక విధాలుగా పని చేస్తాయి. అయితే.. శరీరంలో జింక్ లోపం ఉంటే, దానిని సకాలంలో గుర్తించి ఈ సమస్యను దూరం చేసుకోవడానికి ప్రయత్నించాలి.. లేకపోతే భవిష్యత్తులో చాలా అనారోగ్య సమస్యలను ఎదుర్కొవలసి వస్తుంది. శరీరంలో జింక్ లోపం ఉన్నప్పుడు, విరేచనాలు, జుట్టు రాలడం, రోగనిరోధక శక్తి బలహీనపడటం, ఏదైనా గాయం నయం చేసే ప్రక్రియ నెమ్మదిగా మారుతుంది.

**ఇలాంటి లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకండి..**

ఆకలి లేకపోవడం: శరీరంలో జింక్ లోపం ఉన్నప్పుడు, రుచి, వాసన భావం క్షీణించడం ప్రారంభమవుతుంది. దీని కారణంగా ఆకలి తగ్గడం ప్రారంభమవుతుంది. మీరు తక్కువ ఆహారం తీసుకుంటుంటే.. వైద్యుడిని సంప్రదించడం మంచిది..తరచుగా అంటువ్యాధులు: మీ శరీరంలో తరచుగా ఇన్ఫెక్షన్లు వస్తుంటే, శరీరంలో జింక్ లోపం ఉందని అర్థం చేసుకోండి. జింక్ లోపం కారణంగా, రోగనిరోధక శక్తి కూడా బలహీనపడటం ప్రారంభమవుతుంది. దీని కారణంగా పదేపదే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. బాక్టీరియా, వైరస్లు శరీరంపై దాడి చేయడం ప్రారంభిస్తాయి.గాయాలు త్వరగా మానవు: కణ విభజన, ప్రోటీన్ సంశ్లేషణకు జింక్ అవసరం. ఇది గాయాలను నయం చేయడానికి పనిచేస్తుంది. అటువంటి పరిస్థితిలో, గాయం నయం కావడానికి సమయం పడుతుంది. దీని కారణంగా గాయం ఇన్ఫెక్షన్ పెరగడం ప్రారంభమవుతుంది.కళు %-% చర్మ సమస్యలు: శరీరంలో జింక్ లోపం ఏర్పడినప్పుడు, దాని లక్షణాలు శరీరంపై కనిపిస్తాయి. దీని కారణంగా, శరీరంపై ఎర్రటి దద్దుర్లు, మచ్చలు, మొటిమలు కనిపిస్తాయి. కంటి సమస్యలు కూడా మొదలవుతాయి.. అందుకే.. కళ్లతోపాటు చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే, మీ శరీరంలో జింక్ లోపం లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం.జుట్టు రాలడం: జింక్ లోపం వల్ల జుట్టు కూడా వేగంగా రాలడం ప్రారంభమవుతుంది. అదే సమయంలో జుట్టు సన్నగా మారుతుంది. జుట్టు రంధ్రాల ఆరోగ్యానికి అవసరమైన ఉత్పత్తికి జింక్ ముఖ్యమైనది.

## హడలెత్తిస్తున్న నిపా వైరస్.. కేంద్రం అప్రమత్తం



కేరళలో ఓ 14 ఏళ్ల బాలుడి ప్రాణాలు బలితీసుకున్న 'నిపా' వైరస్‌పై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆ మరణం నిపా వైరస్ కారణంగానే సంభవించిందని ధృవీకరించుకున్న వెంటనే కేరళకు వైద్య బృందాన్ని పంపించింది.ప్రాణాంతకంగా మారిన ఈ వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు చర్యలు చేపట్టింది. కేరళ రాష్ట్రానికి ఆ మేరకు సూచనలు జారీ చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయాన్ని అందిస్తామని వెల్లడించింది. కేస్ ఇన్వెస్టిగేషన్, వ్యాధి సంక్రమణ విస్తృతిని గుర్తించేందుకు సాంకేతిక సహాయాన్ని అందించనుంది. కేరళలోని మల్లాపురం జిల్లాలో నిపా వైరస్ కేసు నమోదైంది. మల్లాపురానికి చెందిన 14 ఏళ్ల బాలుడు ఆ వ్యాధి లక్షణాలతో బాధపడుతుండడంతో కోజికోడ్‌లోని ఉన్నత ఆరోగ్య కేంద్రానికి తరలించే ముందు పెరింతల్‌మన్నలోని ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో చేర్చారు. అయితే ఆ వ్యాధి తీవ్రత కారణంగా బాలుడు మృతి చెందాడు. అప్పటికే రక్తం నమూనాలను పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (%చీ×ు%)కి పంపగా 'నిపా' వైరస్ సోకినట్లు ల్యాబ్ టెస్టులో తేలింది. వెంటనే అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం కేరళ ప్రభుత్వానికి అవసరమైన సూచనలు చేస్తూ నిపుణులైన వైద్య బృందాన్ని ఆ రాష్ట్రానికి పంపించింది.రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన తక్షణ ప్రజారోగ్య చర్యలను కేంద్రం సూచించింది: నిపా వైరస్ సోకినట్టు గుర్తించిన రోగి కుటుంబం, ఇరుగు పొరుగు కుటుంబాలు, కాలనీల్లో యాక్టివ్ కేసుల కోసం పరీక్షలు నిర్వహించాలిగత 12 రోజులలో యాక్టివ్ కాంటాక్ట్ ట్రేసింగ్ (రోగిని కలిసిన వ్యక్తుల కాంటాక్ట్ ట్రేసింగ్).కాంటాక్ట్ ట్రేసింగ్ చేసి, వారిని కఠినమైన నిర్బంధం (క్వారంటైన్)లో ఉంచడం, అనుమానిత లక్షణాలు కల్గినవారిని మిగతావారి నుంచి దూరంగా ఉంచడంకాంటాక్ట్ ట్రేసింగ్ చేసినవారి నమూనాల సేకరించి, ల్యాబ్ టెస్టుల కోసం సురక్షితంగా తరలించడంకేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ జాతీయ 'వన్ హెల్త్ మిషన్' నుంచి బహుళ-సభ్య జాయింట్ రెస్పాన్స్ టీమ్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వారు నిపా కేసులపై దర్యాప్తు చేయడంతో పాటు ఎపిడెమియోలాజికల్ లింకేజీలను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన సాంకేతిక సహాయం అందిస్తారని కేంద్రం తెలిపింది.అదనంగా, రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు, రోగులకు అందించే చికిత్సలో భాగంగా మోనోక్లోనల్ యాంటీబాడీలను కేరళ రాష్ట్రానికి పంపించింది. అలాగే రోగి కాంటాక్ట్ ట్రేసింగ్ వ్యక్తుల నుంచి అదనపు నమూనాలను పరీక్షించడానికి మొబైల్ -3 ప్రయోగశాలను కోజికోడ్‌కు పంపించగా, ఇప్పటికే అక్కడికి చేరుకు న్నట్టు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మోనో క్లోనల్ యాంటీబాడీస్ రోగి చనిపోడాని కంటే ముందే అక్కడికి చేరుకున్నప్పటికీ, రోగి పరిస్థితి విషమించడంతో వాటిని ఉపయోగించడానికి వీలు కాలేదు. గబ్బిలాలే కారణం: గతంలో కూడా నిపా వైరస్ వ్యాధి వ్యాప్తి కేరళలో జరిగింది. గత ఏడాది కోజికోడ్ జిల్లాలోనే ఈ వైరస్ కేసులను అధికారులు గుర్తించారు. పండ్లను తినే గబ్బిలాలే నిపా వైరస్ విషయంలో రిజర్వాయర్లుగా పనిచేస్తున్నాయి. అనేక ప్రాణాంతక వైరస్‌లకు గబ్బిలాలు నిలయం అన్న విషయం తెలిసిందే. గబ్బిలాలు కొరికిన పండ్లను తిన్నవారికి నిపా వైరస్ సోకుతోంది. ఆ తర్వాత ఒక రోగి నుంచి మరొకరికి ఈ వ్యాధి సంక్రమణ జరుగుతోంది. వైరస్ వ్యాప్తిని కట్టడి చేయడం ద్వారా ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా చూసుకోవాల్సి ఉంటుంది. గతంలో కోవిడ్-19 సమయంలో అనుసరించిన కఠిన క్వారంటైన్ విధానాలతోనే ఈ ప్రాణాంతక వ్యాధిని నివారించగలం. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అమలు చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉంది.

### ఈ సమయంలోనే

## ఫుడ్ పాయిజన్ ఎక్కువ..





వర్షా కాలం అంటేనే రోగాల కాలం అని చెబుతారు. వర్షాకాలంలోనే అనేక రకాల జబ్బులు, వ్యాధులు వస్తాయి. వర్షాకాలం ఉండటానికి హాయిగా ఉన్నా.. సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుంది.ముఖ్యంగా ఈ సమయంలోనే ఎక్కువగా ఫుడ్ పాయిజన్ అవుతుంది.కేవలం ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. లేదంటే జీర్ణ సమస్యలు రావడం ఖాయం. కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం వలన డయేరియా, అజీర్తి సమస్యలు వస్తాయి. కాబట్టి ఆరోగ్యం పట్ల జాగ్రత్త చాలా అవసరం.ఈ సమయంలో బయట ఆహారం తినకపోవడమే చాలా మంచిది. ఇంట్లో పరిశు భ్రమైన ఆహారం తీసుకోవాలి. కూరగాయలు, పండ్లు శు భ్రంగా కడిగి మాత్రమే తీసుకోవాలి. లేదంటే ఆరోగ్యం పాడవుతుంది.ముఖ్యంగా పాల ఉత్పత్తుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వీటి ఎక్స్ పైరీ డేట్ చూసుకుని వాడాలి. ఫ్రిజ్‌లో ఎక్కువ రోజులు నిల్వ చేసిన ఆహారం తీసుకోక పోవడమే మంచిది. ఇలాంటి ఆహారాలు తినడం వల్ల వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి.అదే విధంగా ఎలాంటి ఆహారాలు తీసుకునే ముందు అయినా కాళ్లు, చేతులు అనేవి శుభ్రంగా కడిగి తీసుకోవాలి. చేతులు కడిగే వంట చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ తాకకూడదు. బయట నీరు కూడా తాగకూడదు. ఇంట్లోకి సూక్ష్మ క్రిములు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

### చపాతి చేసేటప్పుడు

## పిండిలో ఇది కలపండి..

**-కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది!**



ఈ రోజుల్లో వృద్ధుల నుండి యువకుల వరకు కూడా అధిక రక్తపోటు, మధుమేహం, గుండె సమస్యలతో బాధపడుతున్నారు. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం దీనికి ఒక కారణం.రక్తంలో కొలెస్ట్రాల్ పెరగడానికి కారణాలలో ఒకటి అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, క్రమరహిత జీవనశైలి. అందుకే కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి మీరు తినే వాటిపై జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం.రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడానికి చాపాతిలు తయారు చేసేటప్పుడు ప్రతిరోజూ పిండితో ఈ ప్రత్యేక పదార్థాన్ని కలపండి. ప్రయోజనాలు ఉంటాయి.రొట్టె తయారు చేసేటప్పుడు ప్రతిరోజూ గోధుమ పిండితో ఓట్ పిండి లేదా ఓట్స్ పౌడర్ కలపండి. ఓట్స్‌లో ఉండే అధిక ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతుంది.వోట్ పిండిలో ఫైబర్ అధికంగా ఉండటమే కాకుండా, పొటాషియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.ఓట్ మీల్ లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫలితంగా ఇది గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం సమస్యలను దూరం చేస్తుంది. అందుకే ఓట్స్ కలిపిన రొట్టె చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.ఓట్‌మీల్‌లో ఫైబర్‌తో పాటు బీటా-గ్లూకోన్ కూడా ఉంటుంది. ఫలితంగా దీన్ని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల శరీర బరువు తగ్గుతుంది. కొలెస్ట్రాల్ శరీర బరువుతో కూడా సంబంధం కలిగి ఉంటుంది.చాలామంది చాపాతి, లేదా రొట్టెకు బదులుగా పాలు లేదా పెరుగుతో కలిపి ఓట్స్ తింటారు. ఉదయం అల్పాహారంలో కూడా ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మీరు అందులో పండ్ల ముక్కలను కూడా జోడించవచ్చు. మధుమేహం, కొలెస్ట్రాల్ నుండి శరీర బరువును నియంత్రించడానికి ఇది ఉత్తమమైన ఆహారం.

### షుగర్ సహా ఆ వ్యాధులకు

## దివ్యౌషధం తులసి..

ప్రస్తుతకాలంలో డయాబెటిస్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో చాలా మంది మధుమేహాన్ని సహజంగా తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.అలాంటి వారికి తులసి దివ్య ఔషధం.. వాస్తవానికి తులసి మొత్తం శరీర ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. రోజూ 5-7 తులసి ఆకులను క్రమం తప్పకుండా తింటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.. శరీరాన్ని రోగాల బారిన పడకుండా చేయడంలో ఇది ముఖ్యపాత్ర పోషిస్తుంది.తులసి ఆకులు కొలెస్ట్రాల్, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్యౌషధం అని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. వీటిలోని ఔషధ గుణాలు.. పలు సమస్యలను వ్యాధులను నియంత్రించడంలో సహాయపడతాయి.. అందుకే వీటిని దివ్యౌషధంగా పరిగణిస్తారు..తులసి ఆకులను తింటే క్యాన్సర్, గుండె జబ్బులు, కీళ్లనొప్పులు తగ్గుతాయి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెరను కూడా నియంత్రించగలదు. తులసిలో యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయి.

### ఫ్లిప్‌కార్ట్‌తో జతకట్టిన

## బజాజ్ కంపెనీ..

**- ఆన్‌లైన్‌లో కూడా బైక్స్ ఆర్డర్ షురూ**



భారతదేశంలో ఇటీవల కాలంలో ఈ-కామర్స్ సైట్స్ ద్వారా అమ్మకాలు బాగా పెరిగాయి. ఈ-కామర్స్ సైట్స్ అయిన అమెజాన్, ఫ్లిప్ కార్ట్ ప్రత్యేక ఆఫర్లతో సేల్స్ డేస్‌ను నిర్వహించడంతో వినియోగదారులు ఆన్‌లైన్ షాపింగ్‌ను ఇష్టపడుతున్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు కూడా డెలివరీ నెట్‌వర్క్‌ను విస్తరించడంతో అమ్మకాలు తారాస్థాయికు చేరాయి. తాజాగా ప్రముఖ కంపెనీ అయిన బజాజ్ ఆటో భారతీయ ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌తో కలిసి పనిచేసినట్లు ప్రకటించింది. ఫలితంగా బజాజ్ మోటార్‌సైకిళ్ల మొత్తం శ్రేణి ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటాయి. ప్రారంభ దశలో ఈ సదుపాయం భారతదేశంలోని 25 నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉంది, అయితే కంపెనీ క్రమంగా దాని పరిధిని విస్తరించాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో బజాజ్ బైక్ ఆన్‌లైన్ డెలివరీ గురించి వివరాలను తెలుసుకుందాం.

ఫ్లిప్‌కార్ట్ కూడా ఇకపై వినియోగదారులు ఎలాంటి శ్రమ లేకుండా తక్కువ ధరకే బజాజ్ బైక్స్‌ను అందిస్తామని ప్రకటించింది. అయితే ఆన్‌లైన్ విక్రయాలను పెంచేందుకు బజాజ్ ఇప్పటికే ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. రూ.5,000 తక్షణ తగ్గింపుతో పాటు 12 నెలల నో-కాస్ట్ ఈఎంఐ, బ్యాంకు కార్డుల ఆఫర్లను అందిస్తుంది.

బజాజ్ ప్రస్తుత పోర్ట్‌ఫోలియోలో భారతదేశంలో వివిధ రకాల ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ప్రపంచంలోనే మొట్టమొదటి సీఎన్‌జీతో నడిచే మోటార్‌సైకిల్ ఫ్రీడమ్‌ను ఇటీవల బజాజ్ విడుదల చేసింది. బజాజ్ లైనప్‌లోని ఇతర బైక్‌లలో ప్లాటినా 100 నుంచి డొమినార్ 400, పల్సర్ ఎన్ఎస్ 400 జెడ్ వంటి పెర్ఫార్మెన్స్ మోటార్‌సైకిళ్లు వంటి సరసమైన ధరలక ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉండనున్నాయి. అలాగే బజాజ్ కంపెనీకు చెందిన ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ఫ్లిప్ కార్ట్‌లో విక్రయించనుంది. ప్రస్తుతం ఈ-చేతక్ ధరలు రూ. 1.10 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతున్నాయి.




## ఆ పరిస్థితుల్లో క్రెడిట్ కార్డు అస్సలు వాడకూడదు..




మార్కెట్లో క్రెడిట్ కార్డు వినియోగం బాగా పెరిగింది. అందరూ ఏదో ఒక కంపెనీ కార్డును కలిగి ఉంటున్నారు. వాటి ద్వారా వచ్చే రివార్డులు, క్యాష్ బ్యాక్స్ ల వంటి ఇతర ప్రయోజనాలతో ఎక్కువశాతం మంది వాటిని వినియోగించేందుకు మొగ్గుచూపుతున్నారు.ఎక్కువగా ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ షాపింగ్, బిల్లుల చెల్లింపు, పెట్రోల్ బంకులలో క్రెడిట్ కార్డులను ఎక్కువగా వాడుతున్నారు. అయితే అన్ని ప్రదేశాల్లో క్రెడిట్ కార్డు వాడటం అంత మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ ప్రశ్నార్థకంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో వ్యక్తులు తమ క్రెడిట్ కార్డు వివరాలు గోప్యంగా ఉంచుకుంటూనే దానిని వాడేటప్పుడు కూడా జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు. ముఖ్యంగా అసురక్షిత వెబ్‌సైట్‌లలో, అవిశ్వసనీయ వ్యాపారుల వద్ద మీ క్రెడిట్ కార్డును వాడటం వల్ల ప్రమాదాలు సంభవిస్తాయని, మోసాలకు ఆస్కారం ఉంటుందని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏయే సందర్భాల్లో క్రెడిట్ కార్డు వాడకూడదు? ఎక్కడ క్రెడిట్ కార్డు వాడితే ఇబ్బందులు ఎదురవుతాయి? ప్రత్యామ్నాయంగా ఏది ఉపయోగించాలి? తెలుసుకుందాం రండి..

**అసురక్షిత వెబ్ సైట్లు..** ఎస్ఎస్ఎల్ ఎన్‌క్రిప్షన్ అనేది మీ బ్రౌజర్ లేదా వెబ్‌సైట్ సర్వర్ మధ్య డేటా ట్రాన్స్ ఫర్ సురక్షితంగా, ప్రైవేట్‌గా ఉందని నిర్ధారిస్తుంది. ఈ ఎన్‌క్రిప్షన్ లేకుండా, మీరు నమోదు చేసే ఏదైనా డేటాను హ్యాకర్‌లు దొంగలించగలరు. దీని కారణంగా, అసురక్షిత వెబ్‌సైట్‌లో మీ ప్రాథమిక క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించడం వల్ల నష్టపోయే అవకాశం ఉంది. హ్యాకర్లు క్రెడిట్ కార్డ్ సమాచారాన్ని దొంగిలించి, అనధికారిక కొనుగోళ్లకు ఉపయోగించవచ్చు లేదా డార్క్ వెబ్‌లో విక్రయించవచ్చు. అందుకే మీరు లావాదేవీలు జరిపే వెబ్‌సైట్‌లు యూఆర్ఎల్ ప్రారంభంలో ప్యాడ్‌లాక్ లేదా ట్యూన్ ఐకాన్ (క్రోమ్ లో)తో ఉండే విధంగా చూసుకోవాలి. ఒకవేళ మీరు అసురక్షిత వెబ్‌సైట్‌లో మాత్రమే అందుబాటులో ఉన్న డీల్‌ను పొందవలసి వస్తే, డిస్పోజబుల్ క్రెడిట్ కార్డ్ వంటి ప్రత్యామ్నాయ చెల్లింపు పద్ధతిని ఉపయోగించి ప్రయత్నించండి.

**పబ్లిక్ వైఫైతో జాగ్రత్త..** విమానాశ్రయాలు లేదా హొటళ్లలో ఉన్న పబ్లిక్ నెట్‌వర్క్‌లు చాలా ప్రమాదకరమైనవి. ఇవి సైబర్ నేరస్థులకు ప్రధాన లక్ష్యాలుగా మారతాయి. ఈ నెట్‌వర్క్‌ల ద్వారా హ్యాకర్‌లు సులభంగా డేటాను దొంగిలిస్తారు. మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి, పబ్లిక్ నెట్‌వర్క్‌లలో మీ ప్రాథమిక క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించకుండా ఉండండి. మొబైల్ డేటా ఎప్పుడూ సురక్షితం.

**షేర్డ్ కంప్యూటర్ కూడా వద్దు..** అదే విధంగా పబ్లిక్ వైఫైతో పాటు పబ్లిక్ లైబ్రరీలు, ఇంటర్నెట్ కేఫ్‌లు, పాఠశాలల్లోని షేర్డ్ కంప్యూటర్‌లు తగిన భద్రతను కలిగి ఉండవు. ఎవరైనా ఈ పరికరాలను ఉపయోగించవచ్చు. వాటిల్లో ఏదైనా సమాచారం దొంగిలించడానికి చాలా ఆస్కారం ఉంటుంది. అందుకే అక్కడ కూడా క్రెడిట్ కార్డులను వాడకపోవడం మేలు.

షాపింగ్ యాప్స్‌తో జాగ్రత్త.. అవిశ్వసనీయ వ్యాపారులు లేదా దుకాణాలు, లేదా అన్ అథరైజ్డ్ షాపింగ్ యాప్స్ లో షాపింగ్ చేయడం వలన నకిలీ ఉత్పత్తిని అందుకోకపోవడం లేదా తక్కువ-నాణ్యత గల వస్తువులను స్వీకరించడం వంటి ప్రమాదాలు ఎల్లప్పుడూ ఎదురవుతాయి. అంతే కాక ఆయా దుకాణాలలో మీ క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించడం వలన వారు మీ సమాచారాన్ని నేరుగా యాక్సెస్ చేయగలరు, వారు థర్డ్ పార్టీలకు మీ సమాచారాన్ని విక్రయించే అవకాశం ఉంది. అలాంటి చోట్ల క్రెడిట్ కార్డు వాడాల్సి వస్తే వర్చువల్ క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించండి. అదే స మయంలో ఆ యాప్, యజమాని గురించి రివ్యూలు చూడండి.

**ట్రయల్ సబ్‌స్క్రిప్షన్స్..** చాలా కంపెనీలు పరిమిత సమయం వరకు ఉచిత యాక్సెస్ వాగ్దానంతో ట్రయల్ సబ్‌స్క్రిప్షన్‌లను అందిస్తాయి. అయితే ట్రయల్‌ని యాక్టివేట్ చేయడానికి తరచుగా క్రెడిట్ కార్డ్ అవసరం. ట్రయల్ వ్యవధి ముగిసిన తర్వాత, మీ కార్డ్ పూర్తి సభ్యత్వం కోసం స్వయంచాలకంగా చార్జ్ చేయబడుతుంది. మీరు గడువు కంటే ముందు ట్రయల్‌ని రద్దు చేయడం మర్చిపోతే, అది స్వయంచాలకంగా చెల్లింపు సభ్యత్వంగా మార్చబడుతుంది. అంతేకాక కొన్ని కంపెనీలు ఉద్దేశపూర్వకంగా ట్రయల్‌ని రద్దు చేయడాన్ని కష్టతరం చేస్తాయి. అది ఊహించని ఖర్చులకు దారి తీస్తుంది. ఆ సమస్యలను నివారించడానికి, ట్రయల్‌ని యాక్టివేట్ చేస్తున్నప్పుడు వర్చువల్ కార్డ్‌ని ఉపయోగించడం మేలు.

## మార్కెట్

### ఎర్రబంగారంలా మారిన టమాటా..? కిలో ధర అంత పలుకుతుందా..!



కర్నూలు జిల్లాలో టమోటా రేట్లు భారీగా పెరుగుతుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. వారం రోజులలో కిలో టమోటా 30 రూపాయలు నుండి 80 రూపాయలకు పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు టమోటా పంటలు దెబ్బతినడం, దిగుబడులు తగ్గిపోవడంతో టమోటా రేట్లు భారీగా పెరుగుతున్నాయి. 30 రూపాయలు ఉన్న కిలో టమోటా రెండు రోజులలో 80 రూపాయలకు పెరిగింది.మరో రెండు, మూడు రోజుల్లో 100 రూపాయలకి చేరే అవకాశం ఉందంటున్నారు మార్కెట్ యాజమాన్యం. గత సంవత్సరం ఇదే ఖరీఫ్ సీజన్లో కిలో టమోటా 200 రూపాయలు పెరిగి రికార్డు సృష్టించిందని గుర్తు చేస్తున్నారు.గతంలో టమోటా పంటకు మంచి రేట్లు ఉన్నాయని రైతులు ఎక్కువ టమోటా పంటను సాగుచేశారు. ఖరీఫ్ సీజన్లో కిలో టమోటా 200 రూపాయల నుండి రెండు రూపాయలు పడిపోయి భారీ స్థాయిలో నష్టపోయారు రైతులు.అయితే ఈ టమోటా పంటను తక్కువ స్థాయిలో సాగు చేయడం.. వేసిన పంట వర్షాల కారణంగా పూర్తి స్థాయిలో దెబ్బతినడంతో టమోటా రేట్లు భారీగా పెరుగుతాయని అంటున్నారు. మరో వారం రోజులు వర్షాలు కురిస్తే టమోటా పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతినే అవకాశం ఉందంటున్నారు రైతులు. తద్వారా రేట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది అంటున్నారు.



## బంగారంపై సులభంగా రుణాలు..

**అతి తక్కువ వడ్డీ రేటు అందించే బ్యాంకులివే..**

భారతీయ సంప్రదాయంలో బంగారానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. పండగలు, శుభకార్యాలు తదితర సమయాలలో బంగారు ఆభరణాలను ధరించడం ఆనవాయితీ. ముఖ్యంగా మహిళలు బంగారంపై ఎంతో ఇష్టం పెంచుకుంటారు.వారు చేసిన పొదుపులో చాలా మొత్తం దీనిపైనే వెచ్చిస్తారు. అలాగే బంగారు ఆభరణాలు మనల్ని అత్యవసర సమయంలో ఆదుకుంటాయి. వాటిపై బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయి. అతి తక్కువ వడ్డీకి బంగారంపై రుణాలను అందజేస్తున్న బ్యాంకులు వివరాలు తెలుసుకుందాం.

**బంగారంపై రుణాలు..**

మిగిలిన రుణాలతో పోల్చితే బంగారం రుణాలు చాలా త్వరగా మంజూరవుతాయి. మన అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయి. బంగారం విలువలో దాదాపు 75 శాతం వరకూ రుణం పొందే అవకాశం ఉంటుంది. ఈ ప్రక్రియ చాలా త్వరగా పూర్తవుతుంది. ప్రస్తుతం 10 గ్రాముల బంగారం ధర రికార్డు స్థాయిలో రూ.75 వేలకు చేరింది. ధర పెరగడంతో బంగారం రుణాల పరిమాణం పెరిగింది. ఎక్కువ బంగారం కలిగి ఉన్న వినియోగదారులు తమ ఆభరణాలను మానిటైజ్ చేస్తారని తెలిసింది. ఏదైనా అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి తమ బంగారాన్ని తాకట్టు పెట్టాలనుకునే వారికి గోల్డ్ లోన్లు చాలా ఉపయోగంగా ఉంటాయి.

**బంగారు రుణాలపై వడ్డీరేట్లు..**

బంగారు రుణాలపై వడ్డీరేటు ఆయా బ్యాంకులపై ఆధారపడి ఉంటుంది. ఒక సంవత్సరం కాల వ్యవధిపై రూ.5 లక్షల రుణాన్ని 8.8 శాతం నుంచి 9.15 శాతం మధ్య వడ్డీతో మంజూరు చేస్తున్నాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక సంవత్సరం కాలపరిమితితో రూ. 5 లక్షల బంగారు రుణంపై 8.8 శాతం వడ్డీ విధిస్తుంది. అన్ని బ్యాంకులకన్నా అతి తక్కువ రేటు ఇదే. రుణానికి సంబంధించిన ఈఎమ్ఐ (ఈక్వేటెడ్ నెలవారీ వాయిదా) రూ. 43,360గా ఉంటుంది.ఇండియన్ బ్యాంక్ కూడా ఏడాది కాలపరిమితితో రూ. 5 లక్షల బంగారు రుణంపై 8.95 శాతం వడ్డీ విధిస్తుంది.

నెలవారీ వాయిదా రూ. 43,390 చెల్లించాలి.కెనరా, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులు కూడా బంగారంపై రుణాలు అందిస్తున్నాయి. ఇవి కూడా ఏడాది కాలపరిమితితో రూ. 5 లక్షలకు 9 శాతం వడ్డీని వసూలు చేస్తున్నాయి. ఈ బ్యాంకులలో నెల వాయిదా రూ. 43,400గా ఉంటుంది.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



**మల్యాల, జులై 21(నినాదం న్యూస్):** తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసిన సంఘటన ఆదివారం రాత్రి మల్యాలలో చోటు చేసుకుంది. పుప్పాల దేవయ్య అనారోగ్య కారణం తో ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి బీరువా పగలగొట్టి బంగారు బిస్కట్, రూ" 44 వేల నగదు దొంగలించినట్లుగా దేవయ్య తెలిపాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. సిఐ నీలం రవి పరిశీలించి డాగ్ స్క్వాడ్, క్లోజ్ టీం ల ద్వారా వేలిముద్రలు సేకరించారు.

### కన్నుల పండువగా

## రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు



**సుల్తానాబాద్, జులై 21 (నినాదం న్యూస్):** గౌడ కులస్తుల ఆరాధ్య దైవ మైన శ్రీ రేణుక ఎల్ల మ్మ తల్లి బోనాలు సుల్తానాబాద్ పట్టణంలో ఆ దివారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించా రు.ఈ బోనాల ఉత్సవాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొన్నారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలను పురస్కరించు కొని మహిళలు భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకొని వీధి వీధిన డప్పు చప్పులతో బైండ్లవారి విన్యా సాలతో,శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా ఎల్లమ్మ ఆలయం వరకుతరలివెళ్లారు.అనంత రం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్,మంద శ్రీనివాస్ గౌడ్,గడ్డం అంజ య్య గౌడ్,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,మంద మల్ల య్య గౌడ్,అంతటిలచ్చయ్య గౌడ్,పొన్నం తిరు పతి గౌడ్,పోడేటి వెంకటేష్ గౌడ్,సంతోష్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్,మంద మధుకర్ గౌడ్, ఆనపురం శ్రీనివాస్ గౌడ్,కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, బ త్తిని కృష్ణ గౌడ్,మంద నాగార్జున గౌడ్,మంద శివ గౌడ్,అంతటి చిరంజీవి,బైరగోని ప్రభాకర్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్,కొయ్యడ అజయ్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్ తో పాటు అధిక సంఖ్యలో గౌడసంఘనాయకులు,యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఓసీపీ-2 ప్రమాద మృతుని

## కుటుంబానికి పరామర్శ



**మంథని జూలై 21 (నినాదం న్యూస్):** ఇటీవల ఓసీపీ-2 గని ప్రమాదంలో మృతి చెందిన ఉప్పు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ లు పరామర్శించారు. ముందుగా మృతుడు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు కుటుంబానికి తమ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, భార్య, పిల్లలు తమకు జరిగిన అన్యాయాన్ని వారికీ వివరించారు. కొత్తగా గెలిచిన యూనియన్ తన భర్తను వేధింపులకు గురిచేస్తున్నారని గడిచిన రెన్నెలలుగా బాధపడుతూ చెబుతుండేవాడని అతని భార్య వాపోయింది. తమ తండ్రి మృతికి అధికారుల వేధింపులు, రక్షణ చర్యలు చేపట్టకుండా పనులు చేయించడమే కారణమని ఆయన కుమారులు తెలిపారు. తమకు న్యాయం చేయాలని వారు కోరగా బీఆరెస్ పార్టీలో పక్షాన అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. వారి వెంట బీఆరెస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్, బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్, రత్నాపూర్ మాజీ ఎంపీటీసీ ధర్ముల రాజసంపత్, ఓసీపీ-2 ఫిట్ సెక్రటరీ వేముల రవిశంకర్, సీనియర్ నాయకులు దేవ శ్రీనివాస్, వేగోలపు మల్లయ్య, దుబ్బాక సత్యరెడ్డి, పుల్లెల కిరణ్, బుద్దె ఉదయ్, మట్ట రాజు తదితరులు ఉన్నారు.

## నర్సాపూర్ నివాసి సృజన్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్



**సుల్తానాబాద్,జులై 21 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్ అంబేద్కర్నగర్ కు చెందిన ప్రముఖ అంబేద్కరి యులు కాంపెల్లి అనిత లక్ష్మణ్ కుమారుడు సృ జన్ కు ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ విభా గం,పర్యావరణశాస్త్రంలో జీవ గార్బేజ్ ఎన్జైమ్ ద్వారా వ్యర్థ జలాల పారిశుధ్యం కోసం తన 6 ఏండ్ల అరుదైనపరిశోధనకు డాక్టరేట్ లభించిం ది.5 ఏండ్ల పాటు యూ.జి.సి అందించే అత్యు న్నత జూనియర్ రీసెర్చ్ ఫెలో ఫెల్లోషిప్ ను మెరి ట్ ద్వారా సాధించారు.సమాజ మేలు కోసం త న పరిశోధన ఉపయోగ పడేలా అన్నివిధాలా ప్రో త్సహించిన తన సూపర్వైజర్ డా.డి.శశికళ,ఎ స్ .టి.ఎం.పన్న సొసైటీ కుటుంబ సభ్యులకు కృ తజ్ఞతలు తెలిపారు.వేప చెట్టుకు వస్తున్న తెగు లు నివారణ కోసం చేసిన పరిశోధనలకు డా.శ శికల,డా.కాముని రాజు తో పేటెంట్ హక్కులు పంచుకున్నారు.తదుపరి పోస్ట్ డాక్టోరల్ ఫెలో చేయాలని ఆలోచిస్తున్నట్టు,అంతర్జాతీయ నిధు లు, పూర్తి ఫండింగ్ వస్తే తప్పకుండా విదేశాల్లో పరిశోధన చేసి చూపిస్తానని సృజన్ తెలిపారు. సృజన్ గురుకుల విద్యార్థి,ఖైరతాబాద్ గవర్న మెంట్ కాలేజిలో డిగ్రీ,ఉస్మానియా యూనివర్సి టీ లోఎం.ఎస్.సి.ఇఫ్లూ ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ నుండి ఎం.ఏ. ఇంగ్లీష్ అండ్ కల్చరల్ స్టడీస్ చేసి,సి ఎస్ ఐ ఆర్ ఎన్ జి ఆర్ ఐ,ఈ పి టి ఆర్ ఐ పని చేసిన్నట్లు ఆయన తెలిపా రు.కాగా మండల విద్యా వంతులు,కు టుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# వైభవంగా క్వారీ దుర్గాదేవి జాతర

**మంచిర్యాల టౌన్ జూలై 21 (నినాదం న్యూస్ ):** మంచిర్యాల పట్టణం పరిసర ప్రాంతానికి అతి సమీపంలో ఉన్న గడపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆషాడ మాసంలో నిర్వహించే దుర్గాదేవి మహా జాతర ఈరోజు నిర్వహించారు. ఆదివారం రోజు కావడంతో సమీప ప్రాంతాలలో గల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని వారి మొక్కులు చెల్లించుకున్నారు . అలాగే కోళ్లను మరియు మేకలను అమ్మవారికి బలి ఇచ్చి వారి పంటలు పండి అధిక దిగుబడి రావాలని వారి కుటుంబాలు చల్లగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. వర్షం పడుతున్న లెక్కచేయకుండా దూర ప్రాంతం నుండి వచ్చే ప్రజలు గొడుగులు పట్టుకొని మరి క్యూలైన్లో వేచి ఉండి అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగింది. మంచిర్యాల నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు అమ్మవారిని దర్శించుకుని వారి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే తో పాటుగా మంచిర్యాల పురపాలక సంఘం ఛైర్పర్సన్ రావుల ఉప్పలయ్య కూడా మొక్కులు చెల్లించుకుని అమ్మవారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. వనజాతరగా పేరొందిన



దుర్గాదేవి జాతరలో అక్కడక్కడ కొన్ని లోపల కనిపించాయి. జాతర వచ్చిన ప్రజలకు నీటి సౌకర్యం కల్పించకపోవడంతో పాటుగా రహదారులు అస్తవ్యస్తంగా గుంతలతో నీటి నిల్వ ఉండడం వలన ప్రజలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు వర్షాధార ప్రభావంతో ప్రజలు వానలో తడుస్తూ ఉండాల్సిన పరిస్థితి.





### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

## శిక్షణ తరగతులను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణరావు

**పెద్దపల్లి రూరల్, జులై21(నినాదం):** అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతో అన్ని వర్గాలకు అవకాశాలు దక్కుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణరావు అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్కేగార్డెన్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూప్రజాస్వామ్యం గొప్పగా వర్ధిల్లాలని అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. ఒక మతానికో, కులానికో కాకుండా దేశ ప్రజలందరికీ మేలు చేసేలా ఆలోచన చేశారన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా ఎంతోమంది సామాజిక, రాజకీయంగా, ఉద్యోగ తదితర అంశాల్లో అవకాశాలు పొందారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే తెలంగాణ రాష్ట్ర కల నెరవేరిందన్నారు.ఆల్ ఇండియా అందేద్కర్ యువజన సంఘం నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు గొప్ప



ఆలోచన విధానంతో ముందుకు పోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు. అంతకుముందు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణారావును ఘనంగా సన్మానించారు.

# శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండొద్దు

మంథని టౌన్ జూలై 21 (నినాదం న్యూస్) శిధిలావ్యవస్థలో ఉన్న ఇళ్లల్లో ఎవరూ ఉండొద్దని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని బోయినిపేటలో శనివారం రాత్రి కురిసిన వర్షానికి కుంట సమ్మయ్య ఇల్లు పైకప్పు కూలి పోయింది. ఈవిషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ అక్కడకు వెళ్లి బాధిత కుటుంబంతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిరుపేదలై నటువంటి కుంట సమ్మక్క, సందీప ఇద్దరు అక్క చెల్లెలు వారి తల్లిదండ్రులు లేకపోవడం తో అనాథలైన వారితో మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడి నిత్యవసర సరుకులు అందిస్తానని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వపరంగా మొదటగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యో విధంగా చేపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంత్ కాంగ్రెస్ నాయకులు పోలు శివ, నరెడ్ల కిరణ్, బయ్యపు లింగయ్య, గుండ రాజు పాల్గొన్నారు.



# శాకాంబరిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**మంథని, జులై 21 (నినాదం న్యూస్):** ఆషాడ పౌర్ణమి సందర్భంగా మంథని పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు శాకాంబరి రూపంలో దర్శనమిచ్చింది. అమ్మవారిన రకరకాల కూరగాయలతో అలంకరించి ఆదివారం ఉదయం అభిషేకం, శ్రీ చక్రార్చన తదితర పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు. ఆలయ పూజారి ప్రశాంత్, అవధానుల శ్రీనివాస్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**సాయిబాబా ఆలయంలో భక్తుల సందడి**

గురు పౌర్ణమి సందర్భంగా మంథని పట్టణంలోని షిరిడి సాయిబాబా ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అధిక సంఖ్యలో భక్తులు సాయిబాబాను దర్శించుకుని పూజలు చేశారు. శనిగల మాలలు, పలు రకాల నైవేద్యాలను సమర్పించారు.

# ఘనంగా గురువులకు సన్మానం

**మంథని టౌన్ జూలై 21 నినాదం న్యూస్:** వ్యాసమహర్షి పుట్టినరోజు అయిన గురు పౌర్ణమి సందర్భంగా చందుపట్ల సుధాకర్ రెడ్డి అధ్యక్షతన, మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలోమంథని ప్రాంతంలో విద్య వ్యవస్థలో విశేషంగా కృషి చేసినటువంటి ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులను ఆదివారంశాలువాలతోసన్మా నించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వేద వ్యాసుని స్ఫూర్తితో మంథని ప్రాంత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ ప్రాంతంలో విద్యావ్యవస్థ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారని ఉత్తమమైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ ప్రాంతంలో ఎంతోమంది ఉన్నారని కొనియాడారు. గురు పౌర్ణమి సందర్భంగా శిరు సత్కారం అందించిన మంథని విద్యార్థి యువతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంథని విద్యార్థి యువత శాశ్వత అధ్యక్షులు కొండల మారుతి , పరంజ్యోతి ,మధు ,నరేందర్, మహేందర్, డాక్టర్ దొమ్మటీ రవి,



కొమరోజు శ్రీనివాస్, ఉష , మేడగోని రాజమౌళి గౌడ్ పాల్గొన్నారు.

### మాత శిశు కేంద్రానికి గల

## రహదారి మార్గం గుండా గుంతలు

**మంచిర్యాల టౌన్ జూలై 21 నినాదం న్యూస్:** మంచిర్యాల పట్టణంలో గల కాలేజీ రోడ్డులోని మాత శిశు కేంద్రానికి వెళ్లే రహదారి గుంతలతో దర్శనమిస్తున్నాయి. ఓవర్ బ్రిడ్జ్ నుండి మొదలుకొని మాత శిశు కేంద్రం వరకు పదుల సంఖ్యలో గుంతలు ఏర్పడి అధ్వానంగా అస్తవ్యస్తంగా వర్షం నీటితో నిండి ప్రమాదకరంగా ఉన్నాయి. స్థానిక పురపాలక సంఘం అధికారులు గుంతలు పూడ్చడానికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటు. మాత శిశు కేంద్రం పరిధిలో నీటితో నిండి



రహదారి మార్గం ప్రమాద కరంగా ఉంది.ఈ రహదారి గుండా నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు మాత శిశు కేంద్రానికి మరియు గోదావరి నదికి వెళ్తుంటాయి. మాత శిశు కేంద్రానికి వచ్చే వాహనాలలో గల బాలింతలు అవస్థ పడుతున్నారు. జరగకూడని ప్రమాదం ఏదైనా జరిగితే దానికి బాధ్యులు ఎవరు? పురపాలక సంఘం అధికారుల? స్థానిక ఎమ్మెల్యే నా? తెలియడం లేదు. ఇప్పటికైనా పురపాలక సంఘం చైర్ పర్సన్ అలాగే ఎమ్మెల్యే చొరవ తీసుకొని రహదారికి మరమ్మతులు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి బోనం మెత్తిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**సుల్తానాబాద్, జూలై 21 నినాదం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణంలో ఆదివారం శ్రీ రేణుక ఎ ల్లమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమంలో పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పాల్గొని బోనం మెతుకున్నారు.అనంత రం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించారు.అనంతరం ఆయన మా ట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉం డాలని ఆ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించ మని తెలిపారు.ఈ కార్యక్రమంలో మినుపాల ప్రకాష్ రావు,అంతటి అన్నయ్య గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గౌడ సంఘం సభ్యులు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మంథని ప్రెస్ భవన్ కార్యవర్గ కమిటీ రద్దు



**మంథని జూలై 21 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణ కేంద్రంలో గత సంవత్సరం ఏర్పాటు చేసిన మంథని జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదివారం మంథని ప్రెస్ భవన్ కమిటీని రద్దు చేస్తున్నట్లు కార్యవర్గ సభ్యులు తీర్మానం చేశారు. ఇదే క్రమంలో గత సంవత్సరం ఎన్నుకోబడిన కార్యవర్గ కమిటీని రద్దు చేసి, నూతన కార్యవర్గ కమిటీని తొందరలో ప్రకటించి ఎన్నుకుంటామని ఈ సందర్భంగా ప్రకటించారు. త్వరలో ఎన్నుకునే కమిటీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో

మంథని ప్రెస్ భవన్ ఉపాధ్యక్షుడు మాదరబోయిన కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి కొయ్యల రాజమల్లు కార్యవర్గ సభ్యులు ఆవునూరి సంపత్, దేవునూరి శ్రీనివాస్, కన్నూరి హరీష్, కాసర్ల శంకర్, శ్రీనివాస్ కొఠారి, బండారి సురేష్, ఎండీ సుభాన్, దాసరి రమేష్, పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - పెద్దపల్లి ఏసీపీ జి కృష్ణ.




**పెద్దపల్లి రూరల్ జూలై 21( నినాదం):** :గత మూడు రోజులుగా కురస్తున్న భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ అన్నారు.ఆదివారం పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ, బసంత్ నగర్, పెద్దపల్లి ఎస్ఐలతో కలిసి, సబ్బితం గౌరిగుండాల జలపాతం, పెద్దబొంకూర్, దస్తగిరిపల్లి,కొత్తపల్లి లోని లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. వర్షం కారణంగా ప్రమాదాల హెచ్చరిక ఫ్లెక్సీలు,బారికేడ్లు ఏర్పాటు చేశామని ఏసీపీ తెలిపారు.అవసరమైతే తప్ప ఎవరు బయటకు రాకూడదని పేర్కొన్నారు. గ్రామాల్లోని ప్రజలు మత్స్య కార్మికులు చేపలు పట్టడానికి వెళ్లకూడదని తెలిపారు.తడిగా ఉన్న కరెంటు స్తంభాలని ముట్టుకోకూడదని,వాటర్ ఫాల్స్ వద్దకు సందర్శకులు వెళ్లరాదన్నారు.ఏదైనా ఆపద సంభవిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,లేకుంటే, 100 కి ఫోన్ చేయాలని తెలియజేశారు.

## రైతు బీమా కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలి



**చింతపల్లి, జూలై 21 (నినాదం న్యూస్):** రైతుల సమూహ జీవిత భీమా పథకం కింద రైతు బీమా పాలసీకి అర్హులైన రైతులు వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ కుమారి తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ 2024 జూన్ 28 తేదీలోపు పట్టా పొందిన రైతులందరూ రైతు బీమా పాలసీకి అర్హులని ఆమె చెప్పారు. 18 నుంచి 59 సంవత్స రాల లోపు ఉన్న ప్రతి ఒక్కరు బీమా చేసుకోవచ్చని ఆమె తెలిపారు. వయసు నిర్ధారణకు ఆధార్ కార్డును మాత్రమే ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని ఆమె చెప్పారు. ప్రతిఒక్క రైతు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డ్ ల తో పాటు రైతు బీమా ధరఖాస్తు పత్రాన్ని నింపి, ఆయా గ్రామాల పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారికి సమర్పించాలని ఆమె సూచించారు.
ఆగస్టు 5 వరకు ధరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుందని, ఇప్పటికే ధరఖాస్తు చేసుకున్న వారి నామిని మరణించిన, లేదా నామినీ పేరు మార్చాలన్నా ,మరే ఇతర సవరణలు వున్నా గాని జూలై 30 వ తేదీ లోపు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## అన్నదాన కార్యక్రమం....



**కోదాడ,జూలై 21.(నినాదం న్యూస్):** పట్టణ పరిధిలోని తమ్మర గ్రామంలో సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ నిర్వహణ కమతం రాంప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో భజనలు, కాగడాహారతి తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు అన్నదాన కార్యక్రమంలో 5000 మందికి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సిబ్బంది, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ, జూలై 21(నినాదం న్యూస్) :** మిర్యాలగూడ పట్టణంలో వివిధ ఆలయాల్లో గురు పౌర్ణమి ఆదివారం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా హనుమాన్ పేట సాయిబాబా ఆల యంలో స్వామివారికి పాలాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మంచుకొండ వెంకటేశ్వర్లు,గౌరు దయా కర్, నీలా పాపారావు, విగ్రహాల సుధాకర్, గంధం సైదులు, ఆలయ పూజారి గోవింద్, పెండ్యాల పద్మ, సీతమ్మ, సతీష్, సాంబశివరావు, శ్రీను, సాయి సేవకులు, భజన బృందం, భక్తులు పాల్గొ న్నారు. గురు పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని మిర్యాలగూడ రైల్వే కాలనీ శ్రీ సాయిదత్త ఆశ్రమం లో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజా



మున 5 గంటలకు హారతితో ప్రారంభించి శ్రీనాగ సాయి, దత్తాత్రే యుడి విగ్రహాలకు పంచామృత అభిషేకములు జరిపారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సామూహికంగా భజనలు చేసి పల్లకి ఉత్సవంలో పాల్గొన్నారు.
మధ్యాహ్న హారతి అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలుపంపిణీ చేశారు. కార్యక్ర మంలో ఆలయ అధ్యక్షులు గుండా శ్రీనివాస్, ఉపా ధ్యక్షులు ప్రతాప్,కార్యదర్శులు నరేందర్, మట్టయ్య సోమన్న, జగన్నాధరావు, జానకిరా ముదు, శ్రీనివాస బాబు, రవి, నాగన్న, విక్రం, వెంకన్న, విజయ్, అంజిబాబు పాల్గొన్నారు. సాయంత్రం పట్టణంలో తడక మల్ల చౌరస్తా నుంచి రాజీవ్ కూడలి మీదుగా సాగర్ రోడ్డు గాంధీవిగ్రహం వరకు శ్రీ సాయినా ధునికి రథోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. మేళ తాళాలు డప్పు వాయిద్యాలు కోలాటాల నడుమ రథోత్సవం కన్నుల పండుగలా సాగింది.

## పార్వతీ బ్యారేజ్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రమాసురేష్ రెడ్డి



**మంథని జూలై 21 (నినాదం న్యూస్):** మంథని మండలంలోని సుందిళ్ల పార్వతి బ్యారేజ్ కరకట్టను ఆదివారం మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి మరియు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి లు పరిశీలించారు. ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఇప్పటికే రాష్ట్ర ఐటి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు కూడా ముందుస్తుగా అధికారులకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించడంతో మంత్రి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ బ్యారేజ్ ను కొంత డ్యామేజ్ గురైన కరకట్టాను పరిశీలించనట్లు ఆమె తెలిపారు. ఇంతకు ముందు వరద ప్రవాహం తాకిడితోనే డ్యామేజ్ అయినా విషయం తెలిసిందేనని, అధికారులు తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తెలిపారు.

## బాబా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**చింతపల్లి, జిల్లా 21 ( నినాదం న్యూస్)** గురు పూర్ణిమ సంద ర్భంగా మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే నేనావతు బాలు నాయక్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఆలయ నిర్వహణ పట్ల ఆయన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ ఎమ్మెల్యే బాలు నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, గోమాత విగ్రహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్ కుమార్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, పిఎసిఎస్ చైర్మన్ లింగం పల్లి వెంకటయ్య, అడ్వకేట్ కొర్ర రామ్ సింగ్ నాయక్,రాటకొండ నరేంద్ర ప్రసాద్,మాజీ ఎంపీటీసీ నల్లవెల్లి సదానందం,పార్టీ నాయకులు కాసారపు శ్రీనివాస్, ఎండి రియాజ్ పాషా, గోవింద్ యాదగిరి, గోవిందు రవి, ఎలిమినేటి నరసింహ, ఈరటి మల్లేష్ యాదవ్, వంగాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మతల్లికి బోనాలు

### భారీ వర్షంలో పట్టణ పురవీధుల గుండా అమ్మవారి శోభాయాత్ర



**మంథని జూలై 21 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా మంథనిలో గంగపుత్రుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లికి మంథని గంగపుత్ర(బెస్త) సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గంగపుత్రులు ఉదయాన్నే పోచమ్మ తల్లికి మొక్కులు సమర్పించి బోయినపేట నాగులమ్మ దేవాలయం వద్ద గంగమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరించి రతంపై ఊరేగించారు. సకల జన జీవకోటికి మూలాధారం నీరే తమ ఆరాధ్య దైవం గంగమ్మ తల్లిగా కొనియాడుతూ గంగపుత్ర మహిళలు గంగమ్మ తల్లి బోనాలను నెత్తిన ఎత్తుకొని తమ పిల్లా పాపలు కుటుంబ సభ్యులతో కలిసి గోదావరి తీరానికి చేరుకున్నారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా మంథని పట్టణ పుర వీధుల గుండా డప్పు చప్పుళ్ళు.. డిజె సౌండ్స్ నడుమ గంగపుత్ర మహిళల, చిన్నారుల నృత్యాలు, కోలాటాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పాటుగా , భక్తి పారవశ్యంతో పూనకాల నడుమ గంగమ్మ తల్లి శోభాయాత్ర నిర్వహించి సాయంత్రానికి గోదావరి తీరానికి చేరుకున్నారు. మంథని గౌతమీ గోదావరి తీరంలో నిమజ్జనం చేసి భోజన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు అంకరి కుమార్, గంధం వెంకటస్వామి, అంబటి సతీష్, అంకరి ప్రకాష్, అంకరి శివ, బోయిని నారాయణ, అంబటి కుమార్, అంబటి సురేష్, అంబటి నర్సింగ్, మోసం శంకర్, మోసం నర్సయ్య, అటికేటి కోటేష్ లతో పాటు అధిక సంఖ్యలో గంగ పుత్రులు పాల్గొన్నారు.

## దేవర తొందర.. అనిరుద్ ఆలస్యం. తెగేదెప్పుడు ?



విడుదలై పాటలు హిట్ అయ్యాక యూనిట్ అందరూ కలిసి చార్ట్ బస్టర్ సంబరాలు చేసుకుంటున్నప్పుడు అంతా హ్యాపీగానే ఉంటుంది. కానీ రన్నింగ్‌లో ఉన్నప్పుడు మ్యూజిక్ డైరక్టర్ ట్యూన్స్ ఆలస్యం చేయడం వల్ల షెడ్యూల్స్ డిలే అవుతున్నప్పుడు కెప్టెన్ పడే పాట్లు ఎవరికి అర్థం అవుతాయి? ఇప్పుడు ఈ లైన్లు కొరటాల వింటే భలే ఖుషీ అవుతారేమో... దేవర మూవీకి సేమ్ టు సేమ్... ఆయన ఇలాంటి ఇబ్బందే ఫేస్ చేస్తున్నారన్నది ఇండస్ట్రీ టాక్. విడుదలై పాటలు హిట్ అయ్యాక యూనిట్ అందరూ కలిసి చార్ట్ బస్టర్ సంబరాలు చేసుకుంటున్నప్పుడు అంతా హ్యాపీగానే ఉంటుంది. కానీ రన్నింగ్‌లో ఉన్నప్పుడు మ్యూజిక్ డైరక్టర్ ట్యూన్స్ ఆలస్యం చేయడం వల్ల షెడ్యూల్స్ డిలే అవుతున్నప్పుడు కెప్టెన్ పడే పాట్లు ఎవరికి అర్థం అవుతాయి? ఇప్పుడు ఈ లైన్లు కొరటాల వింటే భలే ఖుషీ అవుతారేమో... దేవర మూవీకి సేమ్ టు సేమ్... ఆయన ఇలాంటి ఇబ్బందే ఫేస్ చేస్తున్నారన్నది ఇండస్ట్రీ టాక్.

**సినిమా నినాదం**

## మిస్టర్ బచ్చన్' రిలీజ్ డేట్ ఫిక్సయింది



మహారాజా రవితేజ , హరీష్ శంకర్ మాస్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్'. ఆగస్ట్ 15న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఆగస్ట్ 19న (సోమవారం) రక్షా బంధన్ హాలీడేతో 5 రోజుల లాంగ్ వీకెండ్‌ను ఉపయోగించుకుం టుంది. ఈ సినిమా ప్రీమియర్ షోలు ఆగస్ట్ 14న జరగనున్నాయి. ఈ విషయాన్ని చెబుతూ విడుదల చేసిన రవితేజ న్యూ లుక్ ఆకట్టుకుంటోంది. ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకోవడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నందున రెగ్యులర్ అప్ డేట్స్ తో వచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మేకర్స్ ఇటీవల ఫస్ట్ సింగిల్ సితార్‌ను విడుదల చేసారు. ఈ పాట క్లాసికల్, లవ్లీ కంపోజిషన్, బ్యూటీఫుల్ లోకేషన్స్, రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ మధ్య స్టీమీ రొమాన్స్ తో విశేషంగా అలరించి చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. సుబ్రమణ్యం ఫర్ సేల్, గద్దలకొండ గణేష్ తర్వాత మిక్కీ జె మేయర్ మిస్టర్ బచ్చన్ కోసం హరీష్ శంకర్‌తో మళ్లీ జతకట్టారు.జగపతి బాబు, సచిన్ ఖేడేకర్ ముఖ్య పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ గ్రాండ్ నిర్మించారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. నామ్ తో సునా హెూగా అనేది ట్యాగ్‌లైన్, అయాంక బోస్ సినిమాటోగ్రఫీ, బ్రహ్మకడలి ఆర్ట్ డైరెక్టర్, ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్ గా పని చేస్తున్నారు.



## ఏంటీ..! నానిలో జాన్వీ కంటే ముందు.. కానీ..

నేచురల్ స్టార్ నాని హీరోగా క్రేజీ మూవీస్ రానున్నాయి. బ్యాక్ టు బ్యాక్ దసరా, హాయ్ నాన్న లతో హిట్స్ కొట్టాడు ఈ యంగ్ హీరో. ఇక ఇప్పుడు వరుసగా లను లైనప్ చేసి ఆయా షూటింగ్స్ తో ఫుల్ బిజీగా ఉన్నాడు. నేచురల్ స్టార్ నాని హీరోగా క్రేజీ మూవీస్ రానున్నాయి. బ్యాక్ టు బ్యాక్ దసరా, హాయ్ నాన్న లతో హిట్స్ కొట్టాడు ఈ యంగ్ హీరో. ఇక ఇప్పుడు వరుసగా లను లైనప్ చేసి ఆయా షూటింగ్స్ తో ఫుల్ బిజీగా ఉన్నాడు. ప్రస్తుతానికి వివేక్ ఆత్రేయతో కలిసి సరిపోదా శనివారం అనే చేస్తున్నాడు. ఈ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. రీసెంట్ గా ఈ మూవీ టీజర్ ను విడుదల చేశారు. ఈ మూవీ తర్వాత దసరా దర్శకుడితో చేస్తున్నాడు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ మూవీచేస్తున్నాడు నాని . ఈ లో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్టీఆర్ తో దేవర, రామ్ చరణ్ తో ఓ చేస్తుంది జాన్వీ.. ఇప్పుడు నాని లోనూ నటిస్తుందని టాక్. అయితే జాన్వీ కంటే ముందు ఈ లో హీరోయిన్ గా రష్మిక మందన్నను తీసుకోవాలనుకున్నారట. అయితే అనుకోని కారణాల వల్ల ఆమెను పక్కన పెట్టేశారట. గతంలో రష్మిక, నాని కాంబినేషన్ లో దేవదాసు అనే వచ్చిన విషయం తెలిసిందే. ఇక రష్మిక ఇప్పుడు పాన్ ఇండియా హీరోయిన్ గా దూసుకుపోతుంది. పుష్ప 2 సెట్స్ పై ఉంది. అలాగే తమిళ్ లో కొన్ని లు, హిందీలో ఒకటి రెండు లు చేస్తుంది. ఇటీవలే సల్మాన్ ఖాన్ మురగదాస్ లోనూ ఛాన్స్ అందుకుందని తెలుస్తోంది.

## వరుణ్ సందేశ్ 'విరాజి'తో సూపర్ హిట్ కొట్టబోతున్నాడు

మహా మూవీస్ మరియు ఎమ్ 3 మీడియా పతాకంపై వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో రూపొందుతోన్న చిత్రం 'విరాజి' ఆద్యంత్ హర్ష దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మించిన ఈ చిత్రం ఆగస్ట్ 2న విడుదలకు సిద్ధమవుతోంది. వరుణ్ సందేశ్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం 'కొత్త బంగారు లోకం' చిత్ర దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల చేతుల మీదుగా మేకర్స్ ఈచిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉండటమే కాకుండా.. వరుణ్ సందేశ్ కెరీర్‌లోనే ఓ విభిన్నమైన చిత్రం కాబోతోందనే ఫీల్‌ని ఇస్తోంది. ప్రస్తుతం ఈ ట్రైలర్ టాప్‌లో ట్రెండ్ అవుతోంది.ట్రైలర్ విడుదల అనంతరం శ్రీకాంత్ అడ్డాల మాట్లాడుతూ.. "వరుణ్ సందేశ్ నా మొదటి సినిమా 'కొత్త బంగారు లోకం'లో హీరోగా



నటించాడు. ఇప్పుడే ఆయన నటించిన 'విరాజి' సినిమా ట్రైలర్ రిలీజ్ చేసి.. చూసాను. ట్రైలర్ చాలా బాగుంది. థ్రిల్లింగ్‌గా అనిపించింది, విజువల్స్ కొత్తగా ఉన్నాయి, ప్రొడక్షన్ వ్యాల్యూస్ బాగున్నాయి, రిచ్‌గా ఉంది సినిమా. సినిమా టైటిల్, వరుణ్ సందేశ్ గెటప్ కూడా సినిమా కథ కూడాచాలా థ్రిల్లింగ్‌గా ఉన్నాయి. ఈ చిత్ర ట్రైలర్ చూస్తుంటే వరుణ్ సందేశ్‌కి సూపర్ హిట్ పక్కాగా అనిపిస్తుంది. నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్లకు, దర్శకుడు ఆద్యం త్‌కు అలాగే చిత్రయూనిట్‌కు నా అభినందనలు. వరుణ్ సందేశ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ 'విరాజి' చిత్రంఆగస్టు 2న విడుదల కాబోతోంది. అం దరు చూసి సూపర్ హిట్ చేయాలని కోరుతు న్నాను" అని తెలిపారు.ట్రైలర్ విషయా నికి వస్తే.. ఇప్పుడే చనిపోయాడు బ్రో.. ఫ్రెష్‌గా తిరిగి వస్తాడని అని వరుణ్ సందేశ్ చెబుతున్న డైలాగ్‌తో ఈ సినిమా ఆత్మ లపై చిత్రీకరించిన థ్రిల్లర్ అని అర్థమవుతుంది. ట్రైలర్‌లోని ఒక్కో షాట్..ఓ వైవిధ్యతను తెలి యజేస్తుంది. ప్రేక్షకు లకు సూపర్బ్ థ్రిల్ ఇచ్చే కంటెంట్ ఇందులో ఉన్నట్లుగా ఈ ట్రైలర్‌ని ప్రతి సన్నివేశం తెలి యజేస్తుంది. వరుణ్ సందేశ్‌ని మళ్లీ బిజీ చేసే చిత్రం అవుతుందని మాత్రం చెప్పొచ్చు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741